ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారము, మార్చి 2, 2010

13 వ శా. స. IV సమావేశము, వాల్యూం -- II నంబరు --4

శక సంవత్సరము - 1931, ఫాల్గుణం - 11

## TUESDAY, THE 2nd MARCH, 2010

**13 L.A. IV SESSION, VOL—II No. - 4**

**11 - Phalgun, 1931 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**

**PUBLIC GARDENS**

**HYDERABAD**

**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీ పి. రవీందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎల్. తిరుమలరావు |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**
**(4వ సమావేశము : 10వ రోజు)**

**మంగళవారము, మార్చి 2, 2010**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

## విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

5. సభా కార్యక్రమము

సభ పున: ప్రారంభంలో జరిగిన జాప్యం గురించి

6. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

7. స్వల్పవ్యవధి ప్రశ్నలు

8. జీరో అవర్

9. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

10. ప్రత్యేక ప్రస్తావనలు

11. ప్రత్యేక ప్రస్తావనలు(కొనసాగింపు)

12. ప్రభుత్వ బిల్లులు

2010, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినది)

13. సభా కార్యక్రమము

చీమకుర్తి గ్రానైట్ క్వారీలో జరిగిన ప్రమాదంపై ప్రభుత్వ ప్రకటన గురించి


**&&&&&&&&&**

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

MR.SPEAKER: Adjournment Motion given notice by Sri Errabelli Dayakar Rao garu and others regarding the miserable condition of all classes of people due to increase in Budget in prices of petrol, diesel, cement, steel and reduction in subsidies to agriculture sector by the Central Government is disallowed.

Adjournment Motion given notice by Sri B. Satyananda Rao and others regarding the heavy burden of people due to increase in petrol and diesel prices by the Central Government is disallowed.

Adjournment Motion given notice by Sri G. Mallesh garu and others regarding the increase in prices of petrol and diesel and rising prices of essential commodities is disallowed.

Adjournment Motion given notice by Sri G. Kishan Reddy garu regarding the increase in prices of cost of living of public due to enhanced prices of petrol and diesel in addition to hike in RTC fares and several taxes is disallowed.

Adjournment Motion given notice by Sri Julakanti Ranga Reddy garu regarding the need to withdraw the increase in prices of petrol and diesel which results in hike in prices of essential commodities is disallowed.

Let us go on to Question Hour.

(INTERRUPTIONS FROM TDP)

Adjournment Motions are not in order due to four counts. ఒకటి మనకు బడ్జెట్ డిస్కషన్ జరుగుతున్నది. You have got ample scope to talk about it in the Budget Discussion. రెండు 344 లో మీ పార్టీ తరఫున ఈ రోజు లిస్టైవుంది. థర్డ్ ఈ బడ్జెట్ ఏదైతే ఇన్‌క్రీజ్ వుందో – it is connected with the Central Government. You have got your Party Members and they could raise the issue in Parliament. ఫోర్త్ ఎప్పుడైనా కూడా అడ్జోర్న్‌మెంట్ మోషన్స్ పబ్లిసిటీ యిచ్చి, ప్రెస్‌లో వచ్చిన తర్వాత హౌస్‌లో రెయిజ్ చేయకూడదు. That itself is enough to be rejected. ఈ రోజు బడ్జెట్ గురించి మాట్లాడటం షిప్పుడే ....

(తెలుగు దేశం పార్టీకి చెందిన పలువురు గౌరవ సభ్యులు ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని అసెంబ్లీలో ధరలకు సంబంధించి ఒక తీర్మానం పెట్టవలసిందిగా కోరుతూ సభకు అంతరాయం కల్పించారు. )

ప్లీజ్ టేక్ యువర్ సీట్స్. లెట్‌మి ఫినిష్. ( గౌరవ సభ్యులు ఆర్. చంద్ర శేఖర్‌రెడ్డిని వుద్దేశించి) You are a very senior Legislator and Parliamentarian. Don't tell me about the rules. It is a very important subject connected with the people. But you have got an ample scope. Now, let us go on to Question Hour.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు): అధ్యక్షా, ప్రజల మీద పెద్ద ఎత్తున భారం పడుతున్నది.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు మీ బడ్జెట్ డిస్కషన్ అవుతున్నది. మీ పార్టీనే మాట్లాడాలి. Half of your time is already over, the remaining half is there. ఇంకో వన్ అవర్ పైన మీ పార్టీకి మాట్లాడేందుకు అవకాశం వుంది. ఫస్ట్ ఇనీషియేటర్ మీ పార్టీ వారే మాట్లాడుతున్నారు. You got ample scope. Let us take up today itself.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : అధ్యక్షా, ధరల భారాన్ని వినియోగదారుల మీద పెట్టకండి. ఆ విధంగా ధరలను తగ్గించే విధంగా చేయవలసిన బాధ్యత మీ ప్రభుత్వం మీద వుంది.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు (పాలకుర్తి): ఈ విషయంలో ప్రభుత్వం ఎంత చొరవతో చర్యలు చేపట్టబోతున్నదో మాకు తెలియజేయాలి. ఈ విషయమై తెలియజేసేందుకు ముఖ్యమంత్రిగారు ఉత్సాహంగా వున్నారు.

మిస్టర్ స్పీకర్ : డిస్కషన్‌లో మాట్లాడండి. యాంపుల్ స్కోప్ ఈజ్ దేర్. ఈ రోజే డిస్కషన్ తీసుకుందాము. బడ్జెటుపైన మీరే మాట్లాడుతున్నారు. లాస్ట్‌డే ఆఫ్ డిస్కషన్ ఆఫ్ బడ్జెట్. అందులో మీరు మాట్లాడండి. 344 ఆల్‌సో లిస్టెడ్ ఆన్ ఎస్సెన్షియల్ కమాడిటీస్.

ఉ.9.10

I will not comment on your way of agitation. It is not good on my part. If you want to raise it, you raise and leave it. I don't mind. I have already rejected the Adjournment Motions. If you promise that you just make a mention and leave it, then I allow you.

SRI GALI MUDDU KRISHNAMANAIDU (NAGARI): Let the Chief Minister also react.

MR. SPEAKER: I will not force anybody to react. If he wants to react, he will react.

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం): మీద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు వింటే రెస్పాండ్ అవుతారు. ఈరోజు పెట్రోల్, డీజిల్ ధరల పెంపుదలపై దేశంలో మొట్టమొదటిసారిగా పార్లమెంట్‌లో అన్ని రాజకీయపార్టీలు కలసి వచ్చాయి. యు.పి.ఎ. పార్ట్‌నర్స్ అయిన డి.ఎమ్.కె., తృణమూల్ కాంగ్రెస్‌లు కూడా పెంపుదలను అపోజ్ చేశాయి. దురదృష్టవశాత్తు ప్రధానమంత్రిగారు నిన్న కూడా అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పెంపుదలను రోల్ బ్యాక్ చేయమని వారు మాట్లాడుతున్నారు. 11సార్లు పెంచారు.

మిస్టర్ స్పీకర్: చంద్రబాబునాయుడుగారూ, Right now, there is no discussion on this subject.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, అందుకనే బ్రీఫ్‌గా చెబుతున్నాను. పెట్రోల్ మన రాష్ట్రంలో అత్యధికంగా అన్ని ప్రాంతాలకంటే ఎక్కువగా, రూ.53గా ఉన్నది. డీజిల్ అయితే రూ.38.90 పైసలుగా ఉన్నది.

ఇప్పటికి 11సార్లు పెంచారు. పెట్రోల్‌పై రూ.16 పెంచారు. డీజిల్‌పై రూ.14 పెంచారు. ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే మీరు వ్యాట్ పెంచారు, ఆర్టీసి ఛార్జ్ రేట్లు పెంచారు, మోటార్ వెహికిల్ టాక్సేషన్ పెంచారు, కేంద్రప్రభుత్వ సర్వీస్ టాక్సెస్ పెంచారు. ఈ చర్యలవల్ల పేదవారిపై భారంపడుతుంది. ధరలు ఇంకా పెరుగుతాయి. ధరలు పెరగవనేది కరెక్ట్ కాదు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ఏదో అభివృద్ధి జరుగుతుంది, గ్రోత్ ఉంటుంది, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, భవిష్యత్తు ఉంటుందని మాట్లాడటం కరెక్ట్ కాదు. పేదవారి నడ్డి విరగ్గొట్టడం కరెక్ట్ కాదని ముఖ్యమంత్రిగారికి తెలియచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే క్వశ్చన్ అవర్ అయిపోగానే దీనిపై ఒక తీర్మానం తీసుకురమ్మని చెప్పండి. మేము కూడా సహకరిస్తాము. అందరం కలసి రోల్ బ్యాక్ చేయమని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు రికమెండ్ చేద్దాము. అందుకనే ఈరోజు మేము ఈ ఇష్యూని టేకప్ చేశాము.

శ్రీ జూలకంటి రంగారెడ్డి(మర్యాలగూడ): సర్, మీకు నమస్కారం. మాకు అవకాశం ఇవ్వరా? అటు, ఇటు ఉన్నవారికి తప్ప మధ్యలో ఉన్న మాకు ఒక్క నిమిషమైనా అవకాశం ఇచ్చేది లేదా?

MR. SPEAKER: You make a request, don't demand. You request, I will consider. Please take your seat. హౌస్ బిజినెస్ మనం సాఫీగా జరుపుకోవటానికి వీలుగా వారు మెన్షన్ చేస్తామన్నారు. So, I allowed him. నలుగురికీ ఎట్లా ఇస్తానండీ? Please take your seat.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్(పిఠాపురం) : ఈరోజు పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలవల్ల దేశవ్యాప్తంగా యావత్ ప్రజానీకం చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి మహిళలు, పేదవర్గాలవారందరూ చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. నిన్న ప్రధానమంత్రిగారు మాట్లాడుతూ ఈ పెరిగిన ధరలు ఏమాత్రం తగ్గించటానికి వీలులేదని అంటున్నారు.

MR. SPEAKER: Let us leave it there.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ : ఈ విషయంపై ప్రజలు మరీ ఆందోళన చెందుతున్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగటంవలన ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జీలు, ఆర్టీసి ఛార్జీలు విపరీతంగా పెరుగుతాయి. దీనిపై సభలో తీర్మానం పెట్టాలని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ గుండా మల్లేష్(బెల్లంపల్లి): సామాన్య మానవుని నడుం విరగ్గొట్టేట్లు మొన్న మన బడ్జెట్ ఉన్నది.

మిస్టర్ స్పీకర్: మీరు బడ్జెట్‌పై చర్చలో మాట్లాడండి.

శ్రీ గుండా మల్లేష్: పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అయితే ★★ *బడ్జెట్‌లాగా తయారైనది. దీనివల్ల సామాన్యులు చాలా ఇబ్బందులపాలవుతున్నారు. 2004లో రూ.13...........

MR. SPEAKER: That will not go into record. మీరు బడ్జెట్‌పై చర్చలో మాట్లాడండి.

* Expunged as ordered by the Chair

శ్రీ గుండా మల్లేష్: పెరిగిన రేట్లు తగ్గించే ప్రతిపాదనతో ప్రభుత్వం ఒక తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. ప్రభుత్వం పారిపోవలసిన అవసరంలేదు. ప్రజల కష్టసుఖాలు చూడటానికే మీరు అధికారంలో ఉన్నారు. మీరు తప్పకుండా ముందుకురావాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి(అంబర్‌పేట): గత 5 సంవత్సరాలుగా ఇప్పటికి పదిసార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారు. ఈ ధరలు పెరిగిన ప్రతిసారి రాష్ట్రప్రభుత్వం కాసుకుని కూర్చుంటుంది. పెరిగిన ధరలపైవచ్చే అమ్మకంపన్నుద్వారా మన ఆర్థికమంత్రిగారు తమ బొక్కసం నింపుకోవటానికి ప్రయత్నిస్తుంటారు. నేను ఆర్థికమంత్రిగారిని కోరుతున్నాను. అమ్మకం పన్ను తగ్గించుకుంటామని గతంలో సోనియాగాంధీగారు చెప్పారు.

మిస్టర్ స్పీకర్: మీరు అన్ని విషయాలు బడ్జెట్ డిస్కషన్‌లో మాట్లాడండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఇప్పుడు దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో, మరీ ముఖ్యంగా హైదరాబాద్‌లోనే పెట్రోల్, డీజిల్ ధరలు అత్యధికంగా ఉన్నాయి. ఈనాడు అంతర్జాతీయ స్థాయిలో క్రూడాయిల్ ధరలు పెరగలేదు. స్వయంగా కేంద్రప్రభుత్వమే పెంచటం జరిగింది కాబట్టి ఇప్పటికైనా తీర్మానం చేయాలి. ఢిల్లీలో అన్ని రాజకీయపక్షాలు కలసికట్టుగా ఉద్యమిస్తున్నాయి కాబట్టి మనం రాష్ట్ర అసెంబ్లీ తరపున ఒక తీర్మానంచేసి ఢిల్లీకి పంపించాలని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: ఇప్పటికే రాష్ట్ర ప్రజలు కరువుకాటకాలకు, వరదలకు గురై అనేక ఇబ్బందులలో ఉన్నారు. ఒకసారి రాష్ట్రప్రభుత్వం, మరొకసారి కేంద్రప్రభుత్వం ఎడాపెడా ధరలు, పన్నులు పెంచటంవలన ప్రజలు చాలా ఇబ్బందులుపడుతున్నారు. ఇది చాలా ఇంపార్టెంట్ సమస్య కాబట్టి దీనిపైన చర్చకు తమరు అనుమతి ఇవ్వండి. దీనిపైన సమగ్రంగా చర్చించుకుందాం. కేంద్రప్రభుత్వానికి కూడా తెలియచేద్దాము.

మిస్టర్ స్పీకర్: మీ సభ్యులు పార్లమెంట్‌లో ఉన్నారు, వారు చర్చిస్తారు.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: (మైక్ లేకుండా) మరి మేమిక్కడ ఏమి చేయాలి సర్?

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANAGUTTA): Hon'ble Speaker Sir, the recent hike in petrol and diesel prices is a burden on common-man. Everybody has requested for resolution to be moved. This is a Central Subject, but at the same time, as the State Taxes are also very high, my request to the State Government is to reduce the State Taxes so that the burden put by the Central Government can be reduced by the State Government on the poor people.

DR. J. GEETHA(MINISTER FOR INFORMATION) : Sir, we understand the concern of our Hon'ble Members. బడ్జెట్ డిస్కషన్ వారే ఇనిషియేట్ చేయబోతున్నారు. అప్పుడు డిస్కస్ చేయమని చెప్పండి. వారి చెప్పటానికి అవకాశం ఉన్నది. Let them not utilize the Question Hour. They have a chance to discuss it during Discussion on Budget. అప్పుడు మాట్లాడమనండి.

(ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీలకు చెందిన గౌరవసభ్యులందరూ తమతమ స్థానాలనుండి లేచి నిలబడ్డారు.)

మిస్టర్ స్పీకర్: ఒక్క నిమిషం , కూర్చోండి. అవకాశం ఇవ్వకూడదు, in spite of that, ఇంపార్టెన్స్‌నుబట్టి నేను అవకాశం ఇచ్చాను. I think it is enough.

SRI AKBARUDDIN OWAISI: State taxes are very high. State taxes can be reduced.

MR. SPEAKER: I think you can discuss it during Discussion on Budget. Government will react on that.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు(తుంగతుర్తి): అధ్యక్షా, ................................(అంతరాయం)

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: అధ్యక్షా, ................................(అంతరాయం)

MR. SPEAKER: I think all of you promised me to cooperate. Take your seats.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

ప్రశ్న నెం.91(1305)
ప్రశ్న నెం.92(1458)
ప్రశ్న నెం.93(1714)

Question No. 91(1305) is postponed at the request of the Member. Question No.92(1458) is also postponed at the request of the Member. Question No.93(1714) is also postponed at the request of the Member.

Now, Question No.1834, Minister for Housing.

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల అనుమతి గురించి (కొనసాగింపు)

(INTERRUPTIONS from TDP Members)

It is not proper. ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్స్ out of order ఉన్నప్పటికీ because of the importance of the subject, I allowed you to mention. You have to co-operate to run the House. It is not proper. ఇది మంచిది కాదు.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: ఉప్పుధర, పప్పుధర, అన్ని ధరలూ పెరిగాయి.

మిస్టర్ స్పీకర్: అన్ని ధరలు పెరిగిన దానిగురించి ఒక గంట తరువాత మాట్లాడండి. క్వశ్చన్ అవర్ తరువాత మాట్లాడండి. మీ సభ్యుడే మాట్లాడతారు.

ఉ.9.20

డాక్టర్ జె. గీతః అధ్యక్షా, ఆ అంశం ఆల్‌రెడీ 344 క్రింద మన బిజినెస్‌లో లిస్ట్ అయి ఉంది.

మిస్టర్ స్పీకర్ః నేనూ అదే చెబుతున్నాను. Co-operate with me. We will take up the subject. Co-operate with me. క్వశ్చనవర్ అయిన తరువాత , we will take up the subject. You are misusing the opportunity given by me. Next time, I will not allow.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు(మైకు లేకుండా )ః ముఖ్యమంత్రి గారు ఆ మేరకు ఒక తీర్మానం ప్రవేశపెట్టాలి....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః రూల్స్ పక్కన పెట్టి ఈ హౌస్ ప్రొసీడింగ్స్ రన్ చేయడం కోసమే నేను అందరికీ అవకాశమిచ్చాను. Now I feel that I have been misled. Next time, I will not give such an opportunity.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్(మైకు లేకుండా) ః మూడ్ ఆఫ్ ది హౌస్‌ను చూడండి సార్.....

(తెలుగుదేశం సభ్యుల నుండి ఇంకా అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః నాలుగు అంశాల్లోనూ మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ వ్యతిరేకంగా ఉందని నేను స్పష్టంగా తెలియజేశాను. ఇన్‌స్పైట్ ఆఫ్ దట్ దాని ఇంపార్టెన్స్‌ను బట్టి మీకు అవకాశమిచ్చాను. మీకు అవకాశమిచ్చినప్పుడు మీరు ఈ విధంగా చేయడం మంచిది కాదు. Next time I will not commit this mistake.

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు.....)

మనం త్వరగా మన బిజినెస్ పూర్తి చేసుకుని 344 సబ్జెక్ట్‌లోకి పోదాం .... దయచేసి కోఆపరేట్ చేయండి..... It is already listed in the Business.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు(మైకు లేకుండా) సిఎమ్ గారిని వెంటనే తీర్మానం ప్రవేశపెట్టమనండి సార్......

**("పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి........." "ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి......" అని తెలుగుదేశం సభ్యులు గట్టి గా నినాదాలు చేశారు )**

MR. SPEAKER: You are disturbing the House. It is not correct. హౌస్ బిజినెస్‌లో లిస్ట్ అయిన అంశాన్ని చర్చకురాకుండా మనం ఈ విధంగా అడ్డుకోవటం..... It is not correct. We will go on to Business. క్వశ్చన్ నెంబర్ 1834 మినిస్టర్ ఫార్ హౌసింగ్......

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

### నాల్గవ తరగతి ఉద్యోగులకు గృహ సౌకర్యం

**ప్రశ్న నెం.94(1834)**

శ్రీ పి.రామాంజనేయులు (భీమవరం)– గౌరవనీయులైన గృహ నిర్మాణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. రాష్ట్ర ప్రభుత్వం అనేక శాఖలలో పనిచేస్తున్న 4వ తరగతి ఉద్యోగులకు గృహ నిర్మాణ సౌకర్యాన్ని కల్పించే ప్రతిపాదనలు ఏవైనా ప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్న విషయం వాస్తవమేనా;

ఆ. అయితే ప్రస్తుతం ఆ విషయం ఏ దశలో ఉంది?

**గృహ నిర్మాణ శాఖ మంత్రి( శ్రీ శిల్పా మోహన్ రెడ్డి) ః**

అ. 4వ తరగతి ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ఎపిహెచ్‌బి ఎటువంటి ప్రత్యేక పథకాలను చేపట్టడం లేదు.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి.రామాంజనేయులుః అధ్యక్షా, మన రాష్ట్రంలో నాలుగవ తరగతి ఉద్యోగులు ఒక లక్షా 50 వేల మంది వరకు ఉన్నారు. వాళ్లలో ఏ ఒక్కరికైనా ఇల్లు కట్టుకునే అవకాశం లేదు. అందువల్ల వారికి ఇల్లు కట్టుకోవడానికి వంద గజాల స్థలం ఇస్తామని ప్రభుత్వంప్రకటించడం జరిగింది. కాని ప్రభుత్వ స్థలం అందుబాటులో లేనందువల్ల ఇది అమలు కాలేదు. నా నియోజకవర్గంలోనే 200 మంది ఉన్నారు. వారిలో ఏ ఒక్కరికి ఇల్లు కాని, ఇంటి స్థలం కాని లేవు. వాళ్లకి మినిమమ్ 150 గజాల స్థలమిచ్చి ఇల్లు కట్టుకునే సౌకర్యం కల్పించాలి. ఎందుకంటే వాళ్లు ఉదయం ఆరు గంటల నుండి రాత్రి వాళ్ల అధికారులు వెళ్లిపోయేంత వరకు రోజుకు దాదాపుగా 15 గంటల పాటు పని చేస్తారు. వాళ్లకు ప్రభుత్వం యొక్క మినిమమ్ ఫెసిలిటీస్ ఏవి కూడా అందటం లేదు. వాళ్ల పిల్లలకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కూడా అందటం లేదు. అట్లాగే ఆరోగ్యశ్రీ పథకం కూడా అందుబాటులో లేని పరిస్థితి ఉంది. కాబట్టి ఈ విషయాలన్నిటినీ ఆలోచించి ప్రభుత్వం నాలుగవ తరగతి ఉద్యోగులకు హౌసింగ్ శాఖ ద్వారా ఇల్లు ఇచ్చే ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ శిల్పా మోహన్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులడిగిన విధంగా నాలుగవ తరగతి ఉద్యోగులకు గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇళ్లు కట్టించి ఇచ్చే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ప్రస్తుతానికి లేదని తెలియజేస్తున్నాను. అయితే ప్రభుత్వం స్పెసిఫిక్‌గా గృహ నిర్మాణ శాఖ ద్వారా కాని, ఎపిహెచ్‌బి ద్వారా కాని, రాజీవ్ స్వగృహ ద్వారా కాని ప్రతిపాదిస్తే తప్పకుండా ఆ విషయాన్ని పరిశీలించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ నెంబర్ 1361 మినిస్టర్ ఫార్ ఎమ్ఎ యుడి......

**("పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి........." "ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి......" "ప్రజా వ్యతిరేక ప్రభుత్వం నశించాలి......... " అని తెలుగుదేశం సభ్యులు గట్టి గా నినాదాలు చేశారు )**

MR. SPEAKER: The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 09.25 AM)

ఉ.10.10

(After Break, the House re-assembled at 10.12 a.m. with the Hon'ble Speaker in the Chair.)

## సభా కార్యక్రమము

### సభ పున: ప్రారంభంలో జరిగిన జాప్యం గురించి

(Sri Gali Muddukrishnam Naidu was on his legs pointing out as to the delay in re-assembling of the House)

MR. SPEAKER: I was talking with all the Floor Leaders including from your Party. That is the reason for the delay. OK. Thank you.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)

### హెచ్.ఎమ్.డి.ఎ. ఉద్యోగులకు వేతనాలు

ప్రశ్న నెం.95(1361)

సర్వశ్రీ డి.యల్. రవీంద్ర రెడ్డి(మైదుకూరు), ఏరాసు ప్రతాప్ రెడ్డి(శ్రీశైలం) – గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైదరాబాదు మెట్రోపాలిటన్ అభివృద్ధి సంస్థ(హెచ్ఎండిఎ) తమ ఉద్యోగులకు జీతాలు చెల్లించడం లేదన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, అందుకు గల కారణాలేమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి):**

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి.యల్. రవీంద్ర రెడ్డి : అధ్యక్షా, హెచ్ఎండిఎ లో నిధుల కొరత వుందని, సిబ్బందికి కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితి వుందనే విషయం నా దృష్టికి వచ్చింది. అదే కాకుండా ప్రతి నెలా రూ. 6కోట్లు Interest liabilities వున్నాయని, మరి ఇటువంటి పరిస్థితుల్లో రాబోయే కాలంలో హెచ్ఎండిఎ లో పని చేస్తున్న ఉద్యోగస్తులకు జీతభత్యాలు ఇస్తారా లేదా మంత్రిగారుచెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు తమ ప్రధాన ప్రశ్నలోనే – హెచ్ఎండిఎ తమ ఉద్యోగులకు జీతాలు చెల్లించడం లేదన్న విషయం వాస్తవమేనా, అని అంటే లేదండీ అని సమాధానం చెప్పడం జరిగింది. ఆవిధంగా చెప్పడానికి కారణమేమంటే – మనం ఫిబ్రవరి మాసం నుంచి నేడు మార్చి 02 వ తారీఖుకు వచ్చాం . జనవరి మాసం వరకు అప్ టు డేట్ గా ప్రతి నెలా హెచ్ఎండిఎ లో పని చేస్తున్న ఉద్యోగస్తులకు జీతభత్యాలు చెల్లించడం జరుగుతూ వుంది. ఏ మాసానికి ఆ మాసం జీతాలు ఇవ్వడం జరుగుతోంది. కాబట్టి హెచ్ఎండిఎ లో పని చేస్తున్న ఉద్యోగులకు జీతభత్యాలు ఇవ్వడంలో ఎలాంటి ఇబ్బంది లేదు. ప్రతి మాసమూ జీతాలు చెల్లిస్తున్నాం . ఇక ఆర్థిక వనరుల కొరత విషయానికి వస్తే – ఇది ప్రతి ప్రభుత్వ రంగ సంస్థలో వుంటుంది. ఉన్నప్పటికీ ఆ సంస్థలో వున్న ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపునకు ఎలాంటి ఇబ్బందులు లేవు. ప్రతి మాసమూ వారికి జీతాలు చెల్లించడం జరుగుతోంది. ఇప్పటికే మా సంస్థ చాలా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందనే విషయాన్ని ఈ సభ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ డియల్. రవీంద్ర రెడ్డి : సార్, ఈ నిధుల కొరత అనేది ఎందుకు వచ్చిందంటే – హెచ్ఎండిఎ లో అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ చాలా మంది వున్నారు, వారికేమీ పని లేదు. వాళ్లు అధికారుల నివాసాలలో పని చేస్తున్నట్లుగా నా దృష్టికి వచ్చింది. దయచేసి మంత్రిగారు ఆ విషయాన్ని పరిశీలించమని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈరోజు హెచ్ఎండిఎ డైరెక్ట్‌గా జీతాలు ఇవ్వలేకపోతోందనే భావన లేనప్పటికీ ఈ హెచ్ఎండిఎ అప్పులపాలైందనే విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. ఎందుకంటే నాలుగు సంవత్సరాల క్రితం హెచ్ఎండిఎ కు రూ. 800 కోట్ల డిపాజిట్లు ఉండేవి. కానీ నాలుగైదు సంవత్సరాల తర్వాత నేటి పరిస్థితి చూస్తే రూ. 1100 కోట్ల అప్పులు దీనికి వున్నాయి. ప్రతినెలా రూ. 10 కోట్ల నుంచి రూ. 12 కోట్ల వరకు అప్పు చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈరోజు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేని పరిస్థితి ఏర్పడింది. ఆర్థిక పరిస్థితి సక్రమంగా వుంటేనే కదా జీతాలు చెల్లించగలిగేది . గతంలో ప్రభుత్వం హెచ్ఎండిఎ నుంచి రూ. 500 కోట్లు తీసుకున్నది. ఈ డబ్బును హెచ్ఎండిఎ కొన్ని ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ నుంచి తీసుకుంటే ఆ డబ్బును ప్రభుత్వం తీసుకుంది. హెచ్ఎండిఎ మాత్రం దానికి సంబంధించిన ఇంట్రస్ట్‌ను కట్టుకోవాలి. ఇప్పుడు ఏమి ఆలోచిస్తున్నారంటే, ఇంట్రస్ట్ భారం తగ్గించుకోవడానికి ఏ బ్యాంకులో తక్కువ వడ్డీకి అప్పులు ఇస్తారా అని చూస్తున్న పరిస్థితి కి హెచ్ఎండిఎ వచ్చింది. హెచ్ఎండిఎ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలన్నా, ఉద్యోగస్తుల జీతభత్యాలు సక్రమంగా చెల్లించాలన్నా, తీసుకున్న బ్యాంకుల అప్పులు తీర్చాలన్నా, హెచ్ఎండిఎ కు ప్రభుత్వం బడ్జెటులో నిధులు కేటాయించాలి. హెచ్ఎండిఎ చూడడానికి చాలా పెద్దగా వుంటుంది గానీ చాలా ఆర్థికపరమైన కష్టాలలో వుందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నాను.

డాక్టర్ యన్. జయప్రకాశ్ నారాయణ (కూకట్‌పల్లి): అధ్యక్షా, ఈ నగరాలలో ఒక మౌలికమైన తప్పిదం చేయడం వల్ల ఈ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. Water supply and sewerage కు ఒక బోర్డు పెట్టాం, హెచ్ఎండిఎ ను వేరుగా పెట్టాం, ఓఆర్ఆర్ కు ఒక ప్రత్యేక అథారిటీని పెట్టాం, కులీకుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి ఇప్పటికే ఒక అథారిటీ వుంది, రేప్పొద్దున ఇంకొకటి వస్తే ఇంకో అథారిటీని ఏర్పాటు చేస్తాం . 73 మరియు 74 వ రాజ్యాంగ సవరణల ఉద్దేశ్యం– ఈ మొత్తానికి ఒక నోడల్ ఏజన్సీ క్రింద

పెట్టాలని, ఎన్నికైన స్థానిక సంస్థల చేతుల్లో వీటిని పెట్టాలని వుంది. ఎందుకంటే మెట్రోపాలిటన్ ప్లానింగ్ కమిటీ రాజ్యాంగబద్ధంగా ఏర్పాటు కావాలని శాసించారు. దాని ఉద్దేశ్యం ఏమంటే హెచ్‌ఎండిఏ వాళ్లు చేసే పనులు దాని చేతికి ఇవ్వాలి. స్థానిక సంస్థలకు ఎన్నికలు ఖచ్చితంగా జరపాలనే నియమనిబంధనలు రాజ్యాంగంలో వున్నాయి కాబట్టి జరుపుతున్నారే తప్ప మిగతా వాటిని ప్రభుత్వాలు ఏమాత్రం ఖాతరు చేయనటువంటి పరిస్థితి వుంది. కాబట్టి మంత్రిగారిని అడుగుతున్నదేమంటే, హెచ్‌ఎండిఏ ను మెట్రో ప్లానింగ్ కమిటీ పరిధిలోకి తెస్తారా లేదా, ఈ మొత్తాన్ని సమన్వయం చేయడానికి ఎన్నికైన ఆ స్థానిక ప్రభుత్వాలకు గౌరవాన్నిస్తూ, రాజ్యాంగ ప్రతిపత్తినిస్తూ సరైన ఏర్పాట్లు చేస్తారా, లేదా దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, ఈరోజు మనకున్నటువంటి ప్రధాన ప్రశ్న – హెచ్‌ఎండిఏ లో పని చేస్తున్న ఉద్యోగస్తులకు జీతాలు ఇస్తున్నారా, లేదా అని. దానిపై రాజ్యాంగం వరకు వెళ్లిపోయాం . వారు అడిగిన దాంట్లో తప్పుందని నేను అనడం లేదు . ప్రధానంగా హెచ్‌ఎండిఏ లో గతంలో అవసరం వుండి 297 మంది సిబ్బందిని అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో తీసుకున్నప్పటికీ, ఇటీవల జరిగిన పరిస్థితులకు అనుగుణంగా, ఇప్పుడున్న పనులకు అవసరమైన మేరకు మాత్రమే వారిని పెట్టుకోవాలనే ఉద్దేశ్యంతో 297 మంది వున్న అవుట్ సోర్సింగ్ పర్సన్స్‌ను 218 మందికి తగ్గించడం జరిగింది. ఆ విధంగా హెచ్‌ఎండిఏ మీద జీతాలు చెల్లించే భారం తగ్గించుకోవాలనే ప్రయత్నం చేయడం జరిగింది. ఎక్కువ మంది అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అధికారుల నివాసాలలో పని చేస్తున్నారనో, లేక ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్నారనో గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. అదైతే ప్రభుత్వ దృష్టికి రాలేదు. అటువంటిదేమైనా వుంటే వెంటనే వాటిని రెక్టిఫై చేయడం జరుగుతుంది. వాటిమీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డిగారు, జయప్రకాశ్ నారాయణగారు మాట్లాడారు. హెచ్‌ఎండిఏ ఇప్పటికే చాలా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంటుకు సంబంధించి అనేక ప్రభుత్వ కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. ఈరోజు హెచ్‌ఎండిఏ పరిధిలో పివియన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేయడం జరుగుతోంది. ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు సంబంధించి దాదాపుగా రూ. 7వేల కోట్లతో పనులు జరుగుతున్నాయి. అలాగే జిహెచ్‌యంసి పరిధిలో అనేక ఫ్లైఓవర్ల నిర్మాణం హెచ్‌ఎండిఏ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతోంది. దీనికి కావలసిన గ్రీన్ బెల్ట్ గానీ , మేజర్ పార్క్స్ గానీ హెచ్‌ఎండిఏ డెవలప్ చేస్తోంది. మన సెక్రటేరియట్ ప్రాంతంలో వున్న నెక్లెస్ రోడ్ డెవలప్‌మెంట్ అంతా కూడా హెచ్‌ఎండిఏ ఆధ్వర్యంలో జరుగుతోంది. ఈ పనులు చేయడానికి హెచ్‌ఎండిఏకు అవసరమైన డబ్బును ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ నుంచి తీసుకోవడం, వచ్చిన ఆదాయంతో ఆ డబ్బును తిరిగి చెల్లించడమన్నది ప్రభుత్వ విధానంలో ఒకటి .

ఉ.10.20

ఈ రోజు రాష్ట్రప్రభుత్వం చేసినా, హెచ్‌ఎమ్‌డిఏ చేసినా పూర్తిగా హెచ్‌ఎమ్‌డిఏ ప్రభుత్వ భాగస్వామ్యంతో చేస్తుంది. కాబట్టి ఇది అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి హెచ్‌ఎమ్‌డిఏలో ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూడడానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి(తాడిపత్రి): అధ్యక్షా, తమరికి విశేషమైన అధికారాలున్నాయనే విషయంలో ఎవరికీ సందేహం లేదు. ప్రతి రోజూ అసెంబ్లీలో ఉదయం 10 .00 గంటల తరువాత క్వశ్చన్ అవర్ స్టార్ట్ చేస్తున్నారు. వాస్తవానికి క్వశ్చన్ అవర్ ఉ.9.00 నుండి ఉ.10.00 గంటల వరకు ఉండాలి. కాని రోజూ

అడ్జర్న్‌మెంట్ మోషన్స్ వల్ల ఆ డిలే జరుగుతుంది. తమరు రూల్సు మార్చాలని కోరుతున్నాను. ఉ.9.00 గంటలకు మాకు ఎంత ఇబ్బంది ఉన్నా కూడా వస్తున్నాము. మీరు ఉ.10.00 గంటలకు క్వశ్చన్ అవర్ అంటే అలా గే వస్తాము. అడ్జర్న్‌మెంట్ మోషన్ అంటే ఇంట్రస్ట్ ఉన్న వారు మాత్రమే ఉ.9.00 గంటలకు వస్తారని తెలియచేస్తున్నాను. తమరు ఆ విధంగా ఆలోచన చేస్తే బాగుంటుందని సభ్యులందరూ అనుకుంటున్నారు.

## షెడ్యూల్డ్ తెగల బడ్జెట్ మళ్లింపు

ప్రశ్న నెం . 96 (1818)

సర్వశ్రీ గుండా మల్లేష్ , వి.యాదగిరిరావు, కె.సాంబశివరావు, కుమారి బి. చంద్రావతి (వైరా)– గౌరవనీయులైన గిరిజన సంక్షేమశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. షెడ్యూల్డ్ తెగలకు బడ్జెట్‌లో కేటాయించిన నిధులను వారికి ఖర్చు చేయకుండా ఇతర శాఖలకు మళ్లిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ. ఈ విషయంలో నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఒక జి.ఓ.ను జారీ చేసిన విషయం వాస్తవమేనా;

ఇ. అయితే, సదరు జి.ఓ.ను అమలుపరచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

**గిరిజన సంక్షేమశాఖ మాత్యులు (శ్రీ పి.బాలరాజు):**

అ. లేదండీ.

ఆ. అవునండీ.

ఇ. నోడల్ ఏజన్సీ సమావేశమై గిరిజన ఉపప్రణాళిక అమలును సమీక్షిస్తున్నది.

శ్రీ గుండా మల్లేష్ః అధ్యక్షా, ఇది ప్రధానంగా షెడ్యూల్డ్ కులాలకు, తెగలకు సంబంధించిన అంశము. షెడ్యూల్డ్ తెగలకు సంబంధించి మంత్రిగారు చెప్పారు. షెడ్యూల్డ్ కులాలకు, తెగలకు సంబంధించి బడ్జెట్‌లో కేటాయించిన నిధులు మార్చి టు మార్చి వరకు ఖర్చు కాకుండా మిగిలిపోతున్నాయి. చివరలో వాటి ఇతర శాఖలకు తరలిస్తున్నారనే విషయం సభ దృష్టికి తెస్తున్నాను. సుధీర్ఘ చర్చల ద్వారా నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేశారు. కాని అది సరిగా ఫంక్షన్ చేయడం లేదు. షెడ్యూల్డ్ కులాలకు, తెగలకు కేటాయించిన నిధులు వారికి చెందడం లేదు. మహారాష్ట్రలో నోడల్ ఏజన్సీ ద్వారా డబ్బులు బాగా ఖర్చు చేస్తున్నారు. దాని మీద వివరణ కావాలని కోరుతున్నాను.

డాక్టర్ బి. చంద్రావతిః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పిన సమాధానంతో మేమెవరం ఏకీభవించడం లేదు. షెడ్యూల్డ్ కులాలకు, తెగలకు కేటాయించిన నిధులు ఇతర శాఖలకు మళ్లించడం లేదని అన్నారు. షెడ్యూల్డ్ కులాలకు, తెగలకు సంబంధించిన ఏరియాలలో డెవలప్‌మెంట్ ఎలా ఉందో చూడాలి. పోయిన సంవత్సరం బడ్జెట్‌లో షెడ్యూల్డ్ కులాలకు, తెగలకు ఎంత కేటాయించారు, దానిలో ఎంత ఖర్చు చేశారు, ఎంత డైవర్ట్ చేయడం జరిగింది, ఎంత మిగిలింది మొదలైన వివరాలన్నీ తెలపాలని కోరుతున్నాను. యాజ్ పర్ లా బడ్జెట్‌లో ట్రైబల్ ఏరియాలలో 6.6 శాతం కేటాయించాలి. దాని ప్రకారం అలాట్‌మెంట్ జరగడం లేదు. గత

సంవత్సరం చూస్తే రూ.2660 కోట్లు కేటాయించాలి కాని అలా కేటాయించలేదు. ట్రైబల్ ఏరియాలలో రాజ్యాంగం ప్రకారం అమౌంట్ ఖర్చు చేస్తున్నారా, లేదా? దానికి సంబంధించిన నోడల్ ఏజన్సీలకు జమ చేయాలి. ఆ రిపోర్టు మీదగ్గర ఉందా, లేదా? వికలాంగులకు సంబంధించి మూడు శాతం కేటాయించవలసిన అవసరం ఉంది. అదే విధంగా ఎస్.సి.లకు 16.2 శాతం కేటాయించాలి. దాని మీద మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

MR.SPEAKER: This question is confined to Scheduled Tribes.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య (సత్తుపల్లి) : అధ్యక్షా, రాజ్యాంగం కల్పించిన సబ్‌ప్లాన్ ద్వారా నిధులు నోడల్ ఏజన్సీలకు కేటాయిస్తున్నారు. ఇరిగేషన్‌లో, ఆర్అండ్‌బిలో కూడా గిరిజనులకు నిధులు రావాలి. అందరూ తిరిగే రోడ్లు చూపించి గిరిజనులకు రోడ్లు వేశామని చెబుతున్నారు. రాజ్యాంగం ప్రకారం ఇరిగేషన్ శాఖలో ట్రైబల్స్‌కు రావలసిన నిధులు సరిగా ఖర్చు చేయడం లేదు. త్రాగునీటి సౌకర్యం కల్పించడం కోసం ఆరోగ్య శాఖ ద్వారా కాని వివిధ శాఖల ద్వారా గాని ట్రైబల్సుకు నిధుల కేటాయింపు జరగాలి. ఎస్‌టిలకు 6.6 శాతం నిధులు రావాలి. ఆ నిధులు ఖర్చు కాలేదు. ఆ నిధులు ఖర్చు కాకపోతే ఇతర డిపార్ట్‌మెంట్సుకు మళ్లించకుండా డిపాజిట్ చేసి ఖర్చు చేస్తామని మొన్న మీటింగులో చెప్పారు. ఇరిగేషన్ శాఖ, రహదారుల శాఖలలో జనరల్‌గాఖర్చు పెట్టి ట్రైబల్సుకు పెట్టామని చూపిస్తున్నారు. అక్కడ అవలంబిస్తున్న విధానం ఏమిటి? ఆ ఫండ్ రక్షణ కోసం రాజ్యాంగం కల్పించిన హక్కును ఎలా ఉపయోగిస్తున్నారు? దానిలో తీసుకుంటున్న చర్యలు ఏమిటి? నోడల్ ఏజన్సీగా వారు ఏమి చర్యలు తీసుకున్నారు?

శ్రీ పి. బాలరాజు(గిరిజనసంక్షేమశాఖమంత్రి): అధ్యక్షా, టిఎస్‌బి క్రింద ఖర్చు చేసే నిధులు సక్రమంగా ఖర్చు చేయడం కోసం నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ఏజన్సీలో మినిస్టర్ ఛైర్మన్‌గా, కొన్ని శాఖల ఉన్నతాధికారులందరూ సభ్యులుగా ఉంటూ సమావేశాలు పెట్టి, నిధులను పర్యవేక్షించడం జరుగుతుంది. నిధుల మళ్లింపు ఎక్కడా కనపడలేదు, సక్రమంగా నిధులు ఖర్చు చేయడం జరుగుతుంది. చంద్రావతి గారు ఏ ఏ సంవత్సరం, ఏశాఖకు ఎంత ఖర్చు పెట్టారని అడగడం జరిగింది? 2004-05లో 7.48 శాతం ఉన్న ప్రణాళికా వ్యయంలో ఖర్చు పెట్టడం జరిగింది. రూ.777.46 కోట్లు కేటాయింపు చేశాము. కాని రూ.856.93 కోట్లు అదనంగా ఖర్చు చేశాము. కేటాయించిన దాని కంటే 1శాతం నుండి 2 శాతం వరకు అదనంగా ఖర్చు పెట్టి వచ్చే సంవత్సరంలో సరిచేసుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం 2009-10లో రూ.2480.72 కోట్లు కేటాయిస్తే రూ.1083.24 కోట్లు ఖర్చు చూపించడం జరిగింది. ఇది కూడా 7.21 శాతం ఖర్చు చేసుకోవడం జరిగింది.నోడల్ ఏజన్సీ గడచిన నాలుగు సంవత్సరాలుగా మూడుసార్లు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. నోడల్ ఏజన్సీ సమావేశమైన తరువాత ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన అపెక్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు గిరిజనుల పట్ల, వారి సంక్షేమం పట్ల పూర్తి బాధ్యత తీసుకొని రెండు సార్లు మీటింగ్ పెట్టడం జరిగింది. వారు ఇటీవల ఒక సమావేశం ఏర్పాటు చేసి కావలసిన నిధులు కేటాయించడం జరిగింది.

ఉ 10.30

గౌరవ సభ్యులు వీరయ్య గారు ఇరిగేషన్‌కు సంబంధించినటువంటి నిధులను ఖర్చు చేయడం లేదు అని చెప్పడం జరిగింది. మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించిన నిధులన్నిటినీ కూడా స్థానికంగా ఎక్కడెక్కడైతే ఈ

గిరిజన గూడేలలో గాని, గిరిజన గ్రామాలలో గానీ చిన్న రైతాంగం వున్నారో వారందరికీ కావలసినటువంటి రీతిలో వారికి కేటాయించిన నిధులన్నిటినీ కూడా ఖర్చు చేయడం జరిగిందనే విషయాన్ని తమ ద్వారా తెలియజేస్తున్నాను. మేజర్ ప్రాజెక్టులలో గిరిజన రైతాంగం అందులో లేరు. కాబట్టి వారికి రావలసినటువంటి వాటా ఎక్కడైతే ఖర్చు పెట్టడానికి అవకాశం వుందో వారికి కేటాయింపు చేసి చిన్న రైతాంగాన్ని ఆదుకోడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, మంత్రిగారి సమాధానం వాస్తవానికి దూరంగా వుంది. రాజ్యాంగ పరంగా 6.6 శాతంను యస్‌టిలకు మొత్తం ఖర్చు పెట్టాలి. కానీ ఇవి ఖర్చుపెట్టడం లేదనే ఉద్దేశ్యంతో ఇటీవలి కాలంలో నోడల్ ఏజెన్సీని క్రియేట్ చేయడం జరిగింది. ఇప్పటికి రెండు మీటింగ్‌లు జరిగాయి. మొత్తం ఖర్చు పెట్టామని వాళ్లు మాట్లాడుతున్నారు. ఈ రోజు డబ్బులు ఖర్చు పెట్టేది కూడా 46 శాఖలు వుంటే వాటిలో 14 శాఖల ఉప ప్రణాళిక, సబ్ ప్లాన్‌ను ఇంతవరకూ పట్టించుకోలేదు. ఖర్చు పెట్టిన దానిలో ఆర్ అండ్ బిది అయితే 1.66 శాతం ఖర్చు పెట్టారు, పరిశ్రమలలో 2 శాతం ఖర్చు పెట్టారు, వ్యవసాయంలో 2.2 శాతం ఖర్చు పెట్టారు, మైనర్ ఇరిగేషన్ 3.5 శాతం, సాంకేతిక విద్యాశాఖ 7.2 శాతం, ఆర్‌డబ్ల్యుయస్ 7.5 శాతం. అయితే ఇక్కడ ఖర్చు పెట్టింది కూడా టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో లేబరీటరీలకు నేరుగా మీరు ఖర్చుపెట్టి ఆ లెక్కలు తీసుకువచ్చి సబ్ ప్లాన్‌లో పెట్టి లెక్కలు రాశారు డిపార్టుమెంట్స్ అన్నీ కూడా. వేరే దాని క్రింద చూస్తే ఈరోజు మూసీ నది పైన, లేదా పార్కుల సుందరీకరణ పైన, కృష్ణా జలాల పైన కూడా ఖర్చు పెట్టి ఇవి ఈ సబ్ ప్లాన్‌లో ఖర్చు పెట్టామని లెక్కలు చూపించే పరిస్థితి వస్తుంది. మొత్తం లోపభూయిష్టంగా వున్నాయి, మీ లెక్కలు వాస్తవం కాదు. మీకేదో కావాలని చెప్పి ఇన్‌ఫర్‌మేషన్ అంతా కూడా ఎక్కడెక్కడ ఖర్చు పెట్టినా ఏదో ఒక విధంగా హుస్సేన్‌సాగర్‌కు ఖర్చు పెట్టింది కూడా మీరు లెక్కలు చూపించుకొనే పరిస్థితి వస్తుంది. హైదరాబాద్ అంతా కూడా యస్‌టి పాపులేషన్ వుంది కాబట్టి హుస్సేన్ సాగర్‌లో ఖర్చు పెట్టినా ఆ డబ్బులు తీసుకువచ్చి చూపించే పరిస్థితికి వచ్చారు. అందుకనే మీ దగ్గర వుండేది వాస్తవ పరిస్థితులు లేవు, డెప్త్‌కి వెళ్లండి. ముఖ్యమంత్రి గారు రివ్యూ చేశారని అంటున్నారు. ముఖ్యమంత్రి గారిని ఒకసారి డెప్త్‌కి వెళ్లమనండి. గిరిజనులు రాజ్యాంగపరంగా అడవులలో వున్నారు, కష్టాలలో వున్నారు. అలాంటి గిరిజనుల అభివృద్ధి కోసం పెట్టిన డబ్బులు, కేటాయించిన డబ్బులు ఖర్చు కావడం లేదు, ఇది వాస్తవం. దీనిపైన సమీక్ష చేసి చర్యలు తీసుకోవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, గిరిజన సంక్షేమానికి 2009-10 ప్రణాళికా బడ్జెట్‌లో 405 కోట్ల రూపాయలు కేటాయించినా మొన్న డిశెంబరు వరకూ 100 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారు. అటవీ హక్కుల భూమికి సంబంధించి కూడా 25 లక్షల ఎకరాలను పంచుతామని అన్నారు. 3లక్షల ఎకరాలకు దరఖాస్తులు పెట్టుకుంటే 1.50 వేల దరఖాస్తులను రిజెక్ట్ చేశారు. మైదాన ప్రాంతాలలో ఐటిడిఏ ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తామని అన్నారు, అది కూడా చేయలేదు. 500 జనాభా కలిగిన ప్రతి తండాను గ్రామ పంచాయితీగా గుర్తించి చేస్తామని అన్నారు, అది కూడా కాలేదు. అందుకనే గిరిజన సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వ పరంగా వాళ్ల సంక్షేమ కార్యక్రమాలన్నింటికీ కోతలు పెడుతున్నారు, వాళ్లకు కేటాయించిన డబ్బులు కూడా వాళ్లకు ఖర్చు పెట్టకుండా కేవలం 30 శాతం మాత్రమే ఖర్చుపెట్టి మిగతాది వేరే పద్దులకు వాడుకుంటున్నారు. కాబట్టి గిరిజనులకు అన్యాయం చేయడం సరైంది కాదని చెప్పి, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో సరిగా లేదు, అది చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. బాలరాజు : అధ్యక్షా, ఇటువంటి వ్యత్యాసం గతంలో వుందనేటటువంటి విషయాన్ని అప్పటి ముఖ్యమంత్రి గారు, దివంగత రాజశేఖర రెడ్డి గారు గానీ, ప్రస్తుత ముఖ్యమంత్రి పెద్దలు, గౌరవనీయులు రోశయ్య గారు గానీ గమనించి అపెక్స్ కమిటీ మీటింగ్‌ను 5సార్లు జరపడం జరిగింది. ఈ 5సార్లు కూడా చాలా సుదీర్ఘమైనటువంటి సమీక్ష చేసి ఇక్కడ వున్న వ్యత్యాసాన్ని వారు అనేక దఫాలుగా ఎక్కడెక్కడైతే నిధులు ఖర్చు చెయ్యకుండా వున్న శాఖలు గానీ లేదా అదనంగా ఖర్చు చేసే శాఖలకు గానీ ఇవ్వవలసినటువంటి నిధులను సమాంతరంగా చేసి, ఒక స్ట్రీమ్‌లైన్ లోకి తీసుకురావాలనేటటువంటి ఒక ప్రయత్నం జరిగింది. వారు సమీక్ష జరిపినటువంటి తేదీలు 11.12.2007, 15.07.2008, 18.06.2009, 18.12.2009, 22.12.2009. గిరిజనుల పట్ల, వారి సంక్షేమం పట్ల, అభివృద్ధి పట్ల వారికివున్న చిత్తశుద్ధిని ఈ సమావేశంలో పెట్టి, అన్ని విషయాలను పూర్తిగా చర్చించి తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు చాలా సీనియర్. గతానికి, ఇప్పటికి ఏ రకమైనటువంటి నిధుల కేటాయింపు జరిగింది. ఏ రకమైనటువంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి, ఇప్పుడు వున్న పరిస్థితి ఏమిటి, అప్పుడు వున్న పరిస్థితి ఏమిటి అన్ని లెక్కలు వున్నాయి. ఇందులో ఏ అనుమానాలు గానీ, సందేహాలుగానీ అక్కరలేదు. వారికి ఎటువంటి అనుమానాలు, అపోహలు గానీ అక్కరలేదు. మైనర్ హెడ్ క్రింద 796 అనే హెడ్ క్రింద ఈ నిధులన్నీ ఖర్చు చెయ్యడం జరుగుతుంది. ఈ నిధులన్నింటినీ ఒకే సంవత్సరానికి పూర్తిగా ఖర్చు చెయ్యవలసినటువంటి అవసరం లేదు. ఈ హెడ్ క్రిందనే మొత్తం ఖర్చంతా కూడా చేయడం జరుగుతుంది. కాబట్టి ఎక్కడైనా మిగిలిన నిధులను ఎక్కడ అత్యవసరమైనటువంటి కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశం వుందో అక్కడ ఖర్చు చెయ్యడం జరుగుతుంది. కాబట్టి దయచేసి ఈ విషయాలలో సభ్యులు ఎక్కడా కూడా అపోహ పడవలసిన అవసరం లేదు. తప్పకుండా ప్రభుత్వం గిరిజనుల పట్ల, వారి సంక్షేమం పట్ల, వారి అభివృద్ధి పట్ల పూర్తిగా బాధ్యత తీసుకుంది అనే విషయంను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే గౌరవ సభ్యులు జూలకంటి రంగారెడ్డి గారు అడిగినటువంటి ప్రశ్నకు ఇందులో సంబంధం లేకపోయినా కూడా-మైదాన ప్రాంతంలోని గిరిజనులకు సంబంధించి ఐటిడిఏను ఏర్పాటు చేస్తామని ఆ రోజు చెప్పడం జరిగింది. వారి కోసం ఒక ఐటిడిఏను హైదరాబాద్ కేంద్రముగా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం ప్రత్యేక అధికారితో నడపబడుతుంది. దానికి పూర్తిస్థాయి అధికార యంత్రాంగాన్ని నియమింపజేసి, దానిని కూడా గిరిజనులకు పూర్తి స్థాయిలో అందుబాటులో తీసుకొని రావడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేస్తున్నాము.

( అంతరాయం )

## రాష్ట్రంలో 104, 108 సేవలు

ప్రశ్న నెం.97(1869)

సర్వశ్రీ/శ్రీమతి ఎం. హనుమంతరావు(మెదక్), సుమన్ రాథోడ్(ఖానాపూర్), పల్లె రఘునాథరెడ్డి(పుట్టప ర్తి), చందన రమేష్(రాజమండ్రి రూరల్), కె. నారాయణ రెడ్డి(మార్కాపురం), పి. అబ్దుల్‌ఘనీ (హిందుపూ ర్)- గౌరవనీయులైన ఆరోగ్యశ్రీ, 104, 108 శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) 104,108 సర్వీసుల కోసం సమకూర్చిన వాహనాల సంఖ్య ఎంత; అట్టి సర్వీసులలో పనిచేస్తున్న వ్యక్తుల సంఖ్య ఎంత:

(ఆ) అట్టి సర్వీసులను పర్యవేక్షిస్తున్న ఏజెన్సీల వివరాలేమిటి:

(ఇ) సదరు సర్వీసు కోసం అందుతున్న కేంద్ర సహాయం ఎంతః

(ఈ) అట్టి సర్వీసుల కోసం బడ్జెటులో కోత విధించిన విషయం, ట్రిప్‌ల సంఖ్యను తగ్గించిన విషయం వాస్తవమేనా?

**ఆరోగ్యశ్రీ, 104,108 శాఖ మంత్రి (శ్రీ పి. సత్యనారాయణ):**

(అ) 104 రోజువారీగా నిర్ధారించిన ఆరోగ్య సర్వీసుల క్రింద 475 సంచార ఆరోగ్య వ్యానులను సమకూర్చడమయింది. అన్ని సంచార ఆరోగ్య వ్యానులు నిర్వహణలో ఉన్నాయి. 7,028 మంది వ్యక్తులు పని చేస్తున్నారు. 108 అంబులెన్స్ సర్వీసుల క్రింద 802 అంబులెన్స్‌లను సమకూర్చడమయింది. ఇందులో 752 అంబులెన్స్‌లు నిర్వహణలో వున్నాయి. మిగతా 50 అంబులెన్స్‌లను రిజర్వుగా వినియోగించడమవుతున్నది. 4771 మంది వ్యక్తులు పని చేస్తున్నారు.

(ఆ) 104 సర్వీసులను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం క్రింద మెస్సర్స్ హెల్త్ మేనేజ్‌మెంటు రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ (హెచ్.ఎం.ఆర్.ఐ) ద్వారా నిర్వహించడమవుతున్నది. 108 అంబులెన్సు సర్వీసులను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం క్రింద మెస్సర్స్ జి.వి.కె. ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జి.వి.కె.ఇ.ఎం.ఆర్.ఐ) ద్వారా నిర్వహించడమవుతున్నది.

(ఇ) (రూ. లక్షలలో)

| | 108 సర్వీసులు | 104 సర్వీసులు |
|---|---|---|
| 2006-07 | 754.20 | 2398.43 |
| 2007-08 | 991.56 | 7528.07 |
| 2008-09 | 10000.00 | 10665.00 |
| 2009-10 | 6500.00 | 6500.00 |

(ఈ) లేదండీ.

ప్రశ్న నెం. 96(1818) (కొనసాగింపు )

( తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు సభా కార్యక్రమాలకు అంతరాయం కలుగజేయసాగారు )

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : ఏ శాఖకు ఎంత ఖర్చు పెట్టారో చెప్పలేదు.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : ప్రొటెస్ట్ చెయ్యడానికి అవకాశం ఇవ్వండి సార్.

( తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు సభా కార్యక్రమాలకు అంతరాయం కలుగజేయసాగారు )

ఉ.10.40

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెం. 1818 మీది కాదు. వేరే పార్టీకి సంబంధించిన క్వశ్చన్.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలబడి సభకు అంతరాయం కలిగించారు)

Please take your seats. Let me talk. Please resume your seats first. ఇది ఇంపార్టెంట్ క్వశ్చన్ కాబట్టి మీ పార్టీకి సంబంధించి ఇద్దరి మెంబర్స్‌కి మాట్లాడడానికి అవకాశం కల్పించాను. లీడర్ అఫ్ ది అపోజిషన్ మాట్లాడాలని చెప్పినప్పటికే నేను వేరే క్వశ్చన్‌కి వెళ్లాను. తరువాత రంగారెడ్డి గారికి మైక్ ఇచ్చాను. మినిస్టర్ గారు ఆన్సర్ ఇచ్చారు. మీకు చాలా ఆప్షన్స్ ఉన్నాయి. అర్థం చేసుకోండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

అర్థం చేసుకోండి. మీ వైపు ఎందుకు చూడాలి నేను. It is your duty to draw the attention of the Speaker. నేను మీ వైపు చూడను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తిరికి అంతరాయం)

Again you are doing the same thing.

శ్రీ మోత్కుపల్లి నరసింహులు: అధ్యక్షా, రాజ్యాంగబద్ధంగా వారికి హక్కు కల్పించబడింది. ప్రభుత్వం ఉన్నదే బడుగు, బలహీన వర్గాల కోసం. వారికి సంబంధించి బడ్జెట్ కేటాయించవలసిన అవసరం ఉంది. ఖచ్చితంగా దళితులకు, గిరిజనులకు సంబంధించి ఈ సబ్ ప్లాన్‌ని ఏర్పాటు చేసి, వాళ్ల జనాభాకు అనుగుణంగా డిపార్ట్‌మెంట్ వారీగా బడ్జెట్ కేటాయించి, ఖర్చు చేయవలసిన అవసరం ఉంది. మంత్రి గారు ఏ శాఖకు ఎంత ఖర్చుపెట్టారో చెప్పే పరిస్థితులలో లేరు. బడ్జెట్ ఎంత కేటాయించారో చెప్పే పరిస్థితులలో లేరు. హరిజన, గిరిజనులకు సంబంధించిన డబ్బును వేరే డిపార్ట్‌మెంట్స్‌కి మళ్లించి వీరిని మోసం చేస్తున్నారు. ఈ మోసానికి నిరసన తెలియజేస్తున్నాము.

శ్రీ గుండా మల్లేష్ : అధ్యక్షా, ఇది యాక్చువల్‌గా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన అంశంగా మేము రాసాము. కులాలు ఎగిరిపోయాయి, తెగలు ఉన్నాయి. ఇది సామాజిక వర్గాలకు సంబంధించి అంశం. పార్లమెంట్, ఈ వర్గాలకు సంబంధించిన సబ్ ప్లాన్‌ను ఖచ్చితంగా అమలుజరపాలని ఆదేశాలు ఇచ్చింది. ఆ ఆదేశాలను, ఈ సామాజిక వర్గాలకు సంబంధించిన నిధులను కేటాయించడంలో, ఖర్చుచేయడంలో ప్రభుత్వం ఫెయిల్ అయ్యింది. గతంలో డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, వారి దృష్టికి తీసుకొచ్చినప్పుడు ఈ నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేశారు. అది మా పోరాటం వల్ల వచ్చింది. నోడల్ వ్యవస్థ ఏర్పడినప్పటికీ ఒక్క పేపర్ కూడా కదలడం లేదు. నిధులు సరిగ్గా ఖర్చు చేయడం లేదు. అన్నీ బోగస్ చేస్తున్నారు. దీని వల్ల సామాజిక వర్గాలకు అన్యాయం జరుగుతుంది. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని మేము ప్రొటెస్ట్ తెలియజేస్తూ వాకవుట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా సి.పి.ఐ పార్టీకి చెందిన శాసనసభ్యులు సభ నుండి వాకవుట్ చేశారు)

శ్రీ బండారు సత్యానందరావు (కొత్తపేట): అధ్యక్షా, రాజ్యాంగ పరంగా, గిరిజనులకు శాఖా పరంగా ఖర్చు పెట్టవలసిన నిధులను వారికి ఖర్చుచేయడం లేదు. వారికి ఆ నిధులు అందడం లేదనే విషయం మంత్రి గారి సమాధానం ద్వారా తెలియవస్తుంది. శాఖలకు సంబంధించి ఏవో అంకెలు చెప్పారు. వాస్తవంగా, రాజ్యాంగపరంగా పర్సెంటేజ్ ప్రకారం అందవలసిన నిధులు వారికి అందడం లేదు. దానికి నిదర్శనమే ఇవ్వాల్టి ITDA లు. ఎక్కడా ఈ ITDA లు సరిగ్గా పనిచేయడం లేదు. చాలా గిరిజన ప్రాంతాలలో ఈనాటికి మంచినీటి సౌకర్యాలు, వైద్య సౌకర్యాలు లేవు. ఈ లెక్కలు లోపభూయిష్టంగా ఉన్నాయి. గిరిజనులకు సంబంధించిన నిధులు ఇతర ప్రాంతాలలో ఖర్చు చేసి, లెక్కల్లో మాత్రం వీరికి ఖర్చుచేసినట్లు చూపిస్తున్నారు. గిరిజనులకు సంబంధించిన నిధులు వారికి చెందకుండా, వారి అభివృద్ధికి ఉపయోగపడకుండా చేస్తున్నారు. కాబట్టి ఈ ప్రభుత్వ విధానం పట్ల మేము నిరశన తెలియజేస్తున్నాము.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, వాళ్లకు కల్పించినటువంటి హక్కుల ప్రకారం, వాళ్లకు కేటాయించిన డబ్బు వారికి ఖర్చు చేయడం లేదు. కేవలం నామమాత్రంగానే ఖర్చు చేసి, వేరే వాటికి ఈ డబ్బును ఉపయోగిస్తున్నారు. గౌరవ మంత్రి గారు కూడా మేము అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పలేదు. ఆ వర్గాల వారికి అన్యాయం జరుగుతుంది కాబట్టి మేము నిరశన తెలియజేస్తూ వాకవుట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా సి.పి.ఐ (యం) పార్టీకి చెందిన శాసనసభ్యుడు సభ నుండి వాకవుట్ చేశారు)

శ్రీ పి. బాలరాజు: అధ్యక్షా, ఈ ఉప ప్రణాళిక కింద ఖర్చుపెట్టవలసిన డబ్బు నిమిత్తం అన్ని స్థాయిలలో కమిటీలున్నాయి. మండల స్థాయిలో కమిటీలున్నాయి. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ కన్వీనర్‌గా ఉన్నారు. రాష్ట్ర స్థాయిలో ట్రైబల్ వెల్ఫేర్ కమీషనర్ కన్వీనర్‌గా ఉన్నారు. నోడల్ ఏజెన్సీ ఉంది. ఈ రకమైన పర్యవేక్షణలో కమిటీలున్నాయి. నలభై ప్రధానమైన శాఖలు ఈ గ్రాంట్‌ని ఖర్చుపెట్టడం జరిగింది. నలభై శాఖాలకు సంబంధించి ఎక్కడో ఒక చోట ఈ సంక్షేమ కార్యక్రమాలలో, అభివృద్ధి కార్యక్రమాలలో గిరిజనులు పాలు పంచుకోవడం జరుగుతుంది. ఇందుకు సంబంధించి ఇప్పటి దాకా తొంభై శాతం నిధులను ఖర్చుచేయడం జరిగింది. 2009-10 కి సంబంధించి 770 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇందులో ఇప్పటి దాకా 604 కోట్ల రూపాయలు విడదల చేయడం జరిగింది. గడచిన రెండు నెలల క్రితం వరకూ 482 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. మనం చూపించిన ప్రతిదానికి అప్పటికప్పుడు ఖర్చుపెట్టవలసిన నిబంధన లేదు. ఎక్కువ ఖర్చుపెట్టిన సందర్భాలున్నాయి. గిరిజనుల సంక్షేమ పట్ల, వారి అభివృద్ధి పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని ఈ సందర్భంగా సభ్యులకు తెలియజేస్తున్నాను. ఎక్కడైనా స్పెసిఫిక్‌గా ఇబ్బందులుంటే తప్పకుండా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెం. 1869కి సంబంధించి మినిస్టర్ గారు ఆన్సర్ చేయడం జరిగింది.
ప్రశ్న నెం.97(1869)(కొనసాగింపు)

شریمتی سمن راتھوڑ (Smt.Suman Rathod): اسپیکر صاحب! میں 104 اور 108 کی ان سروسوں کے بارے میں حکومت سے یہ کہنا چاہتی ہوں کہ ان سروسوں میں تبدیلی لانا چاہئے، کیونکہ تمام دیہی علاقوں میں مریضوں کو دواخانوں تک تو پہنچایا جارہا ہے، لیکن وہاں اسٹاف نہ ہونے کی وجہ سے ان کا علاج نہیں ہو پا رہا ہے، جس کی وجہ سے مریضوں کو دشواریوں کا سامنا کرنا پڑ رہا ہے۔ اس لئے مریضوں کو District Headquarters تک پہنچانے کی ذمہ داری کے سلسلہ میں حکومت کو تبدیلی لانا چاہئے۔ اسپیکر صاحب! دیہی علاقوں کے آدیواسیوں کے لئے حکومت کیا فیصلہ کرنے والی ہے، اس بارے میں بھی میں حکومت سے پوچھنا چاہتی ہوں۔ اسپیکر صاحب! ڈاکٹرس، اسٹاف اور نرسوں کی خالی جائیدادوں کو جلد سے جلد پر کرنے کا بھی میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کرنا چاہتی ہوں۔ ہر قسم کے اسٹاف بشمول ڈاکٹرس کو زیادہ سے زیادہ تنخواہ دی جائے، اس لئے کہ دیہی علاقوں میں خدمت کرنے کے لئے ڈاکٹرس آگے نہیں آرہے ہیں، کیونکہ آٹھ تا دس ہزار روپے تنخواہ ان کو وہاں کافی نہیں ہورہی ہے، اور انہیں دشواری کا سامنا کرنا پڑ رہا ہے۔ لہذا ڈاکٹرس اور پرائیویٹ نرسس کی تنخواہوں میں اضافہ کیا جائے تاکہ وہ اچھی طرح سے اپنی خدمات انجام دے سکیں۔ اس لئے میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کرتی ہوں کہ وہ ہر جگہ ڈاکٹرس اور اسٹاف کی جلد سے جلد بھرتی کرنے کے اقدامات کرے۔

ఉ.10.50

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానం వాస్తవానికి చాలా విరుద్ధంగా, సభను తప్పుదారి పట్టించే విధంగా ఉంది. మంత్రిగారు 'డి' ప్రశ్నకు సమాధానమిస్తూ 104 సేవల నిధులపై కోత విధించి, నిధులు తగ్గించిన విషయం వాస్తవమా అంటే లేదండీ అని సమాధానమిచ్చారు. కానీ 'సి' ప్రశ్నకు సమాధానమిస్తూ 2008-09 సంవత్సరంలో 104 సేవలకు 106.65 కోట్ల రూపాయల్లు 2009-10 లో 63 కోట్ల రూపాయలు ఇచ్చామని చెప్పారు. దాదాపు 41.65 కోట్ల రూపాయల కోత విధించారు. అదే విధంగా 108 సేవలకు 2008-09లో 100 కోట్ల రూపాయలు ఇచ్చారు. 2009-10లో 61 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. అప్పుడు కూడా 35 కోట్ల రూపాయల కోత విధించారు. 'సి' ప్రశ్నలో కోత విధించామని చెబుతూనే 'డి' ప్రశ్నలో కోత విధించడం లేదని చెప్పారు. అది వాస్తవానికి విరుద్ధంగా, సభను తప్పుదోవ పట్టించే విధంగా ఉంది. ఈ పథకంలో ఒక్కో వ్యాన్ రోజుకు తొమ్మిది ట్రిప్పులు తిరగవలసి ఉండగా ఆరు ట్రిప్పులు మాత్రమే తిరుగుతున్నాయి. దీనికి గాను కోత విధించారా లేదా అంటే క్రమం తప్పకుండా వాహనాలు తిరుగుతున్నాయని సమాధానం చెప్పారు. ట్రిప్పులలో కోత విధించారా, లేదా అనేది తప్పకుండా స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను. క్షేత్ర స్థాయిలో పైలట్స్‌కు, ఈఎండీలకు స్వల్ప వేతనాలు ఇస్తున్నారు. సీఈఓ, సీఓఓ, ఆర్.ఎం, టీంలకు మాత్రమే లక్షల రూపాయల వేతనాలు చెల్లిస్తున్నారు. అంటే ప్రచారానికి తగినంతగా సేవలు అందించని మాట వాస్తవమా? వారికి వేతనాలు పెంచే అవకాశం ఏమైనా ఉందా? 108 సేవలకు 802 వాహనాలు ఉంటే మంత్రిగారు సమాధానమిస్తూ 752 వాహనాలు మాత్రమే ఉన్నాయని చెపుతున్నారు. వాస్తవంగా 606 వాహనాలు కూడా తిరగడంలేదు. రాష్ట్రంలో 1096 మండలాలు ఉన్నాయి. ప్రతి ఒక్క మండలానికి పెరిగిన జనాభాకు అనుగుణంగా 108 సేవలు, వాహనాలు పెంచే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉందా? ఈ ప్రశ్నలకు మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె.నారాయణరెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్రంలో ప్రకాశం జిల్లా అత్యంత వెనుకబడిన ప్రాంతం. ప్రకాశం జిల్లాలో 29 లక్షల మంది గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారు. ప్రకాశం జిల్లాలకు 104 సేవల కింద కేవలం ఇరవై వాహనాలను మాత్రమే కేటాయించారు. దీని వలన గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్య సౌకర్యాలు అందక, కావలసిన మందులు అందక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వెనుకబడిన ప్రాంతాలకు వైద్య సేవలు ఇంకా ఎక్కువగా పెంచే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? 104 సేవలలో డయాబెటిస్, బీపీ, ఆస్మా, మూర్ఛ వంటి వ్యాధులకు, కంటి జబ్బులకు సంబంధించిన మందులు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఆయా సర్వీసుల్లో క్వాలిఫైడ్ డాక్టర్లు లేకపోవడం, కేవలం ఏఎన్ఎంలు మాత్రమే ఉండడం వల్ల ఏ వ్యాధులకు, జబ్బులకు ఏ ఏ మందులు ఇవ్వాలో వారికి సరైన అవగాహన లేకపోవడం వలన పూర్తి స్థాయిలో గ్రామీణ ప్రజలకు వైద్యం అందడం లేదు. అలాగే చికున్‌గున్యా లాంటి వ్యాధులకు పెయిన్ కిల్లర్స్ ఇవ్వాలి. కానీ ఈ సర్వీసుల్లో పెయిన్ కిల్లర్స్‌ను ప్రభుత్వం ఉంచడం లేదు. పెయిన్ కిల్లర్స్‌ను ఈ 104 సర్వీసుల్లో ప్రజలకు అందించే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందా అని అడుగుతున్నాను. అలాగే 104 సర్వీసులో కంటి సమస్యలకు సంబంధించిన మందులు కూడా అందించడం లేదు. ముఖ్యంగా ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో కంటికి సంబంధించి జబ్బులు అధికంగా ఉన్నాయి. 104 సర్వీసుల్లో కంటికి సంబంధించిన మందులు కూడా ఉంచి, వైద్యం అందించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీమతి సుమన్ రాథోడ్‌గారు ప్రస్తావించిన విషయాలను చూస్తే, ఎక్కడా కూడా ఈ సర్వీసుల్లో సిబ్బంది తక్కువగా లేరని తెలియజేస్తున్నాను. అలాగే వారు డాక్టర్ల గురించి కూడా అడిగారు. డాక్టర్లకు సంబంధించినంతవరకు హాస్పిటల్ సేవలు, 104 సర్వీసులకు సంబంధించి జవాబు ఇవ్వడానికి ఆస్కారం లేదు. కారణమేమంటే హాస్పిటల్స్‌కు 104, 108లకు సంబంధం లేదు. 104లో ఉండే పైలట్స్‌కు, విలేజి విజిట్స్‌కు, పీహెచ్‌సీల్లో ఉండే డిస్ట్రిక్స్ హెల్త్ సర్వీసులకు ఏదైతే ఉందో అక్కడ గ్రామాల్లో మూడు కిలోమీటర్ల పరిధిని దాటి పీహెచ్‌సి సెంటర్లకు దూరంగా కనీస వైద్య సేవలు అందించడమే కాకుండా ఆ గ్రామానికి సంబంధించినంతవరకు డయాబెటిక్ గానీ, బీపీ గానీ, ప్రెగ్నెన్సీలకు వైద్య సహాయం చేయడమే కాకుండా వారికి కావలసిన మెడిసిన్స్‌ను, పీహెచ్‌సీలలో డాక్టర్లు రాసిన మందులు కూడా ఇవ్వడం జరుగుతుంది.

పారామెడికల్ సిబ్బంది వేతనాల గురించి కూడా అడిగారు. 104కు సంబంధించినంతవరకు పారా మెడికల్ సిబ్బందికి వారికి నిర్దేశించిన విధంగా ఎప్పటికప్పుడు వేతనాలకు చెల్లించడం జరిగింది. వారికి శాలరీ ఫిక్స్ చేసిన ప్రకారం అన్ని వసతులు కల్పించడమే కాకుండా జీతాలు కూడా ఇవ్వడం జరుగుతున్నది. మిత్రులు రఘునాథరెడ్డిగారు రెండు ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పాలని అడిగారు. వారు అడిగిన ప్రశ్నలో 2008-09లో వంద కోట్ల రూపాయలు ఇచ్చిన మాట వాస్తవం. ఎన్ఆర్‌హెచ్ఎం కింద ఇచ్చిన గ్రాంటు గురించి మాత్రం ప్రశ్నలో వేశారు. ఎన్ఆర్‌హెచ్ఎం కింద గత సంవత్సరం కోత పడింది తప్ప రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులను పూర్తిగా కేటాయించడం జరిగింది. అందుకు ఉదాహరణగా 2008-09లో బడ్జెట్ కేటాయింపులు చెప్పవలసి ఉంది. బడ్జెట్ చూసినట్లయితే 2008-09లో వంద కోట్ల రూపాయలు ఈ పథకం కింద కేటాయించడం జరిగింది. అలాగే ఇరవై అయిదు కోట్ల రూపాయలను రాష్ట్ర బడ్జెట్‌నుంచి కేటాయించాం. డీఎఫ్ఐడి కింద 2009-10 సంవత్సరంలో 65 కోట్ల రూపాయలు ఎన్ఆర్‌హెచ్ఎం కింద ఇస్తే, రాష్ట్రం నుంచి 31 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. డీఎఫ్ఐడి కింద మూడు కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. అంత క్రితం అనగా 2008-09 సంవత్సరంలో వాహనాలను కొనడం జరిగింది. ఆ విధంగా ఎన్ఆర్‌హెచ్ఎం

కింద ఎక్కువ కేటాయింపులు చేసుకొన్న సందర్భాలున్నాయి. కిట్స్‌కు కూడా కేటాయింపులు తగ్గిన మాట వాస్తవం. వెహికల్స్ ట్రిప్పులు తగ్గించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. 2008-09లో ప్రభుత్వం ఈఎంఆర్ఐ సంస్థతో చేసుకున్న ఒప్పందం ప్రకారం 22,11,900 ట్రిప్స్ 606 వాహనాల ద్వారా వేయడం జరిగింది. ఎంఓయూ ప్రకారం 19,65,663 ట్రిప్స్ వేయవలసి ఉంది. సగటున చూస్తే వాహనానికి తొమ్మిది ట్రిప్పులు రావడం జరిగింది.

2009-10 సంవత్సరంలో ఆ సంస్థతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈఎంఆర్ఐ సంస్థ108 ద్వారా 24,81,600 ట్రిప్స్ వేయవలసి ఉండగా 14,87,906 ట్రిప్స్ మాత్రమే గత నెలాఖరు వరకు వచ్చాయి. సగటున వాహనానికి 5.6 ట్రిప్పులు మాత్రమే వచ్చాయి. కారణమేమంటే గత సంవత్సరానికి, ఈ సంవత్సరానికి పోల్చి చూసినట్లయితే గత సంవత్సరం మిస్‌యూజ్ ఆఫ్ వెహికల్స్ జరిగాయి. అవసరం లేనప్పుడు కూడా ఫోన్ చేసి హాస్పిటల్‌కు వెళ్లడానికి 108 సర్వీసులను ఉపయోగించారు. క్వాలిటీ ఆఫ్ సర్వీస్ ఇవ్వడంలో, అత్యవసరమైన వైద్య సేవలు అందించడానికి, మెడికల్ ట్రీట్‌మెంట్‌కు అవసరమైన వాటికే 108 సేవలను ఉపయోగించాలనే దృక్పథంతో ఆలోచన చేస్తున్నాం. మేం అమలుచేస్తున్న కార్యక్రమాలను చూసినట్లయితే 108 ద్వారా పూర్తిగా ఎక్కడా కూడా కోత విధించకుండా ఏ గ్రామానికి అయినా 22 నిమిషాల్లో అత్యవసర సేవలను 108 సర్వీసు ద్వారా అందించే మాట వాస్తవం. ట్రిప్పులలో ఎక్కడా కూడా కోత విధించలేదని చెబుతున్నాను. ఎంఓయూ ప్రకారం 24 లక్షల ట్రిప్పులు వేయవలసి ఉండగా పద్నాలుగు లక్షల ట్రిప్పులు వేసిన మాట వాస్తవం. మెయింటెనెన్స్ అండ్ కాస్ట్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్‌లో పొదుపు చేసే కార్యక్రమాలను చేపట్టవలసిందిగా ముఖ్యమంత్రిగారి సమక్షంలో ఫిబ్రవరి 4వ తేదీన జరిగిన సమావేశంలో ఈఎంఆర్ఐ-జీవికె సంస్థకు చెప్పడం జరిగింది. ఆ సంస్థకు హెచ్చరిక చేసి మెయింటెనెన్స్‌లో కూడా పొదుపు పాటించాలని ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. పైలట్స్‌కు, ఇతర సిబ్బందికి వేతనాల గురించి మిత్రులు రఘునాథరెడ్డిగారు అడిగారు. వారికి ఇవ్వవలసిన శాలరీ ఫిక్సేషన్ ప్రకారం పూర్తిగా ఇస్తున్నాం. సీఓ గురించి కూడా అడిగారు. ఈఎంఆర్ఐ సంస్థతో చేసుకున్న ఒప్పందం ప్రకారం వారికి వేతనాలు ఇస్తున్నాం. ఈఎంఆర్ఐలో 802 వాహనాలు ఉంటే 752 వాహనాలు సర్వీసులో ఉన్న మాట వాస్తవం. యాభై రెండు వెహికల్స్‌ను బ్రేకప్ అయినప్పుడు గానీ, వెహికల్స్ పాతబడితే కొత్త వెహికల్స్ ఇవ్వడానికి గాను యాభై వెహికల్స్‌ను రిజర్వ్‌లో పెట్టడం జరిగింది.

ఉ.11.00

వెహికల్ బ్రేక్ డౌన్ అనేది సహజంగా 6 శాతం వరకూ ఉండవచ్చనేది మా అంచనాలు చెబుతున్నాయి. ప్రకాశం జిల్లాకు చెందిన నారాయణ రెడ్డి గారు కొన్ని విషయాలు అడిగారు. 20 వెహికల్స్ ప్రకాశం జిల్లాకు కేటాయించిన మాట వాస్తవం. కారణం ఏమిటంటే, జిల్లాకు సంబంధించి నంత వరకు పిహెచ్‌సి సెంటర్ల పర్‌ఫ్యూ దాటి 3 కిలో మీటర్ల పరిధి వరకే 104 వెహికల్స్‌ను ఏర్పాటు చేసిన మాట వాస్తవం. ఏఎన్ఎమ్‌లు మాత్రమే ఉన్నారు, డాక్టర్లు లేరనే మాట కూడా వాస్తవం. 104 వ్యవస్థ మొట్ట మొదటి నుంచి ప్రణాళికా బద్ధంగా రన్ చేస్తున్నాం గనుక వారి సూచనల మేరకు భవిష్యత్తులో డాక్టర్ల నియమించే ఆలోచన చేస్తామని తెలియచేస్తున్నాను. పెయిన్ కిల్లర్లకు సంబంధించి మందులు ఇవ్వడం లేదని నారాయణ రెడ్డి గారు అన్నారు, కానీ ఈ పెయిన్ కిల్లర్లను మేము ఇస్తున్నాం అని సభకు తెలియచేస్తున్నాను. అట్లాగే కళ్లకు సంబంధించిన మందులు ఇవ్వడం లేదని వారన్న మాట వాస్తవం. కళ్లకు సంబంధించిన మందులు కూడా భవిష్యత్తులో అందుబాటులోకి తెస్తామని సభా ముఖంగా తెలియచేస్తున్నాను.

شریمتی سمن راٹھوڑ (Smt.Suman Rathod): اسپیکر صاحب! اٹنور، کھاناپور، جنارام، اندراویلی منڈل اورکھڈم منڈل کے سلسلہ میں دوتین مرتبہ ضلع انچارج منسٹر سے میری بات ہوچکی ہے۔ وہاں کوئی اسٹاف اورڈاکٹرس نہیں ہیں۔ وہاں 108 کے ذریعہ مریضوں کولے جاکر دواخانوں میں پھینک دیا جارہا ہے،لیکن وہاں مریضوں کے علاج کے لئے ڈاکٹر اوراسٹاف تو ہونا چاہئے۔ ہمارے منسٹر صاحب کہہ رہے ہیں کہ وہاں ڈاکٹرس اوراسٹاف موجود ہیں۔

جناب اسپیکر صاحب: نہیں نہیں،منسٹر صاحب نے ویسا نہیں کہا۔ وہ مسئلہ کسی اورڈپارٹمنٹ کا ہے،اورانہوں نے کہا کہ وہ اس کا جواب دیں گے، کیونکہ یہ مسئلہ آروگیاشری کے تحت آتا ہے،اوروہ مسئلہ Director of Medical Health کے تحت آتا ہے۔

شریمتی سمن راٹھوڑ: اسپیکر صاحب! 108 سروس کے ذریعہ مریضوں کودواخانہ پہنچانے کے بعد اگر وہاں ڈاکٹرس اوراسٹاف نہ ہوں تو کیافائدہ ہے؟

---

శ్రీ బండారు సత్యానంద రావు : అధ్యక్షా, 104 సర్వీసు గ్రామాల్లో మంచి సేవలను అందిస్తున్నది. కానీ ఇంకా చాలా గ్రామాల్లో ప్రజానీకం కోరుకుంటున్నారు. మొత్తం మిగతా గ్రామాలకు కూడా ఈ 104 సర్వీసును విస్తరించే అవకాశం ఎప్పటిలోగా కల్పిస్తారని మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను. గ్రామాల్లోని పేద ప్రజలు చాలా మంది బిపి, షుగర్ మొదలైన టెస్టులు చేయించుకోవాలని కోరుకుంటారు. వాళ్లకు బిపి ఉందని, షుగర్ ఉందని తెలియకుండా చాలా మంది గ్రామాల్లో పేద ప్రజలు ఉంటారు. అక్కడ ఈ 104 ద్వారా ఆ టెస్టులన్నీ జరిగేలా చర్యలు తీసుకొంటారని అడుగుతున్నాను. రెండవ విషయం, 108 సర్వీసుల విషయానికొస్తే, 108 స్టేషన్లు పెట్టిన చోటు నుంచి 20, 25 నిమిషాల్లో ప్రమాద ప్రాంతానికి చేరుతుందని మంత్రి గారు చెబుతున్నారు. కానీ కొన్ని ఫోకల్ పాయింట్లలో స్టేషన్లు లేకపోవడం వలన కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటని కూడా రెవ్యూ చేసి ఇంకా మంచి సెంటర్లలో స్టేషన్లు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : మీరు వ్రాత పూర్వకంగా సజెస్ట్ చేయండి.

శ్రీ పితాని సత్యనారాయణ : సార్, సభ్యులు అడిగినట్లు డాక్టర్ల నియామక విషయం నాకు సంబంధించింది కాదు. I cannot answer for this. తరువాత మిత్రులు సత్యానందం గారు అడిగినట్లు 104, 108 సేవలను తప్పకుండా ఇంకా విస్తరించే ఆలోచన చేస్తాము. భవిష్యత్తులో నిధుల కొరత లేనప్పుడు తప్పకుండా వెహికల్స్ పెంచే ప్రక్రియ చేపడతాం. బ్లడ్ పరీక్షలు, బీపీ పరీక్షలు చేయడం లేదని చెబుతున్నారు. అది కరెక్ట్ కాదు. 104 లో ఈ పరీక్షలు జరగటం వాస్తవం. 104 లో చివరకు ప్రెగ్నెన్సీ టెస్టులు కూడా మేము చేస్తున్నాం. అల్బుమిన్, షుగర్‌కు సంబంధించిన టెస్టులు కూడా చేస్తున్నాం. యూరిన్, షుగర్ సెక్షన్, హిమోగ్లోబిన్ సెక్షన్, బ్లడ్ షుగర్‌కు సంబంధించిన టెస్టులు కూడా ఈ 104 సంస్థ ద్వారా ఆ వెహికల్ వెళ్లినప్పుడు హెల్తు సర్వీసులో జరగటం వాస్తవం. కొన్ని పాయింట్లు పెంచాలని వారిచ్చిన సూచన మేరకు

ఎక్కడైతే పాయింటు అవసరమని వారు భావిస్తున్నారో, భవిష్యత్తులో ప్రభుత్వం ఆ చర్యలు తీసుకొంటుందని మీ ద్వారా సభాముఖంగా తెలియచేస్తున్నాను.

MR.SPEAKER : Question No. 98(1757) Minister for Health and Family Welfare. You have already circulated it. Do you want to add anything to that?

## రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీ పదవులు

ప్రశ్న నెం.98(1757) (అనుబంధం)

SRI DANAM NAGENDER: As per the norms of the Government of India the sub-centres will have a population of 5,000 in plain area and 3,000 in tribal area. The PHCs will have 30,000 population in plain area and 20,000 population in tribal areas. The PHCs will have 1,20,000 in plain area and 80,000 in the tribal area. So far, 159 hospitals were developed under World Bank funding during 1995-2002. Subsequently, primary health centers were transferred to secondary care and as on today there are 233 hospitals under the control of APVVP, Hyderabad. The details are as follows.

District hospitals containing 200, 250, 300 and 350 beds. No. 17 and beds 4400. Area hospitals containing 100 beds 58 and beds are 5800. Community Health Centres containing 3 – 50 beds –122. 4840 beds. Super-Speciality hospitals 10. 824 beds. Dispensaries are 26. Total beds 15864.

Regular promotions given in the cadre of the posts of Associate Professors, Additional Director and the Director of Medical Education from I2006. UGC scales are implemented from 1st November to attract faculty to join the Department and the retaining of the faculties in the Department – GO Ms. No. 815, Health, Medical & Family Welfare Department. Retired Professors in Specialities are re-employed on contract basis with consolidated salary of Rs. 40,000 per month. In addition to this pension – Vide GO Ms. No. 572, Health, Medical and Family Welfare Department. GO Ms. No. 41. Out-of-turn promotions are given to faculty members who are willing to work in the institutions – RIMS, Kadapa and Government Medical College, Ananthapur vide GO Ms. No. 133, Health, Medical and Family Welfare Department. Recruitment of senior doctors was taken in 2007. Principals and Superintendents are given promotion to recruit Senior Civil Assistant Surgeons vide GO Ms. No.1226, Health, Medical & Family Welfare Department. Assistant Professors and para medical staff against the existing vacancies as per GO Ms. No 1040. Regular appointments of nurses and para medical staff are done by Director of Health as he is the competent authority of the recruitment. Department of Ayush. Number of beds needed as the Department is concerned CCH and CCIM. The norms of the Government of India are being followed and the basic facilities are being provided to the public and that whenever the vacancies occur they are being filled up. The cadre strength in the hospitals – Ayurveda at Hyderabad, Vijayawada and Warangal and Banaganapally is given in Annexure –4. The cadre strength in the hospitals of Homeo at Rajahmundry, Gudivada, Kadapa and Hyderabad is given in annexure – 5. The cadre strength in Unani at Kurnool, Adoni, Hanmakonda, Nizamabad and Hyderabad is given in annexure – 6. The position of the beds in each of the hospitals of Ayurveda and Homeo is given in annexure –7.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, the Minister has given me reply. He has mentioned about Annexures – 1, 2, 3, 4, 5, 6 and 7. I do not know where are the annexures. I am not having them. Kindly, if they are available they may be given to me.

Sir, the first important thing is this question relates to two Ministries. I do not know how far the Hon'ble Minister would be giving his reply. I request that both the Ministers should give reply. That would be real answer because in this question teaching hospitals are also there. Teaching hospitals do not come under the purview of Mr. Nagender. The second question to the Hon'ble Minister is this. In the question for (a) 'whether it is a fact that the strength of doctors in the hospitals has not been provided as per the norms, the reply is 'no'. That means there is some norm or there is no norm. What I would like to ask is that what is the norm which has been followed in the State of Andhra Pradesh.

ఉ.11.10

The Hon'ble Minister in his reply for © question – category-wise details of vacant posts has been given in the State of Andhra Pradesh. The list of sanctioned posts and vacant posts in the APVVP is given. The position regarding Director of Health has been given. But, when we go to the next page, Director of Medical Education is there. Over here, regarding Professors and Asst. Professors and the para-medical staff details have been given. What I would like to know from the Hon'ble Minister is that the vacancies which have been shown are clinical or non-clinical. He has to be very precise about this because when we say non-clinical then everything goes off. I would like to have a proper answer for this. In this the staff position for the nursing staff is not given. Nor in the Department of Medical Education nor in the Department of Ayush and the nursing staff details like the sanctioned and the vacant posts are given. In the Homeo Department the same thing. Nursing staff details are given. In Unani also the nursing staff details are not given. Sir, regarding the question (d) the answer has been given. I would like to know from the Hon'ble Minister. He has mentioned about the funds given towards drugs and surgicals and it is Rs. 6 crores. He has given details and also the budget estimate for the years 2009-10 and 2010 and 2011. I would like to know from the Minister. He has given the amount mentioned in the budget. Can the Minister give me details of amount, like sanction has been given, amount released and the amount due to be released? How much has to be released? In the reply to question (d) the Hon'ble Minister has mentioned that. The APVVP have about 12,000 beds. I would like to know the details of 12,000 beds that are existing. I would like to know from the Hon'ble Minister how many teaching hospitals are being run under the Director of Medical Education and how many hospitals are being under APVVP and how many hospitals are being run under the Director of Health. It is very important question. The Hon'ble Minister in his reply has given the details of all the hospitals. He has mentioned urban health centers. I was listening. I have noted down. He has mentioned as 265. He also mentioned about primary health centers as 1571. Dispensaries OPD 117. Sub-centres in the rural areas as 12522. Mobile centers – 45. This means we are having 14,520 hospitals and regarding total doctors available, in his reply I would like to know how many. About the teaching hospitals, district hospitals, super-speciality hospitals, area hospitals and the community health centers when we see the reply given to us is totally wrong. I have been requesting not once many times. When a reply is given in this House it should be right. The House should not be taken for a ride. The reply is not proper at all. If we just see the number of hospitals are 14520. The doctors are how many? Can the Minister kindly elaborate and tell me the details? A proper answer should be given land a detailed answer should be given.

Again, in the reply the Hon'ble Minister while quoting the WHO Bulletin says that the number of beds needed for 10,000 population is 8.9. With this what is the requirement? Look at the reply given. The reply says that 10 crore population in Andhra Pradesh need 89,000 beds. The total beds in the Government Hospitals under the control of Director of Medical Education in Hyderabad is 16,117 and 15,864 and in APVVP it is about 12,000 and about one lakh twenty thousand beds in private nursing

homes. We are not talking about private nursing homes. We are talking about the responsibility of the Government. What does the recent survey say? The recent survey conducted says six lakh patients in Andhra Pradesh every day go without getting treated. I hope the Hon'ble Minister gives reply to this to me. Then I will again ask him a few more questions.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు కొందరు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

MR. SPEAKER : Yes, I will give it to you. It's a very elaborate question.

శ్రీ దానం నాగేందర్ : సార్, ఇప్పుడూ, అక్బరుద్దీన్ ఒవైసీ గారు అడిగారు. క్లినికల్ ప్రొఫెసర్లలో క్యాడర్ స్ట్రెంగ్త్ 407 వుంటే, వేకెన్సీలు 149 వున్నాయి. And also Assistant Professors i.e. Clinical cadre strength is 127, vacancies are 38 Sir. Non-clinical Professors are 172, vacancies are 35 Sir. Assistant Professors are 50, i.e. also non-clinical. 16 are the vacancies. There is not even a post of doctor vacant in the sub-centre.

SRI AKBARUDDIN OWAISI: The figure you have to calculate and the answer.

SRI DANAM NAGENDER: Yes, Yes.. I am coming to the point.

SRI AKBARUDDIN OWAISI: Sir, the figure given by him is wrong. The answer should be circulated.

SRI DANAM NAGENDER: See, the vacancies are.....

SRI AKBARUDDIN OWAISI: What is the Department doing? You should not bluff.

MR. SPEAKER: Mr. Akbaruddin, let the Minister finish his reply.

శ్రీ దానం నాగేందర్ : అదేవిధంగా ఏరియా హాస్పిటల్స్ వచ్చాయి. డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ చూస్తే సుమారుగా ఏపీ వైద్య విధాన పరిషత్‌కు సంబంధించి 17 వున్నాయి. అదేవిధంగా ఏరియా హాస్పిటల్స్ 58, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ 122. అదేవిధంగా డిస్పెన్సరీలు 26, స్పెషాల్టీ హాస్పిటల్స్10 వున్నాయి. అంటే టోటల్‌గా 233 వున్నాయి. అదేవిధంగా బెడ్స్ ప్రకారం చూసినట్లైతే డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌లో 4,400, అదేవిధంగా ఏరియా హాస్పిటల్స్‌లో 5,800, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లో 4,840, స్పెషాల్టీ హాస్పిటల్స్‌లో 824, డిస్పెన్సరీల్లో బెడ్లు 10 వున్నాయి. ఆ విధంగా మొత్తం 15,864.

SRI AKBARUDDIN OWAISI: The Hon'ble Minister has given a reply. But, he has not given reply to my question.

MR. SPEAKER: You are going into demands.

SRI AKBARUDDIN OWAISI: No, No Sir. I am just coming to the point Sir. The first question which I asked is, what are the norms being followed by the Government of Andhra Pradesh. That reply is not given. Are we following the WHO norms or National Health norms? Which is the norm that has been followed? According to the norms how many doctors are needed for the population of Andhra Pradesh? The Hon'ble Minister has not given reply for that. Secondly, I have mentioned about the nursing staff vacancies. That is also not mentioned properly. I would like to lodge my strong protest

about the reply given stating that they would be taken care. We have only 42,000 beds available in our State of Andhra Pradesh and the rest would be taken care by the private hospitals. It is not the responsibility of the private hospitals. Private hospitals are enjoying the benefits of Arogya Sri and what is the enjoyment level? This House would be shocked, Sir. I was really surprised when I was going through Arogya Sri details. I would like to bring to the notice of the House and if I am wrong the Minister may correct me. Sir, the Apollo Hospital collected Rs.44.97 crores. Kamineni Hospital collected Rs. 10.78 crores. Medwin Hospital collected Rs. 13.06 crores.

MR. SPEAKER: You are deviating. It pertains to two different Ministries altogether.

SRI AKBARUDDIN OWAISI: Sir, I am not deviating. The Care Hospital collected Rs. 75 crores. The Minister has said. In the reply it is also mentioned. The rest would be taken care by private hospitals. Who is enjoying Arogya Sri? The private hospitals. The Care Hospital collected Rs. 75 crores. Yashoda Hospital collected Rs. 36 crores. Totally, the private hospitals collected an amount of one thousand one crore and seven lakh rupees – 89% of Arogya Sri. The Government Hospitals collected Rs. 132 crores. Why are we not strengthening Government hospitals? In the reply the Hon'ble Minister said that the private hospitals will take care about the rest of the beds which are needed as per the WHO norms. If I have to go into details of the beds available in West Godavari district the beds are 880.

**ఉ.11.20**

Sir, the total population of West Godavari District is 3, 03,507 and the required bed strength, as per WHO norms should be 3803. My submission is, we are always talking about urban areas but we never talk about rural areas. Private hospitals are based in urban areas. Through you, my suggestion to the Hon'ble Minister is, in urban areas private hospitals should be banned from accepting cases under Arogyasri Scheme. In rural areas where there are no Government Hospitals available, in such areas, private hospitals may be allowed to accept cases under Arogyasri Scheme. Sir, we all know as to who is getting benefitted from this Arogyasri Scheme? As I had already mentioned more than one thousand crores have been spent on this. If the same amount would have been spent in Government Hospitals more infrastructure would have been crated, sufficient staff might have been recruited, ultimately benefiting more patients. Somehow, such a thing could not take place.

Sir, at present, there is no sufficient para-medical staff, nursing staff and infrastructure available in Government Hospitals and this is exactly the reason why people are going to private hospitals. Through you, I would like to request the Hon'ble Minister to give proper reply on certain clarifications sought by me. Will he please inform the exact extent of budget sanctioned to his department, the extent of budget released and the extent of budget yet to be released, because Sir, as far as my knowledge goes, only the first and second quarters have been released and the remaining 3rd and 4th quarters are yet to be released. I hope the Hon'ble Minister will clarify this point.

శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి (కొడంగల్)ః అధ్యక్షా, గౌరవ మంత్రిగారిచ్చిన సమాధానంలో వైద్యవిధాన పరిషత్తులో మొత్తం 11,066 పోస్టులని చెప్పారు. దాదాపు 2194 పోస్టులు అంటే దాదాపు 20 పర్సెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా, ఆరోగ్యశాఖ డైరెక్టర్ కార్యాలయంలో కూడా 11 పర్సెంట్ వేకెన్సీలున్నాయి. అదేవిధంగా,

వైద్య విద్య శాఖ డైరెక్టర్ కార్యాలయంలో దాదాపు 13 పర్సెంట్ పోస్టులు వేకెన్సీలున్నాయి. అవి ఎప్పటిలోగా భర్తీ చేస్తారో చెప్పాలి. అదేవిధంగా 20.10.2009న జివో నెం.1397 జారీచేశారు. గతంలో రూరల్ ఏరియాస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జెన్స్‌గా పనిచేస్తున్న వాళ్లకి దాదాపు రూ.18 వేల జీతం వచ్చేది, ఈ జీవో ప్రకారం 305 మందిని రిక్రూట్‌మెంట్ చేసుకుంటూ.. రూ.11,800 జీతం ఇవ్వమని ముందిచ్చే జీతాన్ని తగ్గించారు. ఎక్కడైనాగాని గ్రామీణ ప్రాంతాలకు పోయి ఉద్యోగం చేసుకునే డాక్టర్లకు మనం ఎంకరేజ్‌మెంట్స్ ఇవ్వాల్సిందిపోయి, డిస్కరేజ్‌మెంట్ ఇచ్చుకుంటూ, జీతం తగ్గించారు. అదేవిధంగా, అదే రిక్రూట్‌మెంట్‌లో రిక్రూటై హైదరాబాద్‌లో పనిచేసే వాళ్లకు మాత్రం దాదాపు రూ.17 వేలు, రూ.18 వేలు జీతాలు ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే డాక్టర్లకు బెనిఫిట్స్ ఇవ్వకుండా, హైదరాబాద్‌లో పనిచేసే డాక్టర్లకు అదనంగా జీతాలు ఇవ్వడం ఎంతవరకు కరెక్టు ? ఎప్పటిలోగ సరిదిద్దుతారో చూడండి. ఇంకొకటి మా జిల్లాలకు సంబంధించిన విషయం స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. ఈ సివిల్ అసిస్టెంట్ సెర్జన్స్ మరియు మిగతా దాంట్లో పనిచేసే వాళ్లకు ఒక కోటి నలభై లక్షల రూపాయలు వారికి ఇవ్వాల్సిన జీతాలను ఇతరత్రా వాటికి నిధులను మళ్లించి దుర్వినియోగం చేయడం వల్ల ఈ రోజు మా జిల్లాలో గత ఆరు నెలలుగా కాంట్రాక్ట్ బేసిస్ మీద రిక్రూటైన డాక్టర్లకు జీతాలు ఇవ్వడం లేదు. దాని వల్ల డాక్టర్లెవ్వరు పని చేయడం లేదు, మానివేశారు. దయచేసి, దాని మీద చర్య తీసుకోవాల్సిందిగా గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ : అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన విషయం. ఈ ఆసుపత్రి ఎప్పుడో ఇరవై ముప్పై సంవత్సరాల క్రితం 1065 బెడ్స్‌తో శాంక్షన్ అయ్యింది. ఇప్పుడు 1400 వర్కింగ్ బెడ్స్‌తో పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో ఏవిధమైన టెక్నికల్ స్టాఫ్ లేరు. ముఖ్యంగా ఈ ఆసుపత్రిలో ఒక సంవత్సరానికి సుమారు ఏడు లక్షల మంది అవుట్ పేషెంట్స్‌కి, యాభైవేల మంది ఇన్-పేషెంట్స్‌కి సర్వీసులను అందిస్తుంది. ఈ ఆసుపత్రికి ఎటాచ్డ్‌గా రంగరాయ మెడికల్ కాలేజీ కూడా ఉంది. అయితే హాస్పటల్ డెవలప్‌మెంట్ కమిటీ, అదేవిధంగా కలెక్టర్‌గారు అందరం ప్రత్యేమైన శ్రద్ధ తీసుకొని, బయట ఏవైనా స్కానింగ్ తీసుకోవాలంటే చాలా ఎక్కువ రేట్లు వసూలు చేస్తున్నారని అందరితో ఆలోచించి, దాతల్ని అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల వారితో ఆలోచించి, దానికి 10 ఇంటెన్సివ్ కేర్ యూనిట్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. ఏఎంసీయు, జేఐసీయు, ఎన్ఐసీయు, ఎస్ఐసియు, ఇట్లా 10 ఇంటెన్సివ్ కేర్ యూనిట్స్‌ని ఏర్పాటు చేయడమే కాకుండా, డైయాలసిస్, సిటీస్కానింగ్ వంటివి కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఇంచుమించుగా రెండు జిల్లాలకు ముఖ్య కేంద్రమైన హాస్పటల్ ఇది. 55 లక్షల జనాభా గల జిల్లాకు ఇదొక్కటే ఆసుపత్రి. టెక్నికల్ స్టాఫ్ కావాలని స్కిల్డ్ స్టాఫ్ కావాలని, ప్రభుత్వ ఆసుపత్రుల నుంచి అనేక రిక్వెస్టులు మీకు వచ్చాయి. ఇప్పటివరకు ఫిలప్ చేయలేదు, పర్మిషన్స్ ఇవ్వలేదు. 1980 సంవత్సరం తరువాత క్రొత్త పోస్టులలో ఎవరినీ తీసుకోలేదు. కనీసం కాంట్రాక్ట్ బేసిస్‌లోనైనా తీసుకోమని కోరుతుంటే, ఇప్పటివరకు తీసుకోవడం లేదు. ఏవిధంగా ఆ ఆసుపత్రికి సౌకర్యాలు కల్పిస్తారో చెప్పాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టర్ బి.చంద్రావతి : అధ్యక్షా, ఇప్పుడు వాస్తవ పరిస్థితులను చూస్తే, చాలా ప్రాంతాలలో మండల స్థాయి ఆసుపత్రులలో కూడా వేకెన్సీలున్నాయి. కాని, మనం ఎక్కడైతే రిక్రూట్ చేశామో.. వాళ్లందరినీ మాత్రం డెప్యుటేషన్ మీద పంపిస్తున్నాం. అది బేస్ చేసుకుంటే, రూరల్ ఏరియాస్‌లో ఖాళీలు మాత్రం అలాగే ఉంటున్నాయి. దయచేసి తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. డెప్యుటేషన్ వేసేటప్పుడు, రూరల్ ఏరియాస్‌లో ఏ బేసిస్‌లో వేస్తున్నారో తెలియపరచాలి. మరి అదేవిధంగా, ఈనాడు మనం చూసుకుంటే, ఇంత పెద్దఎత్తున మనం హెల్త్ మీద డబ్బును ఇన్వెస్ట్ చేస్తున్నప్పుడు. దాని బేసిక్ లెవల్, స్టాండర్డ్స్ మాత్రం పెరగడం

లేదు. ఎందుకంటే, ఇప్పుడు మంత్రిగారు చెప్పిన సమాధానంలోనే ఉంది. ఎన్నో వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను మేము ఎక్విప్‌మెంట్ డెవలప్‌మెంట్స్ కోసం ఖర్చు పెడుతున్నామని చెప్పారు. నేను కూడా స్వయంగా ఆసుపత్రులను చూసిన దానినే. ఎందుకంటే I came from Medical College. అక్కడి సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ ఏవీకూడా పనిచేయవు. అన్నీ కూడా తుప్పుపట్టిపోయిన పరిస్థితిలో ఉంటాయి. ఎవరైతే, ఆపరేషన్ చేయించుకుంటారో, లేదంటే డెలివరీ కోసం వచ్చిన స్త్రీలు, వాళ్ల స్వయంగా బయటి నుండి టెస్టులు చేయించుకొని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మనం ఇంత సొమ్మును ఖర్చు చేస్తున్నప్పుడు మినిమమ్ స్టాండర్డ్స్‌ని కూడా మెయింటెంగ్ చేయకపోతే ఎట్లా అధ్యక్షా ..

మిస్టర్ స్పీకర్ : జయప్రకాష్ నారాయణ్ గారు..

డాక్టర్ చంద్రావతి : ఒక ప్రశ్న అధ్యక్షా, మనం ఎంతసేపూ.. యునాని గురించి మాట్లాడుతున్నాంగాని, Traditional Medicine ways లో ఆయుర్వేదిక్‌గాని, హోమియో మెడిసిన్‌కి గాని మనం ఎందుకు ఇంపార్టెన్స్ ఇవ్వడం లేదు? అక్కడున్నటువంటి వేకెన్సీలను కూడా భర్తీ చేయాల్సిందిగా కోరుతున్నాను. అదేవిధంగా, డాక్టర్లకు కూడా మనం పే చేస్తున్న పే స్కేల్స్‌ని పెంచాలి. ఎందుకంటే, వాళ్ల అరు ఏడు సంవత్సరాలు స్టడీ చేసి వచ్చి, గ్రామీణ ప్రాంతాలలో పని చేయడానికి ముందుకు వచ్చినప్పుడు, వాళ్ల జీతాలు మినిమమ్ రూ.25 వేలకైనా పెంచాలి.

డా.జయప్రకాశ్ నారాయణ్ : అధ్యక్షా, మూడు నిర్దిష్టమైన ప్రశ్నలు అడుగుతాను. మొట్టమొదటిది, మంత్రిగారు సుమారుగా 44 వేల పడకలు ఉన్నట్లుగా చెప్పారు. బోధనా ఆసుపత్రులుగాని, జిల్లా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రైమరీ హెల్త్ సెంటర్లులలోగాని. సంఖ్య కనిపిస్తుందిగాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో దాదాపుగా ఒక్క బెడ్ కూడా ఒక్క రోజు కూడా ఆక్యుపై కాదు. అలాగే చాలా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మూసుకుపోయాయి. కాబట్టి, ఈ 44 వేల పడకలలో ఆక్యుపెన్సీ రేషియో ఎంత? నిర్దిష్టమైన సమాధానాన్ని దయచేసి ఇవ్వాల్సిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. రెండవది, ఇవాళ , వేలాది మంది డాక్టర్లుగాని లేకపోతే ఇతర ప్యారామెడికల్ సిబ్బందిగాని, గ్రామప్రాంతాలలోని ఆసుపత్రులలో అక్కడ ఖాళీలు ఉండగా, ఉన్నవాళ్లు ఆసుపత్రులకు రాకుండా, వేరేచోట ప్రాక్టీసు చేసుకుంటూ.. అక్రమాలకు పాల్పడుతున్నప్పటికీ, ప్రభుత్వం మౌనంగా కూర్చుంటున్న మాట వాస్తవం. అలాంటి వాళ్ల మీద, ఎంతమంది మీద, ప్రత్యేకంగా వీరికి (ప్రభుత్వానికి) ఫిర్యాదులు వచ్చాయి? ఎన్ని ఆసుపత్రులలో వీరు క్రమ శిక్షణా చర్యలు తీసుకున్నారు? దానిలో రెండవ భాగం, హైదరాబాద్ నగరంలోగాని, ఇతర నగరాలలోగాని డాక్టర్లకు ప్రైవేటు రంగంలో కొరత లేదు. ప్రభుత్వ రంగంలో డాక్టర్లు రావడానికి కొరత లేదు. కాని, పీహెచ్‌సీల నుంచి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల నుంచి డాక్టర్లని హెదరాబాద్ నగరంలో నగర పాలక సంస్థకి బదిలీ చేసి, లక్షల రూపాయలు మామూళ్లు పొందేటువంటి ఉద్యోగాలలో పెట్టి, వారందరికీ కూడా ప్రజలకు ఏరకంగా ఆరోగ్య సేవలు అందించే ఏర్పాటు లేకుండా చేశారు. మూడవ ప్రశ్న, నేషనల్ మ్యాక్రో ఎకనామిక్ కమీషన్ అండ్ హెల్త్ అని చెప్పి ఒకటున్నది. అంటే ఆరోగ్య రంగాన్ని మ్యాక్రో ఎకనామిక్ కమీషన్ క్రింద ప్రభుత్వం ఒక కమీషన్‌ను ఏర్పాటు చేసి, దానిలో కొన్ని ప్రమాణాలను నిర్ధారించింది. పీహెచ్‌సీలలో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో, జిల్లా ఆసుపత్రులలో, ప్రభుత్వ టీచింగ్ ఆసుపత్రులలో ఎంతెంత డబ్బు ఖర్చవుతుంది? ఆ ప్రమాణాల ప్రకారం ఎంత డబ్బు ఖర్చు పెట్టాలి? ఖర్చు పెడుతున్నారా లేదా? ఇప్పుడు ఎంత ఖర్చు పెడుతున్నారు? ప్రస్తుతం కమ్యూనిటీ

హెల్త్ సెంటర్లలోగాని, లేక జిల్లా ఆసుపత్రులలోగాని, మందులకు మరియు భోజనానికి కలిపి పడకకి, రోజుకి రూ.20 మాత్రమే మంజూరు చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : డిమాండ్స్‌లో ఎలాబరేట్‌గా మాట్లాడండి.

డా.జయప్రకాశ్ నారాయణ్ : అంటే ఎంత ఖర్చుపెడుతున్నారు? ఆ ప్రమాణాల ప్రకారం ఖర్చుపెడుతున్నారా? లేకపోతే ఎందుకు ఖర్చు పెట్టడం లేదు? అది తెలియజేయాల్సిన బాధ్యత గౌరవ మంత్రిగారికి ఉన్నది.

శ్రీ దానం నాగేందర్ : అధ్యక్షా, ఇప్పుడు గౌరవ శాసనసభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీగారు అడిగినట్లు, ప్రత్యేకంగా ఆరోగ్యశ్రీకి సంబంధించి కోట్లాది రూపాయలు ప్రైవేటు ఆసుపత్రులకు దుర్వినియోగమవుతున్నాయని, దానిని దృష్టిలో ఉంచుకొని, రాష్ట్రంలో రాబోయో రోజుల్లో అన్నీ ప్రైమరీ హెల్త్ సెంటర్లను, ఆసుపత్రులన్నింటినీ అప్-గ్రేడ్ చేస్తూ, అన్ని ఆసుపత్రులకు కావలసిన సదుపాయాలను కల్పించాలనే ఉద్దేశంతో, అవసరమైతే కొన్ని ఆసుపత్రులలో ఈ ఆరోగ్య శ్రీ కూడా attract అయ్యే విధంగా, మేము ఒక పాలసీ తీసుకురావడం జరుగుతోందని చెప్పి, తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అయితే, ఈ యొక్క ఆరోగ్య శ్రీ ద్వారా సుమారు 5 లక్షల మంది ట్రీట్‌మెంట్ తీసుకోవడం జరిగింది. అయితే గౌరవ సభ్యులన్నట్లుగా, ఎన్‌ఆర్‌హెచ్‌ఎం నుంచిగాని, డిఎఫ్‌ఐడి నుంచి గాని ఇన్ని డబ్బులు వచ్చినప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.4,300 కోట్లను ఈ బడ్జెట్‌లో పెట్టినప్పటికీ, దీనిని అప్-గ్రేడ్ చేయడంలో, దీనికి కావలసిన సదుపాయములు కల్పించడంలో ఎందుకు మీరు చర్యలు తీసుకోవడం లేదని గౌరవ సభ్యులు అడగడం జరిగింది. దానిని దృష్టిలో ఉంచుకొని రాబోయే రోజుల్లో, అవన్నీ కూడా డబ్బుల్ని సక్రమంగా వినియోగించే విధంగా, అదేవిధంగా అది ఉపయోగంలోకి రావాలనే ఉద్దేశంతో ఆ కార్యక్రమాన్ని తీసుకోవడం జరుగుతోంది. అయితే గౌరవ సభ్యులు శ్రీ ఎ.రేవంత్‌రెడ్డిగారు ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో పని చేసేటువంటి డాక్టర్లకు ఏం సౌకర్యాలు కల్పిస్తున్నారని అడగటం జరిగింది. అయితే, గౌరవ సభ్యులకు తమరి ద్వారా నేను మనవి చేసేదేమిటంటే, అవన్నీ దృష్టిలో ఉంచుకొని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి వేకెన్సీలను నేను డీటెయిల్డ్‌గా చదువుతాను.

ఉ. 11.30

అంతకంటే ముందు రెండు సంవత్సరాలపాటు ఎవరైనా డాక్టర్లు అక్కడ పని చేసినట్లైతే పి.జి కోర్సు గురించి వాళ్లకు ఎలిజిబిలిటీ వస్తున్నది. ఆ విధంగా గ్రామీణ ప్రాంతాలలో పని చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్ర మంత్రివర్యులు ఈ మధ్యనే ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనికి సంబంధించి, చాలా మంది డాక్టర్లకు వారికి చెల్లించే జీతాలు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు కాబట్టి అన్ని విషయాలను దృష్టిలో వుంచుకొని యు.జి.సి స్కేల్స్‌ను అమలు పర్చి వారికి కావలసిన జీతాలతో పాటు అకామడేషన్ మరియు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను కూడా పెంచాలనే ఆలోచనతోనే మేము ముందుకు పోతున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అదే విధంగా, అక్బరుద్దీన్ ఓవైసి గారు నర్సింగ్ స్టాఫ్‌కు సంబంధించి ఎన్ని వేకెన్సీలు ఉన్నాయని అడిగారు. సుమారుగా 1,396 నర్సింగ్ స్టాఫ్, 741 పారా మెడికల్ స్టాఫ్, 929 డాక్టరు పోస్టులు ఉన్నాయి.

సభ్యులు రేవంత్‌రెడ్డి గారు వేకెన్సీస్ డీటైల్డ్ పొజిషన్ గురించి అడిగారు. డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌లో సి.యస్‌లో 177, స్టాఫ్ నర్సెస్ 857, ల్యాబ్ టెక్నీషియన్స్ 375, యం.పి.హెచ్ (మేల్) 2,503, యం.పి.హెచ్ (ఫిమేల్)1,321.

పెద్దలు జయప్రకాశ్ నారాయణ్ గారు ఆసుపత్రులలోని బెడ్స్‌కు సంబంధించి, సుమారుగా 40 వేల బెడ్స్ వుంటే దానికి కావలసిన ఆక్యుపేషన్ ఎంతుందని అడిగారు. రాబోయే రోజులలో వంద శాతం ఆక్యుపెన్సీ పెంచాలనే ఉద్దేశ్యంతో, రాష్ట్రం ఒక ఆరోగ్య రాష్ట్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతో చేశాము గాని ఆసుపత్రులలో ఎక్కువ ఆక్యుపెన్సీ వున్నదని గొప్ప చెప్పుకోవడం కొరకు మాత్రం కాదు. రాష్ట్రంలో అనారోగ్యంతో ఎవరూ ఉండకుండా అందరు ఆరోగ్యంతో వుండాలన్నదే మా సంకల్పం. అందులో భాగంగానే 44 వేల బెడ్స్ ఆక్యుపేషన్ గురించి చెప్పడం జరిగింది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు కార్పోరేట్ ఆసుపత్రుల స్థాయిలో వుండాలనే ఉద్దేశ్యంతో మేము ముందుకు పోతున్నాం.

సోదరి చంద్రావతి గారు డాక్టర్లను ఏ రకంగా డిప్యూటేషన్‌లు వేస్తున్నారని అడగడం జరిగింది. డాక్టర్ల డిప్యూటేషన్‌లను 2009 సంవత్సరం నుంచి బ్యాన్ చేయడం జరిగింది. డాక్టరు పోస్టులు ఖాళీగా వున్నచోట భర్తీ చేయడానికి మేం ప్రయత్నం చేస్తాము. కొన్ని ఆసుపత్రులలో మొత్తం సిబ్బంది వున్నా కూడా ఆ ప్రాంతంలో నివసించే పేషెంట్లు మాత్రం ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లడం లేదు కాబట్టి వారికి కావలసిన సదుపాయలు ఇవ్వాలని కన్సాలిడేటెడ్‌గా మంచి సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో కాంప్రహెన్సివ్ ప్లాన్‌ను తయారు చేస్తున్నాము. అది త్వరలోనే గౌరవ సభ్యులందరికి పంపిస్తామని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

సోదరి గీతారెడ్డి గారు ఆసుపత్రులలోని ఎక్విప్‌మెంట్ల గురించి, సి.టి స్కాన్‌ల గురించి చెప్పడం జరిగింది. రాబోయే రోజులలో అన్ని ఆసుపత్రులలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతోనే మేము ముందుకు పోతున్నాం.

అక్బరుద్దీన్ ఓవైసి గారు ఆసుపత్రులకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపుల గురించి అడగడం జరిగింది. మందులకు కేటాయించిన మొత్తం రూ.162 కోట్లు. అదే విధంగా, మూడు, నాలుగు క్వార్టర్లకు కలిపి మెయింటెనెన్స్ మరియు ఇతర ఎక్విప్‌మెంట్ల గురించి రూ.80 కోట్లు కేటాయించాము. As he has rightly said, 3rd and 4th quarter amount will be released in a day or two and that will also be utilised.

MR.DY.SPEAKER: Akbaruddin Owaisi Garu.

SRI AKBARUDDIN OWAISI: Sir, my first question has so far not been answered. I had asked as to what norms are being followed in the State of Andhra Pradesh, whether they are WHO norms or the National Health Norms. It is unfortunate that that has not been replied so far. My next question is, according to those norms what is the exact requirement?

Sir, the Hon'ble Minister has replied stating the vacancy position of doctors, nurses and para-medical staff. Sir, I would like to go on record and state that he is misleading this august House. The information given by him is not the correct one. Sir, through you, I would like to bring to the notice of the Hon'ble

Minister the correct total vacancy position in this State. With regard to doctors, the total cadre strength is 29509 but the present working strength is 22,468 and the vacancy position stands at 7340. Under Medical Education and APVVP and other health centres, 2000 posts are lying vacant. Sir, in the case of para-medical staff, the cadre strength sanctioned is 91,856 but the present working strength is 59,474, and 21,496 posts are still vacant. It means 24% of the posts are vacant. 25% vacancies are prevailing in the case of doctors.

Sir, through you, I would like to know as to how the Hon'ble Minister had given such inaccurate reply to the House. Sir, with regard to teaching staff, the total cadre strength is 10,705 and existing strength is 8632 and the vacancies are 2369. It accounts to 22%. Sir, when is the Government going to fill up these vacancies? Sir, with regard to para-medical posts in Medical Education, the cadre strength is 27,522, and the existing strength is 11,448, leaving a vacancy position of 4,820, which comes for 18%.

Sir, with regard to Civil Surgeons, Deputy Civil Surgeons, Assistant Civil Surgeons, the cadre strength in APVVP is 2303, in which we have both Contract and Regular Vacancies. Sir, in this, total vacancies account to 25%. Sir, when will be the Government going to fill up these vacancies? They are failing to do it.

Sir, with regard to Radiographers, 229 posts have been sanctioned and the present strength is only 122 and it means 52 posts are lying vacant. Sir, with regard to Nursing staff, the reply given by Hon'ble Minister is not correct. The cadre strength is 4889; out of that existing staff is only 4000 contributing to 21%. With regard to Para-Medical Staff, the vacancies are 1604 and when are they going to fill them up?

Sir, lastly, my anger and anguish is, during the last session, in this august House, answering to one of my questions, the Minister has replied that the total dispensaries in this State are 117 and the same Minister now replies that the number is 27. Sir, through you, I would like to ask him as to which figure is the correct one? Which one is the right one? Sir, no one has a right to take this august House for a ride. Sir, I will get well prepared before raising a question in this august House and certainly gets frustrated when I will not get a proper answer to my question.

MR. DEPUTY SPEAKER: Owaisi Saab, no need to get frustrated.

SRI AKBARUDDIN OWAISI: But Sir, he is misleading the House. Sir, when we come to Health Centres, the total cadre strength is 16,501 and the existing strength is 12,115, contributing to a vacancy position of 4306. Sir, this accounts to 22.5%. Sir, when is the Government going to fill up these vacancies? Sir, when it comes to para-medical staff, the total cadre strength is 13,798 and the existing staff is nearly ten thousand, leaving vacant posts at 3317 and this contributes to 24%. Sir, with regard to UHCs, Sub-Centres, MNU dispensaries, the total cadre strength is 26,000 and the vacancy position is 7732, accounting to 29% of posts.

ఈ.11.40

Lastly Sir, G.O.Ms.No.1397 was issued reducing the salaries of the teaching staff to Rs.11,800/-. Previously, it was Rs.40,000/-. We do not understand as to why they have reduced and also as to why they are paying so much of amount in Arogyasri to private hospitals. They can as well pay the amount to the Government hospitals once these vacancies are filled up and the Government hospitals are strengthened with the necessary infrastructure, manpower and equipment.

SRI DANAM NAGENDER: Sir, basically, Mr.Akbaruddin is a doctor. He should not get irritated. If doctor gets irritated, who will treat the patients? సార్, కాంట్రాక్ట్ బేసిస్‌లో పని చేస్తున్నటువంటి డాక్టర్ల వేకెన్సీలను ప్రభుత్వం చూపించలేదు. అదే విధంగా...........

SRI AKBARUDDIN OWAISI: Minister's answer is not correct Sir. He should come forward with proper answers.

(INTERRUPTIONS)

Officers sitting there should be held responsible. They should come with proper answers. They cannot take the House for a ride. Action should be taken against them. How can they furnish such wrong answers? Kindly postpone the question and allow a short discussion Sir.

MR.DEPUTY SPEAKER: Yes. Let me advise you Akbaruddin Owaisi garu. If a Member is not satisfied with the response from the Government, certainly we can go deeper and ensure that justice is done to the Hon'ble Member. However, if the Hon'ble Member feels that the information given to the House is misleading, we will definitely go through the records and take necessary action. Yes, Minister garu.

(INTERRUPTIONS FROM SRI AKBARUDDIN OWAISI)

SRI DANAM NAGENDER: Let me complete Akbar Saheb. If you are not satisfied with my answer..........

SRI AKBARUDDIN OWAISI: I request that the question to be postponed. All the political parties want this question to be postponed. Let the Minister come prepared and reply again. We will have a healthy debate.

MR.DEPUTY SPEAKER: Let us first conclude.

SRI DANAM NAGENDER: Akbar Bhai, let me complete my answer. If you are not satisfied with my answer, then you can have options. You have asked me about the norms. We are adopting the Government of India norms for PHCs. and CHCs. About beds, for more than 10,000 population, we are adopting WHO norms. Just now, he was asking about the para medical staff. Sir, the case is pending in the Court and I think it is *sub judice* and we cannot discuss this matter in the Assembly. We have impleaded ourselves and very soon I hope we are going to get a judgment in favour of the para medical staff. About the rest of the staff, we are going to fill up the vacancies as soon as possible and in fact last time, I have mentioned about the same hospitals. If I am wrong, I will definitely correct myself. అదేవిధంగా ఇక్కడ వారు చెప్పినట్టుగా, ఏవైతే జవాబులో మెన్షన్ చేసినామో, ఇక్కడ వున్నటువంటి కొన్ని వేకెన్సీస్ విషయంలో, ముఖ్యంగా పారామెడికల్ సిబ్బంది విషయంలో, అదే విధంగా ప్రైవేటు డాక్టర్ల విషయంలో ప్రభుత్వం తీసుకున్నటువంటి విషయంలో, contract doctors, we have not mentioned in the Annexure and the Statement. If you want, I will send a copy to the respected Member. అదేవిధంగా, ఇక్కడ వున్నటువంటి వేకెన్సీతో పాటు, డాక్టర్ల విషయంలో గానీ,

ఇంకా మిగితా విషయాలైన డబ్బులు తదితర విషయాలుగానీ, నేను ఇంతకు ముందే చెప్పడం జరిగింది. ఏమి టంటే, రూ. 162.00 కోట్లు మందుల విషయంలో, సుమారు రూ.80.00కోట్లు ఇక్విప్‌మెంట్స్ విషయంలో కేటా యించడం జరిగింది. వీటితోపాటు, అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌తో కావల్సినటువంటి సిబ్బందితోపాటు, వస తులు, సౌకర్యాలను కల్పించడంతోపాటు, ఇక్విప్‌మెంట్స్‌ను కల్పించాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఇంతకు ముందే గౌరవ సభ్యురాలు, శ్రీమతి వంగా గీత గారు హాస్పిటల్స్‌లో సి.టి.స్కాన్ వంటి సదుపాయాలు కల్పించా లని అడిగారు. అందుకనే, వాటి విషయంలో ప్రభుత్వం కాంప్రెహెన్సివ్‌గా ఒక ప్లాన్ తయారుచేస్తున్నా మని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. తప్పకుండా, రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్పిట ల్స్‌ను ప్రవేటు హాస్పిటల్స్‌కు దీటుగానే తయారుచేయాలనేటటువంటి ఒక సంకల్పంతో ప్రభుత్వం వుంది. ఆ దిశలోనే పయనించి, తప్పకుండా ఈ రాష్ట్రంలో వున్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రులకు కావల్సినటువంటి అన్ని రకాలైన సదుపాయాలిచ్చి, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన సౌకర్యాలున్నాయనే భావన ప్రజల్లో కల్గించడానికి ప్రభుత్వం కృషిచేస్తుందని నేను మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: Member mentioned about the discrepancy in the figures presented last time and now. Please have it examined, and place it on the Table of the House. I ensure that it is placed on the Table of the House.

SRI DANAM NAGENDER: Let me go through the statement presented last time. If there is any mistake, I will definitely correct myself. Already I have asked my Secretary to get the details.

SRI AKBARUDDIN OWAISI: Minister Saheb, it is not your fault. The Officers sitting over there should be held responsible.

MR.DEPUTY SPEAKER: Akbar Saheb, substantial time has been given to this question. Please leave it at that. Let us leave it here. Yes. Chandrababu Naidu garu.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, సభలో మినిస్టర్స్ ప్రశ్నలకు సమాధానం ఇచ్చేటప్పుడు, ముందుగా ధరోగా ప్రిపేర్ అయి రావల్సిన అవసరం వుంది.

(అంతరాయం)

ఇప్పడు ఓవైసీ గారు ఏమిచెప్పారు అధ్యక్షా. ఇప్పుడు మినిస్టర్ గారు ఏమైతే సమాచారం సభకు ఇచ్చారో, ఆ ఫిగర్స్ ఇచ్చారో, అవన్నీ కరెక్టు కాదనే విషయాన్ని మేమంతా ఏకగ్రీవంగా చెబుతున్నాం. అవన్నీ కరెక్టు కాదు. వాటినన్నింటిని వెరిఫై చేయమని మీరు కూడా ఇప్పడు మినిస్టర్‌గారికి చెప్పారు. సెషన్‌కు సెషన్‌కు, లేకుంటే రోజు రోజుకు ఫిగర్స్ మారవు. ఇష్టానుసారంగా ఫిగర్స్ మారుస్తున్నారు. వేకెన్సీ విషయంలో కూడా వారు చెప్పింది కరెక్టుకాదు. వాస్తవంగా చెప్పినదానికంటే ఇంకా చాలా వేకెన్సీలున్నాయి. ఇప్పడే అక్బరుద్దీన్ ఓవైసీగారు చాలా డీటైల్స్ ఇచ్చారు. మాదగ్గర కూడా సమాచారం వుంది. కనీసం మీరు ఈ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేయమని చెప్పండి. ఈ ప్రశ్నను ధరోగా ప్రిపేర్ అయి రమ్మని మంత్రిగారికి చెప్పండి. డిస్‌కషన్ చేద్దాం. అలాగాకుంటే, ఇది ఒక ఆనవాయితీగా అయితే, ఇది కరెక్టుకాదు. అందుకనే ఈ ప్రశ్నను మీరు పోస్ట్‌పోన్ చేసి, మళ్లీ ఇంకోరోజుకు రీ పోస్ట్ చేయండి, అప్పడు మనం డిస్‌కస్ చేద్దాం.

MR.DEPUTY SPEAKER: Any subject discussed here becomes the property of the House. Definitely, we will have it examined in detail and I have already instructed the Minister to have it examined with his officials and place it on the Table of the House.

Definitely, we can come back in another form, may be a short discussion after taking the consent of the Hon'ble Speaker. But now I think, lot of time has been spent on this question. I don't think it is appropriate to have the question postponed again. We have discussed in detail. Please come in another form. I will definitely allow that. Definitely, I can allow that. I don't think the question should be postponed at this time after spending almost 30 minutes or 45 minutes. Yes. Chandrababu Naidu garu,

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మిమ్మల్ని మేము రిక్వెస్ట్ చేసేదేమిటంటే, ప్రశ్నను పోస్ట్‌పోన్ అయినా చేయండి. లేదా అరగంట డిస్కషన్‌కైనా ప్రశ్నను పోస్ట్ చేయండి. ఎందుకంటే, అన్ని ప్రతిపక్షపార్టీలన్నీ, స భలో వున్నటువంటి సభ్యులందరూ కూడా, ఎదురు చూస్తున్నారు. చాలా ఇంపార్టెంట్ ప్రశ్న ఇది. కాబట్టి పోస్ట్ పోన్ చేసి ఇంకోసారి డిస్కషన్‌కు పోస్ట్ చేయమని మేము కోరుతున్నాం.

MR.DEPUTY SPEAKER: Yes, Minister garu.

శ్రీ దానం నాగేందర్: సార్, నేను చెప్పినదాంట్లో రెండు విషయాలున్నాయి. ఒకటి ఏమిటంటే, గౌరవ సభ్యులు, శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ గారు అడిగిన ప్రశ్నకు నేను సమాధానం చెప్పడం జరిగింది. లాస్ట్ టైమ్‌కు ఇప్ప టికి సాధారణంగా నేను చెప్పినటువంటి ఫిగర్స్‌లో తేడా వుండొచ్చు. ఫిగర్స్ ప్రింటింగ్‌లో ఏమైనా తప్పులు దొర్లి వుండొచ్చు. నేను దాన్ని కరెక్టు చేసుకుని తెలియజేస్తానని చెప్పాను.

(అంతరాయం)

No. Listen to me. If the figures are wrongly printed, it will be corrected. అదేవిధంగా, ఇప్పుడు ప్రతిపక్షనాయకుడైన చంద్రబాబునాయుడు గారు చెబుతున్నారు సార్. వారికి చెప్పేదేమిటంటే, మీరు ఒకసారి ఆలోచన చేయండి. మీ హయాంలో వైద్య, ఆరోగ్య శాఖకు ఎంత డబ్బు కేటాయించారు ? Then the Department was totally neglected Sir. మీరు అధికారంలో వున్నప్పుడు వైద్య, ఆరోగ్య శాఖకు ఎంత డబ్బు కేటాయించారు, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎంత డబ్బు ఈ శాఖకు కేటా యించారు ఒకసారి చూడండి సార్. అలాగాకుండా ఏదో మాపైన నిందలు వేయాలని, విమర్శించాలనే ఆలోచన వారికి వుంటే, దానికి మేమేమి చేయలేం. We will be helpless Sir.

(అంతరాయం)

ప్రత్యేకంగా మేము ఇచ్చినటువంటి ఫిగర్స్‌లో తప్పులుంటే చెప్పమని చెప్పండి సార్. దాన్ని మేము సరి దిద్దుకుంటాం. అంతేగాని, ఉద్దేశమే తప్పుడు ఉద్దేశముండి, ప్రభుత్వాన్ని ఏదో విమర్శించాలనేటటువంటి ఆలో చన వుంటే, దానికి మేమేమి చేయలేం. పడుకున్న వారి ని నిద్రలేపవచ్చు గానీ, పడుకున్నటు యాక్టింగ్ చేసేవా రిని ఎవరు లేపగల్గుతారు సార్.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: చిరంజీవి గారు,

శ్రీ కె.చిరంజీవి (తిరుపతి): అధ్యక్షా, నిజంగా ఇది చాలా, చాలా ప్రాధాన్యతను సంతరించుకున్నటు వంటి విషయమనే విషయాన్ని వారు గ్రహించాలి. ఎందుకంటే, ఈరోజున ఆరోగ్యం అనేది ఎంతకంతకు క్షీణించిపోతుందంటే, అది అంతా ఇంతా కాదు. దానికి కేవలం ప్రాపర్‌గా నిఘా లేకపోవడం, వారు తీసుకోవాల్సి

నటువంటి జాగ్రత్తలు కానివ్వండి, లోపాలు కానివ్వండి సరిదిద్దడం కాదు కావల్సింది. దయచేసి ఈ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేసి, ఖచ్చితంగా దీన్ని డిస్కషన్‌కు రీ పోస్ట్ చేయాలి. ఎందుకంటే నిన్నా, మొన్న, అప్పుడే పుట్టిన ఒక పసి గుడ్డుని కుక్కలు తీసుకెళ్లిపోతున్నటువంటి పరిస్థితులు ఈరోజున రాష్ట్రంలోని ఆసుపత్రుల్లో వున్నాయంటే, ఇంతకంటే దౌర్భాగ్యం ఇంకొకటి లేదు. అధ్యక్షా, ఇది నిజంగానే ఇర్రెస్పాన్సిబిలిటీ. అది ఎవరు, ఏ శాఖ, ఏ అధి కారి, ఏ మంత్రి అనే విషయాలు కాదు గానీ, ఈ విషయంలో మాత్రం, వారు బాధ్యత వహించి ఖచ్చితంగా ఈ ప్రశ్నను డిస్కషన్‌కు పోస్ట్ చేయాలి. ప్రజలకు మనం బాధ్యత వహించాలి. ప్రజల యొక్క ఆరోగ్య విషయంలో మనం ఎంతైనా సరే బాధ్యతాయుతంగా మెలగాలని నేను ఈ సందర్భంగా మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తు న్నాను. దయచేసి ప్రశ్నను పోస్ట్‌పోన్ చేయండి.

MR.DEPUTY SPEAKER: Yes, I think going by the mood of the House, we will postpone the question on this particular aspect. I assure the House.

SRI AKBARUDDIN OWAISI: I am sending the details Sir.

MR.DEPUTY SPEAKER: You can send it across. I will assure the House that if the figures are not represented properly, we will certainly take action against the concerned.

Now, we will go on to the next question. Question No. 99 (1419), Minister for Municipal Administration & Urban Development.

## మునిసిపాలిటీల అభివృద్ధి ప్రాజెక్టు

ప్రశ్న నెం. 99 (1419)

శ్రీ రౌతు సూర్యప్రకాషరావు(రాజమండ్రి సిటీ) – గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృ ద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ప్రపంచ బ్యాంకు నిధులతో ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల అభివృద్ధి ప్రాజెక్టు (ఎపిఎండిపి) ను ఎప్ప టిలోగా పూర్తి చేయడమవుతుంది;

ఆ) సదరు ప్రాజెక్టు నిమిత్తం ప్రపంచ బ్యాంకు సమకూర్చే రుణ మొత్తమెంత;

ఇ) సదరు ప్రాజెక్టు క్రింద చేపట్టబోయే పనుల వివరాలు ఏమిటి?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారి సమాధానం (శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి):**

అ) ప్రాజెక్టు ఒప్పందం 22 జనవరి 2010 తేదీన పూర్తయింది. ఈ ప్రాజెక్టు అమలు కాలం 2010 జనవరి నుంచి 2015 జూలై వరకు ఉంటుంది.

ఆ) ప్రపంచ బ్యాంకు 300 మిలియన్ యు.ఎస్. డాలర్ల (రూ.1432 కోట్లు) రుణాన్ని సమకూర్చింది.

ఇ) పట్టణ సర్వీసులను అభివృద్ధి చేయడానికి డిమాండు డ్రైవన్ పద్ధతిలో ఈ క్రింది పనులను ఎంపిక చేయడమైంది.

1. సమగ్ర త్రాగునీటి సరఫరా పథకాలు
2. స్ట్రార్మ వాటర్ డ్రైనేజి పథకాలు

3. ఎక్కడైతే యుఎల్‌బిలు 1 రోజుకి తలసరి 135 లీటర్ల సామర్థ్యాన్ని సాధిస్తుందో అక్కడ భూగర్భ మురుగునీటి పారుదల పథకాలు.
4. సాలిడ్ వేస్ట్ మేనేజిమెంటు పథకాలు
5. రోడ్డు ప్రాజెక్టులు
6. వీధి దీపాల ప్రాజెక్టులు

పైన తెలిపిన మౌలిక సదుపాయాల పనులకు తోడుగా రాష్ట్ర స్థాయిలోను, అదే విధంగా యుఎల్‌బి స్థాయిలోను సామర్థ్య పెంపు కార్యక్రమాలు (అనేక రంగాలలో యుఎల్‌బి సిబ్బందికి శిక్షణ) చేపట్టడం జరుగుతూ వుంటుంది.

ఉ.11.50

శ్రీ రౌతు సూర్య ప్రకాశ రావు : అధ్యక్షా, చాలా మునిసిపాలిటీలు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో వుంటే దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ప్రభుత్వపరంగా జీతాలు ఇచ్చే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందు వల్ల మునిసిపాలిటీలలో స్కావెంజర్లు కూడా ఈ రోజు జీతాలు తీసుకోగలుగుతున్నారు. రాష్ట్రంలోని వివిధ మునిసిపాలిటీలలో ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టుల కింద వివిధ పనులను పరిష్కారానికి తీసుకురావడానికి కృషి చేసినందుకు గౌరవ మంత్రి గారిని ఈ సభ ద్వారా అభినందిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు కింద ఎన్ని మునిసిపాలిటీలను ఇంత వరకూ ఎంపిక చేశారు?

అలాగే రాజమండ్రి పట్టణంలో బ్రిటిష్ వారి కాలంలో వేసిన పైపు లైన్లు చాలా వరకూ పని చేయక చాలా ఇబ్బందిగా వుంది అధ్యక్షా. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు రాజమండ్రి పట్టణం వచ్చినపుడు గోదావరీ పరీవాహక ప్రాంతంలో ఉన్న రాజమండ్రి పట్టణానికి 24 గంటలూ మంచి నీటి సరఫరా చేస్తామని అనౌన్సు చేసి, రూ.50 లక్షలు తక్షణమే శాంక్షను చేశారు అధ్యక్షా. కాబట్టి ఇప్పుడున్న ప్రాజెక్టులో దీనిని ఇన్ క్లూడ్ చేస్తారా అని అడుగుతున్నాను.

అలాగే చాలా మునిసిపాలిటీల ఆర్థిక పరిస్థితి బాగా లేదు. అయితే ఈ ప్రాజెక్టులో మంత్రి గారు అనౌన్సు చేసిన గైడ్‌లైన్సు ప్రకారం కొత్త మునిసిపాలిటీలకు ఇటు వరల్డు బ్యాంకు ఇచ్చే నిధులు, అటు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో బాటు ఆ మునిసిపాలిటీలకు ఏవైనా ప్రాజెక్టులు శాంక్షను చేసినపుడు కంట్రిబ్యూషన్ కట్టాల్సిన పరిస్థితి ఉంది. అయితే ఆర్థిక పరిస్థితి బాగోలేని మునిసిపాలిటీలకు ప్రాజెక్టులు శాంక్షను చేసి, వాటికి ఆర్థిక పరమైన ఎంగ్జంప్షను ఏమైనా ఇస్తారా?

అలాగే కాకినాడ, రాజమండ్రిల మధ్య 4 లేన్ల రోడ్డును ఈ ప్రాజెక్టు ద్వారా విస్తరణ చేస్తారని ప్రకటన పత్రికా ముఖంగా చూశాము. మరి ఎప్పటిలోగా ఈ ప్రాజెక్టు ద్వారా టేకప్ చేస్తారని అడుగుతున్నాను.

అదే విధంగా మంచినీటికి సంబంధించిన విషయంలో మనం ఇక్కడ భోలక్ పూర్ సంఘటన చూశాము. అలాగే రాజమండ్రీ దగ్గర నదీ పరీవాహక ప్రాంతంలో డ్రైనేజీ కాలవల నుంచి వచ్చే నీరు నదిలోను, చెరువుల్లోనూ కలిసి చాలా ప్రాంతాలలో ఇబ్బందిగా వుంది. మా ప్రాంతంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ఇటు

వంటి నీరు, ఫ్యాక్టరీల నుంచి వచ్చే నీరు కలుస్తున్నందువల్ల  నీటిని ఈ ప్రాజెక్టు ద్వారా మంత్రి గారు స్టార్మ్ వాటర్ డ్రైనేజీ స్కీము కింద టేకప్ చేస్తామని చెప్పారు.

అలాగే వీధి దీపాలు గురించి – తక్కువ కన్సంప్షన్‌తో ఎక్కువ వెలుగునిచ్చే ఎల్ఇడి లైటింగ్ విధానాన్ని టేకప్ చేసి, దీనిలో ఇన్‌క్లూడ్ చేస్తారా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

అధ్యక్షా, చివరగా పారిశుధ్యం.  మనం చూస్తున్నాం, ఏ పూరు వెళ్లినా సరే  ఊరి చివర్లో  సాలిడ్ వేస్టు నంతా తీసుకు వచ్చి డంపింగ్ చేయడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయి.  అందువల్ల మంత్రి గారు సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంటు ప్రాజెక్టు  ద్వారా పవర్ ప్రాజెక్టును ఈ స్కీము ద్వారా టేకప్ చేస్తారా అని తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి :  అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన వాటికి నేను సమాధానం చెప్పడం జరిగింది.  ఈ ఎపిఎండిపి కింద ఏఏ కార్యక్రమాలు తీసుకుంటారు అని అడిగితే మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో ఉన్న 6 అంశాలలో స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు చేయడం కూడా వుందని మనవి చేస్తున్నాను. అయితే అధ్యక్షా, ఈ రోజు పట్టణ ప్రాంతాలలోని మౌలిక సమస్యల్లో ప్రధానమైనది త్రాగునీటి సమస్య.  ఈ త్రాగు నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి ఆలోచన. అందువల్లనే 96 మునిసిపాలిటీలలో 96 డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టులను తీసుకోవడం జరిగింది.  ఈ ప్రాజెక్టులు 2010 జూన్ నాటికి కొన్ని, డిసెంబరు నాటికి కొన్ని పూర్తి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇటీవల సమీక్ష చేసి, అధికారులకు స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

వారు కాంట్రిబ్యూషన్ గురించి అడిగేరు. గతంలో ఉన్న నారమ్సు ప్రకారం  కేంద్రం నుంచి జెఎన్ఎన్ యుఆర్ఎం కింద వున్నది 80 శాతం కేంద్ర ప్రభుత్వం, 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం, 10 శాతం యుఎల్‌బి షేరు కట్టాల్సివుంటుంది అధ్యక్షా.   అయితే మునిసిపాలిటీల ఆర్థిక పరిస్థితి బాగా లేదని, యుఎల్‌బి షేర్‌గా ఆ 10 శాతం కూడా కట్టలేరని,  గౌరవ ముఖ్యమంత్రి గారు సమీక్ష చేసి, ఆ 10 శాతం కూడా రాష్ట్ర ప్రభుత్వమే కట్టేలా నిర్ణయం తీసుకుని, నిధులు కూడా ఇటీవల విడుదల చేయడం జరిగింది.  కాబట్టి ఈ రోజు యుఎల్‌బిలో ఎలాంటి ఆర్థిక భారం లేదు.  మొత్తం  20 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది.  80 శాతం కేంద్ర ప్రభుత్వం భరి స్తుంది.

అలాగే ఈ ఎపిఎండి ప్రాజెక్టుకు సంబంధించి ముందే చెప్పాను.  జీవోఆర్‌టి నెం.1222, ఎంఎ, తేది 27-8-2009 విడుదల చేయడం జరిగింది.  ఇందులో 13 మునిసిపాలిటీలలో మంచి నీటి స్కీమ్సు, ఒక అండర్ డ్రైనేజి స్కీము తీసుకోవాలని  గతంలో రాజశేఖర రెడ్డి గారు ఉన్నపుడే 13 స్కీమ్సు కొరకు జీవో విడు దల చేయడం జరిగింది.  ఎపిఎండిపిలో వీటిని తీసుకోడానికి మా శాఖ అధికారులు ప్రాసెస్ ప్రారంభించారు. ఈ ఎపిఎండిపి రూ.1670 కోట్ల ప్రాజెక్టు.  350 యుఎస్ మిలియన్ డాలర్లు ఉంటుంది.  దీనిలో 300 యుఎస్ మిలియన్ డాలర్లు అంటే రూ.1432 కోట్లు వరల్డు బ్యాంకు ఇస్తుంది.  మొత్తం యుఎల్‌బి షేర్లు, రాష్ట్ర ప్రభుత్వం అన్నీ కలిపి  రూ.1670 కోట్లు అధ్యక్షా.  దీనిలో ఈ 13 ప్రాజెక్టులకు కావలసిన ప్రాసెస్ అంతా జరుగుతుంది. ఇందులో ఏమైనా నిధులు మిగులు వచ్చినపుడు ఇతర ప్రాంతాలకు చేయడానికి ఇప్పటికే రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో సైంటిఫిక్‌గా సర్వే చేసి, ఎక్కడెక్కడ త్రాగు నీటి సమస్య ఎక్కువగా వున్నదీ అనేది రిపోర్టు రాష్ట్ర

ప్రభుత్వం వద్ద ఉంది. వీటన్నింటినీ దృష్టిలో వుంచుకుని ఎపిఎండి ప్రాజెక్టును ముఖ్యంగా త్రాగు నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేయడం కోసం ఉపయోగపడేట్లుగా చేయడం జరుగుతుంది అధ్యక్షా.

సభ్యులు ప్రత్యేకించి రాజమండ్రి గురించి ప్రస్తావించారు. గోదావరీ పరీవాహక ప్రాంతమైన రాజ మండ్రిలో త్రాగునీటి సమస్య ఉందంటున్నారు. గతంలో నేను రాజమండ్రీ వెళ్లినపుడు వారు, వారి మేయరు గారు నాకు రిప్రజెంట్ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారికి కూడా రిప్రజెంట్ చేశారు. ఇది ప్రభుత్వ పరిశీల నలో వుంది. మరి దీనిని ఈ ప్రాజెక్టులో తీసుకుంటామో, లేక కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రాజెక్టులో తీసుకుంటామో ఇంకా మేము ఇతమిద్ధంగా నిర్ణయం తీసుకోలేదు. వాళ్లు రిప్రజెంట్ చేసిన దానిని పూర్తిగా అధ్యయనం చేయడం జరుగుతుంది. ఏ విధంగానైనా సరే రాజమండ్రీ కార్పొరేషనులో శాశ్వతంగా త్రాగునీటి సమస్య పరి ష్కారానికి నిధులు సమకూర్చడం జరుగుతుంది.

శ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్): సార్, గతంలో కూడా ముఖ్యమంత్రి గారు 24/7 ప్రామిస్ చేశారు. కరీంనగరులో ఈ ఎపిఎండిపి కింద దీనిని టేకప్ చేస్తారా? ఎందుకంటే నాన్‌ప్లాన్ గ్రాంట్సు గవర్న మెంటు ఇవ్వడం లేదు. ఈ ప్రాజెక్టు మీద అందరూ ఆశ పెట్టుకున్నారు కాబట్టి అన్ని కార్పొరేషన్సులో దీనిని అమలు చేయాలి. కొన్ని కార్పొరేషన్సే అని మంత్రి గారు చెప్పారు. ముఖ్యంగా మా కరీంనగర్ కార్పొరేషనులో వాటర్ స్కేర్‌సిటీ చాలా వుంది. దయచేసి కరీంనగరు కార్పొరేషనులో ఈ ప్రాజెక్టును ఇంప్లిమెంటు చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఎస్. మంత్రి గారు నోట్ చేసుకున్నారు.

ప్రశ్న నెం.100(1481)

MR. DEPUTY SPEAKER: Q.No.100(1481) is postponed.

మ.12.00

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

### విజయవాడలోని రాజరాజేశ్వరి పేట, సింగ్ నగర్ మధ్య బుడమేరు పై వంతెన నిర్మాణం

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 100-ఎ(1528 -ఇ)

శ్రీ మల్లాది విష్ణు (విజయవాడ సెంట్రల్)- గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) విజయవాడలో రాజ రాజేశ్వరిపేట – సింగ్ నగర్ మధ్యలో బుడ్మేరు నదిపై వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు వున్నాయా;
ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి):**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మల్లాది విష్ణు : స్పీకర్ సార్, రాజ రాజేశ్వరీ పేట – సింగ్ నగర్ కు సంబంధించి ఈ రెండు ప్రాంతాలనూ కలిపే చోటు విజయవాడ నగర పాలక సంస్థలో వున్నటువంటి ప్రాంతం యిది. ఇది లోతట్టు ప్రాంతం. ఈ బుడమేరు వచ్చినప్పుడల్లా దాదాపు 50 వేల మంది ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ వంతెనకు సంబంధించి ప్రపోజల్ ఎప్పటినుంచో వుందండి. మంత్రి గారు ఈ విషయమై సానుకూలంగా స్పందించి ఆ వంతెనను శాంక్షన్ చేయించాలని , ఆ ప్రాంత ప్రజలందరికీ ఇబ్బంది లేకుండా చూడాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, వాస్తవానికి విజయవాడ నగరంలో వున్నటువంటి న్యూ రాజ రాజేశ్వరిపేట – సింగ్ నగర్ మధ్య వున్నటువంటి విషయం అధ్యక్షా యిది. బుడమేరు ఈ రెండు ప్రాంతాల మధ్య నుంచి పోతూవుంది. ఈ బుడమేరు అన్నది పూర్తిగా ఇరిగేషన్ శాఖకు సంబంధించిన కెనాల్ అండీ. సభ్యులు యిక్కడ వంతెన కావాలని అంటున్నారు. ఈ బుడమేరు వద్ద వంతెన ఇరిగేషన్ శాఖ సమన్వయంతో ప్రస్తావించవలసిన విషయం . కాని గౌరవ సభ్యులు మునిసిపలు శాఖను అడిగారు కాబట్టి, ప్రస్తుతం ఈ విషయమై మా శాఖలో ఎటువంటి ప్రతిపాదనా లేదని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా విజయవాడ నగర పౌరుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, నేను సంబంధిత ఇరిగేషన్ శాఖ మంత్రి గారితో మాట్లాడి, అక్కడ బ్రిడ్జి నిర్మించేందుకుగాను తీసుకోవలసిన చర్యలు ఏముంటాయో తెలుసుకుని, ఇరిగేషన్ శాఖ అధికారులతోనూ మాట్లాడి గౌరవ సభ్యులకు మిగిలిన సమాచారాన్ని అందజేస్తాను.

## అనర్హులైన ఎస్.సి. లకు భూమి పంపిణీ

స్వల్పవ్యవధిప్రశ్న నెం.100–బి(1527–ఎం.)

SRI JULAKANTI RANGA REDDY - Will the Minister for Revenue, Relief & Rehabilitation be pleased to state:

a) whether it is a fact that a study group of the Planning Commission has revealed that more than 90% of the land distributed to ineligible SCs;
b) whether any enquiry was conducted into this matter and guilty punished;
c) if not, whether the same will be got done at least now?

**MINISTER FOR REVENUE, (SRI DHARMANA PRASADA RAO):**

a) No such cases reported.
b) Does not arise.
c) Does not arise.

శ్రీ జూలకంటి రంగా రెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్రంలో ఈ భూ సంస్కరణల చట్టం ప్రక్రియ అపఖ్యాతి పాలైనట్లుగా ప్లానింగ్ కమీషన్ కూడా స్పష్టంగా తెలియజేయడం జరిగింది. నూటికి 97 శాతం మీరు పంపిణీ

చేసిన భూములు దళితులకు అనర్హులకే ఎక్కువగా యిచ్చారు. కేవలం 3 శాతం మాత్రమే అర్హులైన వారికి యివ్వడం జరిగింది. ప్లానింగ్ కమీషన్ వారు మన రాష్ట్రంలో నల్గొండ,ప్రకాశం జిల్లాలు రెండింటినీ సర్వే చేశారు. స్టడీ చేయడం జరిగింది. వాళ్లు 90 శాతం అక్రమాలు జరుగుతున్నాయని, అనర్హులకు ఈ భూములు పోతున్నాయని, అసలైన అర్హులైన పేదలకు , దళితులకు ఈ భూములు అందడం లేదని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. ఆ యిచ్చేటువంటి భూములు కూడా వ్యవసాయానికి పనికి వచ్చే భూములు కాకుండా వున్నాయి. ఆ భూములలో నీటి సౌకర్యం, కరెంటు సౌకర్యం లేవు. అటువంటి బీడు భూములవి. ఆ భూములలో రాళ్లు,రప్పలు,చెట్లు, గుట్టలు,తుప్పలు వున్నటువంటి భూములవి. దానితో వారు అక్కడ వ్యవసాయం చేసుకోలేకపోతున్నారు. పేదలు, అర్హులైన వారికి ఆ భూములు చెఅ ందకుండా అనర్హులైన వారికి పెద్ద వారికి ఆ భూములను కట్టబెట్టడం జరుగుతోంది. ఈ విషయాన్ని మీరు నియమించిన కమిషన్సు, కమిటీలు ప్రత్యేకంగా అనేక జిల్లాలు, మండలాలు , ప్రాంతాలు సర్వే చేసి యిచ్చిన నివేదికలే ఈ విషయాలను వెల్లడిస్తున్నాయి.

కాబట్టి కనీసం యిప్పటికైనా, పేదలు, దళితులు అయిన ప్రజలకు చెందవలసిన ఈ ప్రభుత్వ భూములను , మిగులు భూములను అర్హులైన వారికి అందించే విధంగా చేస్తారా లేదా? అలాగే అందించడమే కాకుండా ఆ భూములలో వ్యవసాయం చేసుకునే విధంగా వసతులు కల్పిస్తారా లేదా? ప్రభుత్వం అటువంటి సహకారం వారికి కల్పిస్తుందా లేదా? ఈ విషయాలను తెలియజేయవలసిందిగా తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద్ రావు : అధ్యక్షా, అగ్రికల్చర్ ల్యాండు సీలింగు యాక్టు 14 లో disposal of land vested with the Government క్లియర్‌గా వుంది. 50 శాతం తప్పనిసరిగా ఎస్.సి, ఎస్.టి లకు భూమిని యివ్వాలి. సరెండర్ చేసి ప్రభుత్వానికి దఖలు పడిన భూములు ఏవైతే వున్నాయో వాటిలో రెండూ బై మూడు వంతు యివ్వాలి. మిగతా దానిలో టూ థర్డ్స్ బి.సి లకు యివ్వవలసి వుంటుంది. ఈ యివ్వడంలో కూడా ఏ విధంగా యివ్వాలన్న విషయమై కేటగారికల్ , ఏ ఏ పర్పస్ యివ్వాలన్న విషయాలు చాలా క్లియర్‌గా మనం తీసుకు వచ్చిన చట్టంలో చెప్పడం జరిగింది.

రాష్ట్రంలో దీనిని డిస్ట్రిబ్యూషన్ చేయడంలో ఒక గ్రామంలో ల్యాండ్ సీలింగ్ ఎక్సెస్ వస్తే , ఆ గ్రామంలో ఎలిజిబుల్ బెనిఫిషరీస్ యొక్క జాబితా తయారు చేయడం జరుగుతుంది కింది స్థాయి రెవిన్యూ అధికారులద్వారా. దానిని గ్రామ పంచాయతీ అప్రూవ్ చేస్తుంది. ఆ జాబితాలో వున్నటువంటి వారికి నేను యిప్పుడు చెప్పిన ప్రొపోర్షన్‌లో భూమి పంపిణీ చేయడానికి అసెంబ్లీ స్థాయిలో ఒక కమిటీ వుంటుంది. దానికి ఒక ఎమ్మెల్యే అధ్యక్షత వహిస్తారు. ఆల్ పొలిటికల్ పార్టీల రిప్రెజెంటేటివ్స్ వుంటారు. ఎమ్మెల్యే అంటే, కాంగ్రెసు పార్టీకి చెందిన వారు కావచ్చు. ఇతర పార్టీలకు చెందిన వారు కావచ్చు. ఎప్పుడు ఈ రాష్ట్రంలో భూ పంపిణీ చేసినా యిదే పద్ధతిలో చేయడం జరుగుతోంది.

ఆ విధంగా పంపిణీ చేసినటువంటి భూమి చూసినట్లైతే, మన రాష్ట్రంలో ల్యాండ్ సీలింగ్ యాక్టు ద్వారా , ఎగ్జిస్టింగ్ ల్యాండ్ సర్‌ప్లస్ ల్యాండు డిస్ట్రిబ్యూట్ చేసినప్పుడు ఇప్పటి వరకూ 5 లక్షల 93 వేల ఎకరాలు అగ్రికల్చర్ పర్పస్‌కు యివ్వడం జరిగింది. మొత్తం బెనిఫిషరీస్ 4 లక్షల 76 వేల 699 మంది వున్నారు. దీనిలో ఎస్.టి. బెనిఫిషరీస్ 2 లక్షల 35 వేల 162 మంది వున్నారు. అలాగే ఎస్.సి. బెనిఫిషరీస్ 2 లక్షల 2 వేల 376

మంది వున్నారు. ఈ రోజు 90 శాతం మంది ఇనెలిజిబుల్ అంటున్నారు. అది కరెక్టుకాదు. ప్లానింగ్ కమిషన్ కూడా అలాంటి అబ్జర్వేషన్ ఏదీ ప్రభుత్వానికి తెలియజేయలేదు. ఈ రోజు సిస్టెమెటిక్‌గా చేయడం జరుగుతోంది. ఇదేదో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాబితాను అప్రూవ్ చేసే పద్ధతి కాదు. అనేక పార్టీలు, అనేక మంది రిప్రెజెంటేటివ్‌లు ,అనేక స్థాయిలలో ఇన్వాల్వ్ అయిచేసేటువంటి ప్రక్రియ యిది. ల్యాండ్ సీలింగ్ సర్‌ప్లస్ కింద పంపిణీ చేసింది యిది. గవర్నమెంట్ ల్యాండు పంపిణీ చేసింది కూడా హ్యూజ్ ఎక్స్‌టెంట్ ఈ దేశంలో ఆంధ్ర ప్రదేశ్ పంపిణీ చేసింది. దేశంలో ఎక్కడా కూడా యింత భూమి పంపిణీ చేసిన రాష్ట్రం లేదు. ఆంధ్ర ప్రదేశ్ ఒకటే ఇంత భూమి పంపిణీ చేసింది. ఇది ఇందులో ఛాంపియన్. భూమి పనికి రాకుండా వుంది అంటున్నారు. వ్యవసాయ భూమి అన్నది ఎస్.సి లది కాని, ఎస్.టి లది కాని, మామూలు రైతులది కాని ఎప్పటికప్పుడు భూమిని బాగు చేసే కార్యక్రమం జరుగుతూ వుండాలి. ఈ ఎస్.సి, ఎస్.టి, బి.సి లు కొంచెం ఆర్థికంగా బలహీనులు కనుక గడచిన కొన్ని దశాబ్దాల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఏదో ఒక ప్రోగ్రాం కింద వారికి సపోర్టు యిచ్చే విధంగా కార్యక్రమం చేయడం జరుగుతున్నది. మండల స్థాయిలో కొన్ని గ్రామాల్లో రకరకాల పద్ధతులలో కార్యక్రమాల కింద చేయడం జరుగుతున్నది. ఎన్.ఆర్.ఇ.జి కింద యిప్పుడు మనం చేస్తున్నాము. అంతకు ముందు ఒక ప్రోగ్రాం వుండేది. కాంప్రెహెన్సివ్ ల్యాండ్ డెవెలప్ మెంట్ కార్యక్రమం వుండేది. అంతకు ముందు ఎ.ఎస్. అని ఒక కార్యక్రమం వుండేది. ప్రతి సారీ ఏదో ఒక కార్యక్రమం కింద ట్రైబల్ ల్యాండ్సును ఐటిడిఎ.లు, యిక్కడైతే ఇతర డిపార్ట్‌మెంట్స్ టేకప్ చేసి కార్యక్రమాన్ని చేస్తున్నాయి. ఇది కంటిన్యూస్‌గా సాగాల్సిన కార్యక్రమం .

ఈ రాష్ట్రంలో ల్యాండు ఇష్యూ చేయడంలో ఇతరులందరికీ మనం,మనం అనుసరించిన పద్ధతులూ ఆదర్శం . ఏ ప్రభుత్వం వచ్చినా, నాలుగు ఫేజులలో పంపిణీ చేసిన భూమి కూడా మనదే హైయ్యెస్ట్ రికార్డు. దానికి కూడా మనం ఏం పెట్టాము. ఒకసారి అప్రూవ్ చేసిన జాబితా, ఎసైన్‌మెంట్ కమిటీ ఎమ్మెల్యే స్థాయిలో అప్రూవ్ చేసినటువంటి జాబితా ఏదైతే వుందోఅది , పంపిణీకి ముందుగానే చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ ఎడ్మినిస్ట్రేషన్ వెబ్ సైట్‌లో పెట్టవలసిందిగా చెప్పాము. అందుచేత ల్యాండు పంపిణీ చేసే ముం దే ఎవరు వస్తారు, అతని సర్వే నెంబరు ఏమిటి, అతని అడ్రెస్ ఏమిటి, ఎంత ఎక్స్‌టెంట్, ఏ కేటగిరీ కిందకు వచ్చింది అన్న వివరాలన్నీ కూడా రాష్ట్రం అంతటికీ తెలిసేటట్లుగా వెబ్ సైట్‌లో పెట్టడం వంటి పారదర్శకమైన పద్ధతి ఒకటి వచ్చింది.

కాబట్టి ఇది ఆక్షేపణీయమైనటువంటిది కాదు. స్పెసిఫిక్ ఇన్సిడెంట్స్ ఎక్కడైనా సరే జరిగితే , అవి ఏ పార్టీకి గాని, సభ్యులకు గాని జరిగితే తప్పకుండా, ఎవరైనా ఎక్కడైనా తప్పు చేసి వుండవచ్చు. రంగా రెడ్డి లాంటి వారే తప్పు చేసి వుండవచ్చు. ఆయన నల్గొండలో ఎవరికో యిచ్చిన కార్యక్రమం కావచ్చు. తర్వాత అతనికి ఎలిజిబిలిటీ లేదని అతనికే తెలిసి వుండవచ్చు. ప్రభుత్వం అయితే డైరెక్టుగా ఇన్వాల్వ్ అయి భూమి పంపిణీ చేసే కార్యక్రమం టేకప్ చేయదు. ఎవరైనా మెంబర్సు ఎక్కడైనా తప్పు చేసి వుంటే చేసి వుండాలి. అలాంటి కేసులు ఎక్క.డైనా మీ దృష్టికి వచ్చివుంటే మాకు తెలియజేస్తే వాటిని మనం రెక్టిఫై చేద్దాము. దానిక ఒక మార్గం వుంది. చట్టంలో ఇనెలిజిబుల్ ల్యాండ్ సీలింగ్ సర్‌ప్లస్ గాని లోనీ ప్లాన్డ్‌గా తీసుకుని వుంటే ఎప్పుడైనా రెజ్యూమ్ చేసుకునే అవకాశం వుంది.
స్పెసిఫిక్ కేసులుంటే రెజ్యూమ్ చేసే కార్యక్రమం చేద్దాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మినిస్టరు గారు చెప్పినట్లు మీకు స్పెసిఫిక్ కేసులుంటే వారి దృష్టికి తీసుకురండి వారు తప్పకుండా దానిపై తగు యాక్షన్ తీసుకుంటారు.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : సార్, ఇప్పుడు ఎసైన్‌మెంట్ కమిటీ సమావేశాలు జరుగుతున్నాయి. ఆ లిస్టులలో బెనిఫిషరీస్ ఎమ్మెల్యేలు, ఛైర్మన్స్ వుంటారు అది ఒక భాగం . అనేక భూములు పెద్దల చేతులలో వున్నాయి. ఆ భూములను తీసుకునేటువంటి ప్రయత్నం జరగడం లేదు.

తమ ప్రభుత్వం నిర్ణయించినటువంటి కోనేరు రంగా రావు గారి సిఫారసుల మేరకు ఈ రాష్ట్రంలో సుమారుగా 40 లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు రకరకాల పేర్లతో వున్నాయి. వాటిని బయటకు తీసి భూమి లేని పేద వారికి ఎకరమో, రెండెకరాలో యిస్తే , దాని మీద ఆధారపడి ఆ పేద వాడు బ్రతకడాటనికి అవకాశం వుంటుందని ,తమ సీనియర్ నాయకులే రెకమెండేషన్సు చేయడం జరిగింది. ఆ మేరకు భూమిని పంపిణీ చేయడం జరగడం లేదు సార్. పైగా యిప్పుడు ఎసైండ్ ల్యాండ్సును కూడా పరిశ్రమలకు తీసుకోవచ్చునని మనం ఒక చట్టం తీసుకు రావడం జరిగింది. దీని మూలంగా ఎలా జరుగుతోందంటే, గతంలో పోరాడి భూములను పేద వారికి యిప్పిస్తే, ఇప్పుడు వారి నుండి ఆ భూములను లాక్కుని పెద్దవాళ్లకు యిచ్చేటువంటి కార్యక్రమం మొదలవుతున్నది. గౌరవ మంత్రి గారు చెప్పింది ' అరటిపండు ఒలచి నోటిలో పెట్టినట్లు' వుంది. కానీ ప్రాక్టికల్‌గా అలాంటి పరిస్థితి లేదండీ. పేద వారికి అన్యాయం జరుగుతున్నది. ప్రభుత్వ భూములు పేద వారికి అందడం లేదు. అందిన భూములనే లాక్కుని పెద్ద వారికి యిస్తున్నారు. ఇది వాస్తవం . కాబట్టి, నేననేది పేదవారికి రావలసిన ప్రభుత్వ భూములన్నింటినీ కూడా బయటకు తీయండి. వాటన్నింటినీ కూడా పేదలకు పంపిణీ చేస్తారా లేదా తెలియజేయ వలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద్ రావు : సార్, కోనేరు రంగా రావు గారి కమిటీ గురించి చర్చించాలాంటే అది చాలా పెద్ద టాపిక్. ఇలా షార్ట్‌నోటీసు క్వశ్చన్ కాదు. డిబేట్ పెడితే , అవసరమైతే మా నించి కూడా యిస్తాము డిబేట్ టైం వుంటే.

భూమికి సంబంధించి మరిన్ని ప్రొటెక్షన్స్‌ను పూర్ పీపుల్‌కి యివ్వడానికి సలహాలను యివ్వవలసిందిగా కోనేరు రంగా రావు కమిటీని ప్రభుత్వం అపాయింట్ చేసింది. మా సీనియర్ కొలీగ్‌ను పెట్టి, కొంత మంది సభ్యులను , ఇతర మినిస్టరీస్‌ను కూడా దానిలో జోడించి , చక్కటి రిపోర్టును తయారు చేసి ప్రభుత్వానికి యివ్వడం జరిగింది. ఆ రిపోర్టును ఈ ప్రభుత్వం యాక్సెప్ట్ చేసింది. చేసి అవసరమైన చర్యలు తీసుకుంది. ఈ నాలుగు ఫేజ్‌లూ మొన్న మీరు తీసుకుంటే కూడా,గడచిన 5 సంవత్సరాల కాలంలో మా ప్రభుత్వం పెద్ద ఎత్తున మనం సాధించగలిగాము.

మ.12.10

గడచిన 5 సంవత్సరాల కాలంలో మా ప్రభుత్వం 4 ఫేజ్‌లలో చాలా పెద్దయెత్తున, 6,8,000 ఎకరాల భూమిని 4,34,593 మంది బెనిఫిషరీస్‌కు పంపిణీ చేయగలిగాము. ఇది 4 ఫేజ్‌లలో చేశాము. 5వ ఫేజ్‌కు గౌరవ ముఖ్యమంత్రిగారు మొన్ననే ఒక డేట్ ఫిక్స్‌చేశారు. ఏప్రైల్ 14వ తేదీనాడు, అంబేద్కర్ జయంతినాడు ఈ 5వ ఫేజ్ ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించాలని నిర్ణయించాము. రాష్ట్రవ్యాప్తంగా 1,40,000

ఎకరాల భూమి పంపిణీ చేసే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. ఈ దేశంలో, అటు కేంద్రంలోగాని, ఇటు రాష్ట్రాల్లోగాని బీదవారికోసం ఏ చట్టాలు తీసుకువచ్చినా, బీదవాడి భూమికి సంబంధించి ఒక్క కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వాలు ఉన్నప్పుడే చట్టాలు ఉంటాయి, చూసుకోండి. అటు కేంద్రంలోగాని, రాష్ట్రాల్లోగాని కొన్ని ప్రభుత్వాలు వచ్చాయి. భూమికి సంబంధించి, బీదవానికి సంబంధించి ప్రొటెక్షన్ ఇచ్చే చట్టాలు ఒక్కటిగా కూడా రాలేదు. కావాలంటే వారిని చూసుకోమనండి. ఈ యాక్టివిటీలో అందరికంటే కాంగ్రెస్ ముందుంటుంది. మీరెవరైనా సలహాలిస్తే తీసుకుంటాము. మీరందరూ వద్దన్నా మానమని మీకు నేను మనవిచేస్తున్నాను. ఇది మా కార్యక్రమం. So far, we have distributed 56,05,349 acres of land. దేశంలో ఎక్కడా ఇంత పెద్దయెత్తున భూపంపిణీచేసిన రాష్ట్రం ఉండదు. ఇంత యెత్తున పంపిణీ జరిగినప్పుడు చిన్నచిన్న పొరపాట్లు ఎక్కడైనా జరిగి ఉండవచ్చు. జరిగినవి ఏవైనా ఉంటే మనం రెక్టిఫై చేస్తూ ఉండాలి. ఒక ఇన్సిడెంట్ చూపించి, ఒకచోట ఒక ఇన్ఎలిజిబుల్ బెనిఫిషరీకి ల్యాండ్ వెళ్లిపోయింది కాబట్టి ఈ ప్రభుత్వానికి ఉన్న ఉద్దేశ్యం మంచిది కాదని ఎవరైనా గౌరవసభ్యులు అంటే అది కరెక్ట్ కాదు. అటువంటిది ఏమైనా జరిగితే మీరు మా దృష్టికి తీసుకురండి. మేము రెక్టిఫై చేయకపోతే అడగండి. మీరు తీసుకురావాలని మేము కోరుతున్నాము.

అక్బరుద్దీన్‌గారు లాస్ట్ టైమ్‌నుండి చెబుతున్నారు. ల్యాండ్ డిస్ట్రిబ్యూట్ చేసినప్పుడు ముస్లింలకు ప్రపోర్షనేట్‌గా ల్యాండ్ ఇవ్వటంలేదని చెబుతున్నారు. వారు చెప్పింది నేను అంగీకరించటంలేదు. ముస్లిం పాప్యులేషన్ ఎలా ఉందంటే మెజారిటి పాప్యులేషన్ అర్బన్ ఏరియాస్‌లో కాన్సన్‌ట్రేటై ఉన్నది. మనం ఇప్పుడు రూరల్ ఏరియాస్‌లో ల్యాండ్ డిస్ట్రిబ్యూట్ చేయటానికి అవకాశం వచ్చింది. మైనారిటీలు; ముస్లింలుగాని, క్రిస్టియన్‌లుగాని రూరల్ ఏరియాస్‌లో తక్కువగా ఉన్నారు. అటువంటప్పుడు ఆ పర్సంటేజ్ నాకు రావటంలేదు. ఈసారి కూడా స్పెసిఫిక్‌గా మరలా చెప్పాను, ఓరల్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాను. ఎక్కడ ముస్లింలు ఉంటే అక్కడ వారికి తప్పనిసరిగా కొంత పర్సంటేజ్ ఆఫ్ ల్యాండ్ ఇచ్చి తీరాలని చెప్పాను. ముస్లింలపట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ తెలియంది కాదు. అనేక ప్రయత్నాలు చేశాము. అనేక రిజల్ట్స్ ఈ సందర్భంగా మీరు చూశారు. కంటిన్యుయస్‌గా ఎఫర్ట్ చేస్తున్నాము. అత్యంత దయనీయమైన పరిస్థితుల్లో ఉన్న ముస్లింలు ఎవరైతే ఉన్నారో వారి విషయమై కూడా చర్యలు తీసుకోవటం జరుగుతుంది. వీలైనంత ఎక్కువ ఎక్స్‌టెంట్ ఇవ్వటానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

## జీరో అవర్

శ్రీ బల్లి దుర్గాప్రసాద రావు (గూడూరు): అధ్యక్షా, ఇది ముఖ్యమంత్రిగారికి సంబంధించిన సమస్య. పూర్వపు రెవెన్యూ హెడ్‌క్వార్టర్స్‌లో అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ కోర్టు, సెషన్స్ జడ్జ్ కోర్టు పెట్టాలని హైకోర్ట్ చాలాసార్లు రాష్ట్రప్రభుత్వానికి మనవిచేసింది. నెల్లూరు జిల్లాలో ఉన్న రెవెన్యూ హెడ్‌క్వార్టర్స్‌లో తమిళనాడు బోర్డర్‌నుండి గూడురు డివిజన్ హెడ్‌క్వార్టర్ ఉన్నది. అక్కడనుండి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే దాదాపు 120 కిలోమీటర్ల దూరం ఉన్నది. అక్కడి ప్రజలు చాలా రోజులనుండి విజ్ఞప్తిచేస్తున్నారు. హైకోర్ట్ రిజిస్ట్రార్, విజిలెన్స్ మూడుసార్లు రాష్ట్రప్రభుత్వానికి ప్రత్యేకంగా లేఖలు వ్రాయటం జరిగింది. అక్కడ ఎకామడేషన్ లోపం లేదు. అన్ని వసతులు ఉన్నాయి. ప్రభుత్వంనుండి అంగీకారం వస్తే వారు వెంటనే ప్రారంభిస్తామని చెప్పారు. కావున దీనిపై వెంటనే ముఖ్యమంత్రిగారు చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ గల్లా అరుణకుమారి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్‌చేసుకోవటం జరిగింది. వెంటనే దానిని పరిశీలించే నిమిత్తమై సంబంధిత మంత్రిగారికి తెలియచేస్తాను.

శ్రీ ఎస్. దేవయ్య(చొప్పదండి): అధ్యక్షా, ఈ మధ్యన కురిసిన వడగండ్లవానవల్ల, ఈదురుగాలులవల్ల కరీంనగర్ జిల్లాలో పండ్లతోటలు, పంటలు బాగా నష్టపోయారు. చొప్పదండి నియోజకవర్గంలో పండ్లతోటలు నష్టపోవటమేకాకుండా పూర్తిగా గాలికి కొట్టుకుపోయాయి. కనుక వారికి నష్టపరిహారం ప్రభుత్వం తరపునుండి ఇవ్వవలసినదిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ గల్లా అరుణకుమారి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్‌చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి చెప్పి సమాధానం పంపించటం జరుగుతుంది.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి: అధ్యక్షా, కొడంగల్ నియోజకవర్గం, హస్నాబాద్ గ్రామంలో కరంకోట అంజలయ్య అనే వ్యక్తి రాజకీయ కక్షల నేపథ్యంలో ఆ ప్రాంతానికి సంబంధించిన జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్, అతని అనుచరులచేత హత్య గావించబడ్డాడు. దానికి సంబంధించి నిన్న నేను, నాతోపాటు కొద్దిమంది ఎమ్.ఎల్.ఎ.లు రోజు మొత్తం పోలీస్ స్టేషన్ ముందు ధర్నా కూడా చేయటం జరిగింది. ఈ హత్య జరగబోతోందని వారం రోజులకు ముందే స్థానిక ఎస్.ఐ.కు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేయటం జరిగింది. ఈ హత్య జరగబోతోంది, వారికి రక్షణ కల్పించండని నేను వ్యక్తిగతంగా జిల్లా ఎస్.పి.గారిని అడగటం జరిగింది. కాని స్థానికి ఎస్.ఐ.గారు రాజకీయాలను దృష్టిలో పెట్టుకుని, రాజకీయ నేపథ్యంలో ఒక వర్గానికి మద్దతు పలకడంవలన ఆ వర్గానికి సంబంధించినవారు ఈ కరంకోట అంజలయ్యను హత్య చేయటం జరిగింది. నిన్న ధర్నా సందర్భంగా ఎస్.పి.గారు అక్కడకు వస్తే ఎస్.ఐ.ను సస్పెండ్ చేయమని నేను అడిగితే ట్రాన్స్‌ఫర్ చేసే విషయం పరిశీలస్తామని చెప్పారు. కంప్లైంట్ చేసినప్పటికీ చర్యలు తీసుకోనందుకు ఎస్.ఐ.గారిని సస్పెండ్ చేయవలసినదిగా కోరుతున్నాను. మృతుడికి ముగ్గురు పిల్లలు. ఒక కొడుకు, ఇద్దరు బిడ్డలు. కొడుకు ఇంటర్మీడియెట్ చదువుతున్నాడు. పాపలు 8 మరియు 6వ తరగతులు చదువుతున్నారు. హోంమంత్రిగారు మంచి మనసు ఉన్నవారని చాలామంది చెబుతుంటే విన్నాను. దయచేసి హోంమంత్రిగారు మంచి మనసుతో కలెక్టర్‌గారికి ఆదేశాలు ఇచ్చి రెసిడెన్షియల్ స్కూల్‌లో ఈ పిల్లలకు అడ్మిషన్స్ ఇప్పించాలి. ఆ కుటుంబానికి మరో మగదిక్కు లేరు. అదేవిధంగా మృతుడి కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా కూడా ఇప్పించాలని కోరుతున్నాను. ఈ కేసులో 18 మంది మీద ఫిర్యాదులు ఉంటే ముగ్గురు, నలుగురిని కేసులోపెట్టి మిగిలినవారిని తప్పించే ప్రయత్నం జరుగుతోంది. ఈ కేసులో నిజమైన ముద్దాయిలు అందర్నీ శిక్షించే విధంగా, వారిపై కేసులుపెట్టి జైలుకు పంపించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సమాధానం పంపించటం జరుగుతుంది.

శ్రీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి(వనపర్తి): మనుష్యులను చంపుతుంటే మీరు నోట్ చేసుకోవటంతోనే సరిపుచ్చుతారా? తక్షణమే కఠినంగా శిక్షించాలి.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి: అధ్యక్షా, ........................(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Are you serious about it or not?

SRI A. REVANTHREDDY: I am serious.

MR. DEPUTY SPEAKER: Government is absolutely serious about it. When they have noted it down, it means action will be taken.

మ.12.20

*డా.ఎన్.జయప్రకాష్ నారాయణః అధ్యక్షా, ఈ వేళ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో, వివిధ జిల్లాలలో మేం బాగా వెనుకబడ్డామంటే మేం వెనుకబడ్డామనే భావనలు దహించి వేస్తున్నాయి. వివక్షకు గురయ్యామని, ప్రభుత్వ వనరుల కేటాయింపుల్లోనూ, అభివృద్ధి పథకాల అమలులోనూ తమకు దోపిడీ జరిగిందని కానీ, అన్యాయం జరిగిందని కానీ, వెనుకబాటుతనం ఉందని కానీ రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో భావాలు బలంగా వస్తున్నాయి. ఈ సభలో ఉన్న సభ్యులు కానీ, బయట ఉన్న రాజకీయ పక్షాల నాయకులు కానీ, కొన్ని సందర్భాలలో మన మంత్రులు కానీ ఈ మాటలు బాహాటంగా వ్యక్తపరుస్తున్నారు. ఈ నేపథ్యంలో నేను ప్రత్యేకంగా మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నదేమంటే కొన్నేళ్లపాటు ప్రభుత్వం వాస్తవాల్ని ప్రజల ముందు పెట్టటంలో చాలా నిర్లక్ష్యం ప్రదర్శించిన కారణంగా ఈ అపోహలు పెరిగిపోయాయి. వివిధ ప్రాంతాలలో అసమానతలకు కారణం ప్రభుత్వాలే అని ప్రజలు భావిస్తున్నారు. వనరుల కేటాయింపులలో వివక్ష కాని, అన్యాయం కాని, విపరీతంగా దోపిడీ కానీ సాగిపోయింది అని నమ్ముతున్నారు. కాబట్టి ప్రభుత్వాలు వనరుల కేటాయింపుల్లో రాష్ట్ర స్థాయి నుంచి జిల్లాలకు, జాతీయ స్థాయి నుంచి జిల్లాలకు వనరుల బదిలీ చేయటంలో కావచ్చు, వివిధ పథకాల అమలులో కావచ్చు, వివిధ అభివృద్ధి సూచికలు కావచ్చు, విద్య, ఆరోగ్యం, ఇతర మౌలిక సదుపాయాలను, ప్రజలకు ఏర్పాటు చేస్తున్న ఆర్థిక వనరులలో కావచ్చు, రోడ్లు కాని, విద్యుత్ కాని, నీటి పారుదల కాని, ఇతర మౌలిక సదుపాయాలు కాని , వాటి మీద కేటాయింపులకు ఉన్న అవకాశాలు కావచ్చు, రాష్ట్రంలో అభివృద్ధి సూచికలు, మానవ అభివృద్ధి కాని, లేకపోతే వ్యవసాయం నుంచి పరిశ్రమలు, ఇతర రంగాల దాకా, విద్య, ఆరోగ్యంతో సహా ప్రతి రంగంలో సాధించిన ఫలితాలు కావచ్చు, అట్లాగే ఆర్థికాభివృద్ధి రేటు ఇపుడు ప్రతి జిల్లాకు అందుబాటులో ఉన్నాయి, కాబట్టి జిల్లా వారీగా ఆర్థికాభివృద్ధి ఎట్లా సాధించిందనే దానికి సంబంధించి సంవత్సరం వారీగా ప్రతి జిల్లాలో తలసరి ఆదాయం ఎట్లా ఉందీ, సగటు ఆదాయం ఎట్లా ఉందీ అన్నది కావచ్చు, ఈవేళ రాష్ట్ర సగటు తలసరి ఆదాయం ఏ జిల్లాలో హెచ్చుగా ఉంది, ఏ జిల్లాలో తక్కువగా ఉంది, పట్టణాలలో ఎట్లా ఉంది, గ్రామీణ ప్రాంతాలలో ఎట్లా ఉందీ.. ఈ మొత్తం విషయాలన్నీ సమగ్రంగా ప్రజల దృష్టికి వచ్చేటట్లుగా, ఏ రకమైన అపోహలకు ఆస్కారం లేకుండా భారత ప్రభుత్వం యొక్క సెంట్రల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్ గానీ, ప్లానింగ్ కమీషన్ కానీ, సెన్సస్ కమీషనరేట్ గానీ, రాష్ట్రంలోని బ్యూరో ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ నుంచి గానీ అన్ని విభాగాలనుంచి వివరాలను సమగ్రంగా సేకరించి ప్రజల ముందు ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేయవలసినదిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విషయంలో ఇప్పటికే చాలా తాత్సారం జరిగింది కాబట్టి, ప్రజలకు చాలా నష్టం జరిగింది కాబట్టి, దీనిని ప్రజల ముందు పెట్టి అపోహలు లేకుండా ఉండేలా చేయవలసిందిగా కోరుతున్నాను.

* An asterisk before the name indicates confirmation by the Member

శ్రీమతి గల్లా అరుణకుమారి : అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. వారికి సమాచారం పంపించడం జరుగుతుంది.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, కుటుంబ సంక్షేమ శాఖలో ప్రతి వెయ్యి మంది జనాభాకు ఒకరి చొప్పున 70,700 మంది మహిళలు ఆశ కార్యకర్తలుగా గత అయిదు సంవత్సరాలనుంచి పనిచేస్తున్నారు. వీరికి ఎలాంటి గౌరవ వేతనం కానీ, పారితోషికం గానీ ఇవ్వని పరిస్థితి ప్రస్తుతం మనం చూస్తున్నాం. వీరు గ్రామాల్లో పని బాగా చేస్తున్నారు. వీళ్లకు ఇతర రాష్ట్రాలలో రూ.1500 నుంచి రూ.2,500 వరకు గౌరవ వేతనం ఇస్తున్నారు. మన రాష్ట్రంలో వీరితో వెట్టి చాకిరీ చేయించడం జరుగుతున్నది. ఈరోజు పెద్దఎత్తున కొన్ని వేల మంది ఆశ కార్యకర్తలు ఇందిరా పార్కు వద్ద ధర్నా చేస్తున్నారు. అనేకసార్లు వీరు గౌరవవేతనం కొరకు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. ముఖ్యమంత్రిగారికి, సంబంధిత మంత్రిగారికి వారి సమస్యలు చెప్పుకొన్నారు. అయినా వారికి ఇవ్వవలసిన పారితోషిక బకాయిలు ఇంతవరకు ఇవ్వలేదు. వారికి సంబంధించి చాలా సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయి. వారికి కనీసం గౌరవ వేతనం కింద కొంత మొత్తమైనా ఇచ్చినట్లయితే వారు ఇంకా ఎక్కువ శ్రద్ధతో పనిచేయడానికి వీలవుతుంది. ఆశ కార్యకర్తలు గౌరవ వేతనం మీద ఆశతో గత అయిదు సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారు. వారికి ఏమాత్రం చెల్లించనట్లయితే వారు ఇంకా ఎంతో కాలం పనిచేయలేరు. కాబట్టి ఇప్పటికైనా దయచేసి మంచి హృదయంతో ఆశ కార్యకర్తల ఆశను వెంటనే తీర్చడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిద్వారా వారికి జవాబు పంపించడం జరుగుతుంది.

శ్రీ గంటా శ్రీనివాసరావు(అనకాపల్లి) : అధ్యక్షా, జీరో అవర్‌లో మాట్లాడే అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు. విశాఖపట్నం జిల్లాలో తాగునీటికి గానీ, సాగునీటికి గానీ ప్రధాన వనరు శారదా నది. 2007లో గౌరవ రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనకాపల్లి నియోజకవర్గంలో అనకాపల్లి, నర్సాపురం, తగరంపూడిలలో మూడు ఇరిగేషన్ ప్రాజెక్టులను మంజూరు చేయడం జరిగింది. అనకాపల్లి ప్రాజెక్టు భూసేకరణ సమస్య కారణంగా ఇప్పటికీ ప్రారంభం కాలేదు. నర్సాపురం, తగరంపూడి ప్రాజెక్టులను 2007లో ప్రారంభించి రెండు కోట్ల రూపాయలు ఒక ప్రాజెక్టుకు, ఏడు కోట్ల రూపాయలు మరో ప్రాజెక్టుకు ఖర్చుపెట్టారు. ఇప్పటికీ ఆ ప్రాజెక్టులు రెండూ అసంపూర్తిగా ఉన్నాయి. ఏడు వేల ఎకరాలు ఒక ప్రాజెక్టు కింద, ఆరు వేల ఎకరాలు మరో ప్రాజెక్టు కింద నీటి సదుపాయం కలిగించే అవకాశం ఉంది. అయితే కొత్తగా మరలా నీటిపారుదల ప్రాజెక్టులను మంజూరు చేసే కంటే ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న ఆ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మంత్రిగారు ఈ విషయాన్ని నోట్ చేసుకున్నానని చెప్పడం కాకుండా అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారి : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేయడం జరుగుతుంది.

SRI AKABARUDDIN OWAISI: Hon'ble Deputy Speaker Sir, the matter which I am raising is about the problems being faced by the people of the State with regard to

issuance of Pass-Port and submission of Pass-port Form and for renewal of the Pass-Port and for additional Book-lets needed in the Pass-Port. Sir I would also like to submit that In all the States of India, there are 3 or 4 named pass-port Offices. In Mumbai they have five Pass-Port Offices and they are named as main Regional Offices. In Andhra Pradesh we have only two Centres - one at Visakhapatnam and another at Hyderabad. In Hyderabad we have only one Office, whereas in Mumbai there are five such Offices. In Delhi, there are two such Offices. There are also some DTSC CS Centres, which means a Pass-Port Form could be submitted in these centres and Pass Port could be collected from there and renewal can also be got done. An additional book-let request could also be submitted in these centers known as DPCs. Sir, in the State of Maharashtra DPCs are 37. In Karnataka such Centres are 63. But in Andhra Pradesh we have only 22 such Centres. In Bengaluru city there are 13 Centres other than the Regional Pass-Port Office DPCs Centres.

In Hyderabad city as already stated, we have only one Regional Pass Port Office. We do not have a single DPCs Centre in Hyderabad. Because of this situation what is happening is, the people come two days before they take the numbers, they sleep in the nights and again in the morning they go for a submission. At times, Police are called in and Lati charge is resorted to because everybody, wants to rush in the gate and submit the form. With your kind permission, I would like to request the Hon'ble Chief Minister to please make a note of this.

I would also like to mention that Hyderabad GHMC area consists population of more than one Crore. For Delhi there are 3 Regional Pass-Port Offices and 21 DPC Centres and the population of Delhi is one crore sixteen lakhs and the population of GHMC area of Hyderabad is more than one crore and we do not have even one Centre also. In this connection, I humbly request the Government to please request the Central Government to have at least 20 DPC Centres in Hyderabad and one more Regional Pass-Port Office in old city of Hyderabad. We do not have any Office in old city because people going to Holi-Pilgrimages like UMRAH, HAJ face lot of problems. I request the Government to please make a note of it and if needed a resolution should be moved in this House requesting the Central Government to allot some more Offices for the State of Andhra Pradesh.

MR. DEPUTY SPEAKER: I think it is a good subject and we will only have to request the Central Government.

DR.K. ROSAIAH(CHIEF MINISTER): I will take it up definitely with Government of India. We will try our best to get something over it.

మ.12.30

శ్రీ కె. సాంబశివరావు (కొత్తగూడెం): స్పీకర్‌గారూ, నిన్న టివి-9 లో కల్కి భగవాన్ గురించి కంటిన్యుయస్‌గా అనేక కథనాలు ప్రసారమైన విషయాన్ని చాలా మంది చూశారు. ముఖ్యంగా హోంమినిష్టర్‌గారికి సంబంధించిన అంశం ఇది. గతంలో యల్ఐసి ఏజంట్‌గా వున్న విజయ్‌కుమార్ అనే వ్యక్తి కల్కి భగవాన్ ఆశ్రమాన్ని గత ఏడెనిమిది సంవత్సరాల క్రితం చిత్తూరు జిల్లా, సత్యవీడు నియోజకవర్గంలో స్థాపించి ఇప్పటి వరకు రూ. 5వేల కోట్ల అక్రమ ఆస్తులు సంపాదించినట్లుగా కథనాలు వస్తున్నాయి.

MR. DEPUTY SPEAKER : Sambasiva Rao garu, let me advise you. We cannot make any personal accusations during Zero our. మీదగ్గర సమచారం ఏదైనా వుంటే హోం మినిష్టర్‌గారికి పంపించండి, she will definitely get it enquired.

శ్రీ కె. సాంబశివరావు : వ్యక్తిగత ఆరోపణలు కాదు సార్, పత్రికల ద్వారా గానీ, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా గానీ సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఈ కపట సన్యాసులు, బూటకపు బాబాలు అమాయకులైన ప్రజలను మోసం చేస్తున్న అంశాలు ప్రస్తావనకు వచ్చినపుడు జీరో అవర్‌లో వాటిని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకరావలసిన బాధ్యతతోటే ఈ అంశాన్ని ప్రస్తావిస్తున్నానే తప్ప వారెవరి మీదో వ్యక్తిగతంగానో, దురుద్దేశ్యంతోటో మాట్లాడడం లేదు.

MR. DEPUTY SPEAKER : During Zero Hour, there are certain Rules and guidelines....

SRI K. SAMBASIVA RAO: Sir, please allow me to put forth my views. నేను ప్రత్యక్షంగా టివి లో చూశాను కాబట్టి చెబుతున్నాను, లేహ్యంలో నల్లమందు, డ్రగ్స్ కలిపి ఇవ్వడం వల్ల చిత్ర, విచిత్ర విన్యాసాలలో అక్కడ భక్తులు మునిగిపోతున్నారు. అక్కడ అనుమానాస్పద మరణాలు జరిగాయని, లైంగిక వేధింపులు జరిగాయని వార్తలు వస్తున్నాయి. వీటికి సంబంధించి ఏ ఒక్క అంశమైన ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే ఇప్పటి వరకు ఏమైనా కేసులు నమోదు చేశారా? దీనికి పోలీసు అధికారులు, రాజకీయ నాయకుల అండదండలు వున్నాయని చెబుతున్నారు. అందువల్ల మీద్వారా హోం మినిష్టర్‌గారిని కోరేదేమంటే – ఈ ఆశ్రమమే గాకుండా ఈ ఆంధ్ర రాష్ట్రంలో అనేక ఆశ్రమాలు ఇటువంటివి వున్నాయి. వీటిని అడ్డం పెట్టుకుని వేల కోట్ల రూపాయలు సంపాదిస్తున్న వారున్నారు. కాబట్టి కేవలం ఈ విషయాన్ని నోట్ చేసుకోవడమే గాకుండా, ఈ సభాముఖంగా ప్రభుత్వం తరపున ఒక ప్రకటన చేసి ఇటువంటి కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పమనండి.

MR. DEPUTY SPEAKER : For that, you should come in different form.

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి వచ్చింది. వారు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా సమాధానం పంపిస్తాం .

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా వేళాపాళా లేకుండా విద్యుత్ కోత విధిస్తూ అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అప్రకటిత విద్యుత్ కోతతో, నిర్థిష్ట సమయంలో గాకుండా, పవర్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితులున్నాయి. పరిశ్రమలు గానీ, ప్రభుత్వ, ప్రైవేటు ఆఫీసులు, ఇళ్లలో ఈ విద్యుత్ కోత మూలంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు పరీక్షలు కూడా వున్నాయి, మార్చి, ఏప్రిల్ మరియు మే ఈ మూడు మాసాలలో పదో తరగతి నుంచి డిగ్రీ, పి.జి, వృత్తివిద్యా కోర్సులు, అదే విధంగా అనేకమైన పోటీ పరీక్షలకు విద్యార్థులు ప్రిపేర్ అవుతుంటారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ విద్యుత్ కోత ఎక్కువగా ఉంటోంది. హైదరాబాదు లాంటి ప్రాంతంలో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి, 31.1 డిగ్రీలుగా ఉష్ణోగ్రత నమోదైంది. ఉష్ణోగ్రతలు పెరగడం మూలంగా గత పదిహేను రోజుల నుంచి ఫ్యాన్స్, ఎసిల వినియోగం పెరుగుతోంది. హైదరాబాదు సిటీలో 14 మిలియన్ యూనిట్ల డిమాండ్ వుంటే ఈరోజు అది 18మిలియన్ యూనిట్లకు పెరిగింది. విద్యార్థులు పరీక్షలకు ప్రిపేర్

అవుతున్న విషయాన్ని , పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ కోత లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ లాంటి ప్రాంతాలలో విద్యుత్ కోత లేకుండా వుండవచ్చు గానీ బస్తీలు, స్లమ్స్, పాత నగరం లాంటి ప్రాంతాలలో విద్యుత్ కోత అధికంగా వుంది కాబట్టి సిటీకి సంబంధించిన ఎమ్మెల్యేలతో ప్రభుత్వం దీనిపై ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను, ఆ మేరకు మీరు కూడా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. త్వరలోనే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి యం.కవిత(మహబూబాబాద్) : అధ్యక్షా, నా నియోజకవర్గ హెడ్‌క్వార్టరైన మహబూబాబాద్ పట్టణంలో 70 వేల జనాభా వుంది. ఎప్పుడో మున్సిపాలిటీ కావలసిన అర్హత గల పట్టణం ఇది. ఈ పట్టణానికి మంచినీటిని అందిస్తున్న మున్నేరు వాగు వర్షాలు లేక రెండు నెలల క్రితమే ఎండిపోయింది. అప్పటి నుంచి మా పట్టణ ప్రజలు తీవ్ర మంచినీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే ఎడ్ల బళ్ల మీద, ట్యాంకర్స్‌తో నీటిని తెచ్చుకుంటున్న దుస్థితి ఏర్పడింది. అంతేగాకుండా ఒక్కొక్క బిందెకు డబ్బులు ఇచ్చి నీటిని కొనుక్కోవలసిన పరిస్థితి వచ్చింది. బోర్లు, బావులు కూడా ఎండిపోయాయి. కాబట్టి మా పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు గాను యస్ఆర్‌యస్‌పి నుంచి నీటిని విడుదల చేసి అక్కడ వున్న తాళ్లపూసపల్లి, ఈదులపూసపల్లి చెరువులు నింపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అంతేగాకుండా ప్రత్యేకంగా రూ. 50లక్షలు కేటాయించి మా నియోజకవర్గంలో వున్న మంచి నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం . ఈ సమ్మర్‌లో ఏవిధమైన మంచినీటి సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె.శ్రీనివాసులు(కోడూరు) : అధ్యక్షా, కడప జిల్లాలో గల రైల్వే కోడూరు ప్రాంతం పండ్ల తోటలకు ప్రసిద్ధి గాంచింది. ఇక్కడ మామిడి తోటలు, బొప్పాయి, నిమ్మ తదితర పంటలు 40వేల ఎకరాలలో విస్తరించి వున్నాయి. అయితే వీటిని పండిస్తున్న రైతులకు సరైన ధర రాక ప్రక్కన వున్న చెన్నై, బెంగుళూరు కు వెళుతున్నారు. అక్కడ కోల్డ్ స్టోరేజీ సదుపాయం, పల్పింగ్ యూనిట్లను స్థాపించవలసిందిగా సంబంధిత మంత్రిని కోరుతున్నాను. గతంలో మన గవర్నమెంటు తరపున అక్కడ అప్సా కంపెనీ వుండేది, ప్రైవేటు యాజమాన్యానికి అప్పగించిన తర్వాత దాన్ని మూతేయడం జరిగింది. అప్సాను పునరుద్ధరించాలని, రైల్వే కోడూరులో వున్న 40 వేల ఎకరాలలో పళ్ల తోటలను దృష్టిలో పెట్టుకుని అక్కడ కోల్డ్ స్టోరేజీ సదుపాయం, అదే విధంగా పల్పింగ్ యూనిట్లను తప్పకుండా ఏర్పాటు చేసి, రైతులకు లాభం చేకూర్చాలని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, సంబంధిత మంత్రిగారు కూడా ఇక్కడే వున్నారు, వారికి తెలియజేసి సమాధానం పంపిస్తాం .

శ్రీ బి. బిక్షమయ్య (ఆలేరు): అధ్యక్షా, మా ఆలేరు నియోజకవర్గంలో రెండు రైల్ ఓవర్ బ్రిడ్జీలు శాంక్షన్ అయ్యాయి. ఒకటి – రాయగిరి నుంచి యాదగిరిగుట్ట, రెండు – ఆలేరు నుంచి కొలనుపాక .

రాయగిరి నుంచి యాదగిరిగుట్ట కు సంబంధించి ఆర్వోబి శాంక్షనై చాలా రోజులైంది, సుదర్శన్ రెడ్డి అనే కాంట్రాక్టర్ ఆ వర్క్స్ చేస్తున్నారు. కానీ ఒకటిన్నర సంవత్సరం నుంచీ ఆ పనులను రోడ్డు మధ్యలోనే ఆపేశారు. తెలంగాణా తిరుపతి అయిన యాదగిరిగుట్టకు వెళ్లడానికి ప్రయాణీకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున దాన్ని తొందరగా పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, త్వరలోనే సమాధానం పంపించడం జరుగుతుంది.

శ్రీమతి పి.రాజేశ్వరీదేవి (గన్నవరం): అధ్యక్షా, మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందులకు ముందుగా మీకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మా గన్నవరం నియోజకవర్గం, అంబాజీపేట మండలంలో గల మాసవరం గ్రామంలో ఒక మంచినీటి సరఫరా స్కీము శాంక్షన్ చేయడం జరిగింది. అప్పట్లో ల్యాండ్ లేక ఆ స్కీము నిరుపయోగంగా ఉండిపోయింది. ఆ గ్రామస్తులంతా కలిసి డొనేట్ చేసుకుని ల్యాండ్‌ను సమకూర్చుకోవడం జరిగింది. ఈరోజు వరకు కూడా ఆ స్కీమును స్టార్ట్ చేసి ఆ గ్రామ ప్రజలయొక్క మంచినీటి సమస్యను తీర్చడం జరగలేదు.

మ. 12.40

ఈ విషయం గురించి మంత్రిగారి దృష్టికి అనేకసార్లు తీసుకువెళ్లడం జరిగింది. ఆ గ్రామంలో సుమారు 13వేల మంది జనాభా ఉంటారు. వారందరి దాహార్తిని దృష్టిలో పెట్టుకొని, శాంక్షన్ చేసి ఆ గ్రామ ప్రజల దాహార్తిని తీర్చాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూపు: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. త్వరలోనే సమాధానం పంపిస్తాను.

శ్రీ నల్లమిల్లి శేషారెడ్డి(అనపర్తి): మన రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల అపాయింట్‌మెంట్ విషయంలో ఒక మంచి చర్య తీసుకుని బి.ఇడి టీచర్స్‌ను అపాయింట్‌మెంట్ చేయడం జరిగింది. హైస్కూల్ స్థాయిలో చాలా మంచి మార్పు వస్తుంది. ప్రతి స్కూల్‌లో టీచర్స్ పూర్తి స్థాయిలో 1:30 నిష్పత్తిలో ఉన్నారు. ప్రయివేటు పాఠశాలల్లో కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే టీచర్సు ఎక్కువగా ఉన్నారు. ఎస్‌జిటికి సంబంధించి కోర్టులో సమస్యల మూలంగా సెకండరీ గ్రేడ్ టీచర్స్‌ను అపాయింట్ చేయలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో చాలా ఇబ్బందిగా ఉంది. ప్రభుత్వం చొరవ తీసుకొని కోర్టు సమస్యను త్వరగా సమీక్షించి ఎస్‌జిటి టీచర్స్‌ను అపాయింట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియచేసి సమాధానం పంపడం జరుగుతుంది.

MRS. CHRISTINE LAZARES (NOMINATED):--Mr. Deputy Speaker Sir, about 10% of our population suffer from acute kidney problems and are in grave need of dialysis even once a week or more.

This treatment you and me all know is very expensive and is a nightmare for all the poor especially widows. 1% can afford kidney transplantation, 2% can afford dialysis but the remaining 7% are unable to afford to bear the exorbitant cost of dialysis

The plight of these desperate family members in all hospitals are distressing.

I request the Hon'ble Minister, through you Sir, to direct all corporate hospitals to take up this need of the hour – dialysis, in view of the considerations received from the Government and the understanding with the Government before the Arogya Sri Scheme. My request is that this should be given to all the needy people.

శ్రీమతి గల్లా అరుణ కుమారిః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియచేయడం జరుగుతుంది.

MR. DEPUTY SPEAKER:- The papers included in the Agenda are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Annual Report of the Andhra Pradesh Power Finance Corporation Limited for the year 2008-2009 as required under Sections 617, 619, 619-A and 619-B of the Companies Act, 1956.

2. A copy of the Annual Report of the Andhra Pradesh Power Generation Corporation Limited for the year 2008-2009 as required under Section 619-A of the Companies Act, 1956.

3. A copy in each of the 38th and 39th Annual Report & Accounts of Non-Conventional Energy Development Corporation of Andhra Pradesh Limited for the year ended 31st March, 2007 and 31st March, 2008, as required under Section 619-A (3) of the Companies Act, 1956.

## ప్రత్యేక ప్రస్తావనలు

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః అధ్యక్షా, గత గురువారంనాడు చీమకుర్తిలోని రామతీర్థంలో హంస గ్రానైట్స్ వారు 250 మీటర్సు వరకు మైనింగ్ చేస్తుంటే ప్రమాదం జరిగింది. సేఫ్టీ మెజర్స్ ప్రకారం 50 మీటర్ల వరకు మాత్రమే మైనింగ్ చేయాలి. కేరళ, తమిళనాడు, ఆంధ్ర నుండి వచ్చి అక్కడ పని చేస్తున్నారు. అక్కడ పని చేసే కూలీలకు కంటి అద్దాలు, హెల్మెట్సు, బూట్లు ఇవ్వకుండా, పైన ఉన్న వాటిని తొలగించకుండా క్వారీయింగ్ చేస్తుంటే ఆ చెరియలు విరిగిపడి రెండువేల మెట్రిక్ టన్నుల డెబ్రిస్ పడిపోవడం జరిగింది. 60 మీటర్ల ఎత్తు వరకు రావడం జరిగింది. అందులో దాదాపు 20 మంది చనిపోవడం జరిగింది. నిన్నటికి 12 మందిని మాత్రమే వెలికి తీశారు. ఐదు రోజుల తరువాత కూడా ఇంకా వెలికితీసే కార్యక్రమం పూర్తి కాలేదు. అక్కడ ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. ఇప్పటి వరకు చీమకుర్తి ఏరియాలో గత పది సంవత్సరాలలో 170 మంది చనిపోయారు. వాటిలో కొన్ని అన్‌నోటీస్డ్‌గా ఉంటాయి. మైనింగ్ డిపార్ట్‌మెంట్ వారు, ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్ వారు కాని చర్యలు ఏమి తీసుకోవడం లేదు. ఆ మైనింగ్ యజమానులకు లొంగిపోయి విస్తరణ చేయడం వల్ల ఇంత పెద్ద ఘోర ప్రమాదం జరిగింది.

హైదరాబాదులోని నారాయణగూడాలో పర్మిషన్ లేకుండా భవనం నిర్మించేటప్పుడు, ఆ భవనం కూలిన సంఘటనలో కట్టర్స్, ప్రొక్లెయినర్స్, టిప్పర్స్‌ను ఉపయోగించి రెండు రోజులలో వాటిని తొలగించి వాచ్‌మెన్‌ను రక్షించడం జరిగింది. ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల పేద ప్రజల ప్రాణాలు కోల్పోతున్నారు. దానికి సంబంధించిన ప్రభుత్వ అధికారుల మీద ఏమి చర్యలు తీసుకుంటారు? ఇది చాలా ముఖ్యమైన అంశము. రెండువేల మెట్రిక్‌టన్నుల డెబ్రిస్ తీయడంలో జరిగిన జాప్యం అనేది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనము. దీని మీద గవర్నమెంట్ స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరుతున్నాను. డెబ్రీస్‌ను తొలగించడానికి ఏమి చర్యలు తీసుకున్నారు? వారికి రు.15 లక్షలు ఎక్స్‌గ్రేషియా డిమాండ్ చేశాము. అది ఎంత ఇప్పిస్తున్నారు? ఆ మైనింగ్ యజమాని మీద ఏమి చర్యలు తీసుకున్నారో గవర్నమెంట్ ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాలి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: స్పెషల్ మెన్షన్ క్రింద అలౌ చేశారు. అక్కడ రిలీఫ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్స్ జరుగుతున్నాయి. హయ్యర్ ఆఫీసర్స్ అందరూ దానికి అన్ని స్థాయిలలో అటెండ్ అయ్యారు. వారంతా దానిని మానిటర్ చేయడం జరుగుతుంది.

MR. DEPUTY SPEAKER: Shoba Nagi Reddy Garu,

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు: ప్రభుత్వం ముందుకు వచ్చి స్టేట్‌మెంట్ ఇవ్వాలి. దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలి.

MR. DEPUTY SPEAKER : You wanted to make a special mention. మినిస్టర్‌గారు చెప్పారు. Rescue operations are going on. Government is seized of the matter. Government will respond. Please sit down.

(ఈ దశలో టిడిపి సభ్యులు వెల్ వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు:ఈ రోజు జరిగింది కాదు. ముఖ్యమంత్రిగారు హౌస్‌లో ఉన్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ముఖ్యమంత్రిగారు సభలో రోజూ ఉంటారు. ఈ రోజు కాదు. It is not correct. Muddukrishnama Naidu Garu, I have permitted you to raise the matter as a special mention. You are very well aware what that means. దయచేసి దానిని పొడిగించకండి. Please don 't extend that. Please don't do that.

(ఈ దశలో టిడిపి సభ్యులు వెల్ వద్దకు వచ్చి **వి వాంట్ స్టేట్‌మెంట్, వి వాంట్ స్టేట్‌మెంట్** అని నినాదాలు చేయసాగారు.)

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు: పేద వారి ప్రాణాలు పోతున్నాయి. స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి.

MR. DEPUTY SPEAKER: The House is adjourned for 15 minutes for tea.

(At 12-48 p.m. the House adjourned for 15 minutes for tea.)

మ 1.00

( సభ తిరిగి మధ్యాహ్నం గం 1.07 నిమిషములకు సమావేశమైనది )

( గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు )

## ప్రత్యేక ప్రస్తావనలు(కొనసాగింపు)

( సభ తిరిగి సమావేశమైన వెంటనే తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు సభా కార్యక్రమములకు అంతరాయం కలుగజేయసాగారు )

MR. DEPUTY SPEAKER: Let us go to the budget. We will have discussion on the budget.

( అంతరాయం )

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు : అధ్యక్షా, చీమకుర్తి గ్రానైట్ క్వారీలో జరిగిన ప్రమాదంపై స్టేట్‌మెంట్ ఇవ్వమని ప్రభుత్వంను అడిగాము. ముఖ్యమంత్రి గారు వున్నారు స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి. పేదవాళ్లు, కూలీలు 20 మందికి పైగా చనిపోయారు. ఇంకా ఎన్ని శవాలు వున్నాయో తెలియదు, ఎప్పుడు రెస్క్యూ పనులు అవుతాయో తెలియదు. ఒక ఘోర ప్రమాదం జరిగినప్పుడు ప్రభుత్వం వెంటనే స్పందించాలి. చీమకుర్తిలోని బాధితులకు న్యాయం చేయాలి.

MR. DEPUTY SPEAKER: Please sit down. Please resume your seats. I will talk with the Minister. Let the House come to order. I will talk with the Minister. Please sit down. మినిష్టరు మాట్లాడడానికి లేచారు, దయచేసి కూర్చోండి.

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, ఇంకా అక్కడ సహాయక చర్యలు చేపడుతూనే వున్నాము. అక్కడ మొత్తం అయిపోయిన తరువాత మీరు ఆదేశిస్తే ప్రభుత్వం దానికి కూడా సిద్ధముగా వుంటుంది.

( ప్రమాదం జరిగి ఇప్పటికి వారం రోజులైంది, స్టేట్‌మెంట్ ఈరోజే ఇవ్వమని చెప్పండంటూ తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు సభా కార్యక్రమములకు అంతరాయం కలుగజేయసాగారు )

MR. DEPUTY SPEAKER : When can you make statement? You need time to make statement? Today or tomorrow? వుండండి, మీరు కూర్చోండి, అదేమిటండీ అదెట్లా సాధ్యమవుతుంది. సహాయక చర్యలు చేపట్టామని చెబుతున్నారు. ఈరోజే మీరు స్టేట్‌మెంట్ ఇవ్వమని అంటే ఎట్లా?

డా. కె. రోశయ్య : అధ్యక్షా, మంత్రిగారు అప్పర్ హౌస్‌లో వున్నారు, కబురు పెట్టాను. వారు వచ్చిన తరువాత వారితో, ఆఫీసర్లతో మాట్లాడి పరిపూర్ణంతో అంటే వివరాలను అన్నింటిని కూడా కలిపినటువంటి రీతిలో జరిగిన సంఘటన, తీసుకున్నటువంటి యాక్షన్, ఇంకా మిగిలి వున్నటువంటిది ఎప్పుడు పూర్తి చేయడం, ఏమిటనేది అన్నీ కూడా రేపు స్టేట్‌మెంట్ చేయిస్తాను.

మ.1.10

రెండవది, నాయుడు గారు ఒక మాట అన్నారు. నాయుడు గారంటే ముద్దుకృష్ణమ నాయుడు గారు. ఒకొక్కరికీ పదిహేను లక్షల రూపాయలు ఇవ్వమని అన్నారు. ఆ విషయం కూడా చూడమన్నాను. ఇదివరకూ జరిగిన సంఘటనలకు సంబంధించి ఎంత డబ్బు ఇచ్చారో చూసి, దాని కంటే పదివేల రూపాయలు ఎక్కువగా ఇద్దాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, నాకు అర్థం కావడం లేదు. అక్కడ ప్రాణాలు పోయి దిక్కులేని పరిస్థితులలో వాళ్లుంటే ఆషామాషీ అనుకుంటున్నారు వీళ్లు. పదిహేను లక్షల రూపాయలు ఇవ్వమని అన్నారు. సార్, నేను చాలా పాజిటీవ్‌గా చెబుతున్నాను. ఇదివరకూ ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ఎంత డబ్బు ఎక్స్‌గ్రేషియాగా ఇచ్చారో చూచి దానికంటే పది వేల రూపాయలు అదనంగా ఇద్దామనంటే ఏ, ఏ, ఏ..... అంటున్నారు. ఎందుకా గోల?“ పది వేల రూపాయలు అదనంగా "అని నేను అన్నాను. వాళ్లు వినలేదు. ఇదివరకూ ఇచ్చిన దానికంటే పదివేల రూపాయలు అదనంగా ఇద్దామని అన్నాను.

MR. DEPUTY SPEAKER: You leave it at that point. I have a couple of announcements.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

Your demand is statement from the Government. ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి అంగీకరించారు. I don't think we will continue anything on this issue.

(Interruptions)

what do you mean?

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తిరిగి అంతరాయం)

అవునండీ. రేపు స్టేట్‌మెంట్ ఇచ్చాకా చర్చించుకుందాము. We will leave it at that.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తిరిగి అంతరాయం)

Government has come forward and agreed to your demand for statement. Why should I allow further discussion on that? అది కరెక్ట్ కాదు. దయచేసి కూర్చోండి. Please sit down.

(INTERRPTIONS CONTINUED)

I have a couple of announcements.

## ప్రకటనలు

MR.DEPUTY SPEAKER:I am to announce to the House that I have received the following communication from Sri ESL Narasimhan, Hon'ble Governor of Andhra Pradesh dated 24th February, 2010.

Dear Sri Kiran Kumar Reddy garu,

Please refer your DO letter dated 23.02.2010. I acknowledge the Motion of Thanks by the Andhra Pradesh Legislative Assembly.

` Kind regards,

Yours sincerely,
Sd/-
(E.S.L. NARASIMHAN)

## ప్రభుత్వ బిల్లులు

## 2010, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

SMT. P. SABITHA (ON BEHALF OF THE CHIEF MINISTER, MINISTER FOR HOME ):

Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 2010."

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 2010."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## సభా కార్యక్రమము

### చీమకుర్తి గ్రానైట్ క్వారీలో జరిగిన ప్రమాదంపై ప్రభుత్వ ప్రకటన గురించి

(At this juncture almost all the Hon'ble Members of the TDP rushed towards the Podium and began arguing with the Chair.)

మిస్టర్ డిప్యూటి స్పీకర్: మీరు ప్రతిసారి ఇక్కడికి వచ్చి ఈ విధంగా అరవడం పద్ధతి కాదు. మీ డిమాండ్‌ని ప్రభుత్వం అంగీకరించింది. మీరు వెళ్లి కూర్చోండి. చీఫ్ మినిస్టర్ గారు మాట్లాడతారు. కూర్చోండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దనే ఉండి సభకు అంతరాయం కలిగించసాగారు)

I cannot give. You cannot dictate.. Please sit down. CM wants to speak. I cannot help that. Please do not do that. Please sit down.

డా.కె.రోశయ్య: అధ్యక్షా, సభను సజావుగా నడుపుకుందామని నేను తమ ద్వారా సభలోని అందరికీ వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను.

(INTERRUPTIONS)

సార్, వాళ్లకు అసలు సభ జరగకూడదని ఉంది. సభ జరగకూడదని అనుకుంటున్నారు. పొద్దున రావడం దగ్గర నుండి ఇది తప్ప రెండవది లేదు. నేను ప్రతిపక్షనాయకుడి పట్ల గౌరవంతో అడుగుతున్నాను. చంద్రబాబు నాయుడు గారూ, సభ నడిచే తీరు ఇదేనా? మీరు కూర్చొని ఉన్నారు. సభ సక్రమంగా నడవాలని మీరు కూర్చున్నారు. మాట్లాడితే, ఆయనకు మైక్ ఇవ్వండి, ఈయనకు మైక్ ఇవ్వండి అంటున్నారు వాళ్లు. అంటే ఎవరికీ కనబడడం లేదా? ఏమిటీ prompting? సార్, నేను ఒకటే మనవిచేస్తున్నాను. సభను సజావుగా నిబంధనల ప్రకారం నడుపుకుందాము. నడుపుకోడానికి సిద్ధంగా లేకపోతే తమరు వాయిదా వెయ్యండి. సభను సవ్యంగా నడుపుకుందామని ఎప్పుడు వారికి ఆలోచన వస్తుందో, అప్పుడే డిబేట్ పెట్టుకుందాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : ఏంటండి? ఆయనేమన్నారు? మీరు లేవనెత్తిన అంశం పైన, మీరు చేసిన డిమాండ్ పైన ప్రభుత్వం స్పందించింది. స్టేట్‌మెంట్‌కి ప్రభుత్వం అంగీకరించింది. దాని పైన కూడా ఫర్దర్‌గా డిస్కస్ చెయ్యాలంటే ఎట్లా? తప్పది. దయచేసి కూర్చోండి.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లారు)

హౌస్ నిబంధనలు అందరికీ వర్తిస్తాయి. హౌస్ నిబంధనల గురించి ముఖ్యమంత్రి గారు విజ్ఞప్తి చేశారు. ఈ అంశం పైన మీరు ఆందోళన చెందవలసిన అవసరం ఏమాత్రం లేదు. మీరు లేవనెత్తిన అంశాన్ని ప్రభుత్వం అంగీకరించి స్టేట్‌మెంట్ ఇస్తామని ఒప్పుకున్నారు. మీరు ఇంకా దానిమీద ఒత్తిడి చేస్తే ఎట్లా? Please sit down.

(INTERRUPTIONS FROM SRI GALI MUDDUKRISHNAMA NAIDU)

What do you want? You want the House to be adjourned?

(INTERRUPTIONS)

ఈ విధంగా చేస్తే ఎట్లా మీరు? సభ జరగాలనే అందరూ ప్రయత్నం చేస్తారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

మీరు ప్రస్తావించిన అంశం పై ప్రభుత్వం స్పందించి స్టేట్‌మెంట్ ఇస్తామని ఒప్పుకుంది. You feel satisfied or not? .

(INTERRUPTIONS)

You cannot ask like that.

(అంతరాయం)

తప్పది.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: మీరు తప్పని అంటే ఎట్లా సార్.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: సార్, వాళ్లను కూర్చోమనండి.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : ఆయనకిచ్చిన తరువాత మీకు ఇస్తాను. Muddukrishnama Naidu garu, you will have to be happy that the Government has come forward to make statement. You cannot ask like that.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ కె. దయాకర్ రెడ్డి పోడియం వద్దకు దూసుకొచ్చారు)

MR. DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 9.00 AM tomorrow.

(The House then adjourned 1.17 PM to meet again at 9.00 AM on Wednesday, the 3rd March, 2010.)